తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఒంగోలు,

: fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 12 వెల: 6.50


# GALGOTIAS UNIVERSITY

## REVOLUTIONISING LEARNING PEDAGOGY IN INDIA THROUGH "ACTIVE LEARNING"

IN CONSULTANCY COLLABORATION WITH

InsPIRE at NANYANG TECHNOLOGICAL UNIVERSITY SINGAPORE

LEADING TO SET BENCHMARKS GLOBALLY

## TOP RANKED IN QS ASIA & THE WORLD UNIVERSITY RANKINGS 2025

QS World University Rankings

Galgotias University 187 Southern Asia — ASIA RANKED 2025

ASIA RANKED 2025 — Galgotias University 621-640 ASIA 2025

THE World University Rankings 2025

45th Among Top Indian Universities - both Govt. & Private

in 1000-1200 Band - Worldwide



"I have **never** seen a university so committed to adopting what **contemporary research** shows to be the **most effective** conditions for student learning. **Galgotias University** has taken the **bold step** to pioneer **active learning** in all of its programs."

Prof. Richard James
Emeritus Professor,
The University of Melbourne, Australia
Advisor, Galgotias University



Her Excellency Smt. Anandiben Patel, Hon'ble Governor Of Uttar Pradesh felicitating Dr Dhruv Galgotia, CEO, Galgotias University for the University's exceptional performance in the QS Asia-World University Rankings 2025.

### AN HONOUR BEYOND WORDS. A LEGACY BEYOND BOUNDARIES.

We are steadfast in our commitment to realizing the visionary mission of our Hon'ble Prime Minister, Shri Narendra Modi Ji, to establish India as a Vishwaguru and propel it toward Viksit Bharat. With unwavering dedication, we also pledge to fulfill the ambitious vision of our dynamic leader, Hon'ble Chief Minister of Uttar Pradesh, Shri Yogi Adityanath Ji, to transform Uttar Pradesh into a global powerhouse of knowledge and innovation.

## G-SCALE

GALGOTIAS STUDENT CENTERED ACTIVE LEARNING ECOSYSTEM

• Critical Thinking • Collaboration • Engagement • Experiential Learning

- Record Breaking Placements
- Facilitating more Learning through Active/Collaborative Engagement
- Fostering Entrepreneurial Spirit. Cultivating Job Creators over Job Seekers
- Being in NCR and in close proximity with major industrial, corporate and aviation hubs, our students get the best of the faculty and industry exposure that enable our students to have a distinct edge over other universities

### The Edge That Sets Us Apart

Amongst #98 in India (Management Category)

#50 in India (Pharmacy Category)

By NIRF Ranking 2024 — nirf NATIONAL INSTITUTIONAL RANKING FRAMEWORK — शिक्षा मंत्रालय Ministry of Education Government of India

TOP 3 in India for filing MAXIMUM PATENTS

NAAC A+ Accreditation in First Cycle

Ranked Platinum+ Band: Institution of Prominence OBE Rankings 2024

NBA National Board of Accreditation — Accredited Tier 1 for Computer Science Engineering, Mechanical Engineering, Electronics, & Communications Engineering, B.Pharm and MBA

School of Business — AACSB Business Education Alliance Member

5th Ranked Amongst the Top Private Universities by Times B School Survey 2025

### Apply Today for Career Focussed 2025-26 UG/PG/DIPLOMA/Ph.D. Programmes

Engineering | Computer Applications | Biosciences & Technology | Clinical Healthcare | Forensic Science | Design | Education | Nursing | Liberal Education
Media and Communications Studies | Law | Agriculture | Basic Sciences | Finance & Commerce | Pharmacy | Allied & Health Sciences | Business | Aviation
Logistics & Supply Chain Management | Hospitality & Tourism | Polytechnic | Vocational Education




India's 1st and Finest
AI led Active Learning Campus
@ Galgotias University

GALGOTIAS INCUBATION CENTRE
For Research Innovation Startup and Entrepreneurs

GALGOTIAS UNIVERSITY

For the complete list of programmes offered and to apply online visit
www.galgotiasuniversity.edu.in
+91 9582847072 / +91 9717300418
+91 9810162221 / +91 120 4370000

26-3pg2exHMNWJQE.qxd:26-3pg2exHMNWJQE.qxd 01/01/01 10:39 AM Page 1





మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్నత విద్యా మండలి చైర్మన్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి వెలగా జోషితో కలిసి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

# ప్రజలపై భారం లేకుండా రాజధాని నిర్మాణం: మంత్రి నారాయణ

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధానిఅమరావతిని ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా నిర్మిస్తామని పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ పునరుద్ఘాటించారు.రాజధాని అమరావతిలోమంత్రి నారాయణ పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తికాగా నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించారు. అంనతరం మాట్లాడారు. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమే. రూ.43 వేల కోట్లకు గతంలో మేము టెండర్లు పిలిచాం.అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయి. గత ప్రభుత్వం ఇదేమీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయి. ఐఐటీ మద్రాస్ నుంచి నిపుణుల బృందాన్ని పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించాం. 90శాతం పనుల టెండర్లు కంప్లీట్ అయ్యాయి. ఇవాళ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ భవనాలను పరిశీలించాం. 186 భవనాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయి. గెజిటెడ్ అధికారులకు 1440 ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయి. హైకోర్టు 16.85 లక్షల చదరపు అడుగుల్లో వస్తోంది. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం రానుంది. 15 రోజుల్లో కాంట్రాక్టర్లకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుంది. వరల్డ్‌బ్యాంకు, ఏడీబీ నుంచి రుణాలు తీసుకున్నాం. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత అప్పు తీర్చుతాం. అని నారాయణ వెల్లడించారు.

# విధ్వంసం నుంచి వికాసానికి

>> బ్రాండ్‌గా మారింది. మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15,000ల చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగానే ఈ పథకం ద్వారా ఆర్థికసాయం అందిస్తాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు దఫాలుగా రూ.20,000లు ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు కూడా ఆర్థిక సాయం అందించే కార్యక్రమం కూడా చేపడతాంఅని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజా సంక్షేమం మీ బాధ్యత :** సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి. వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా చర్యలుండాలన్నారు.,ప్రతిపథకం గురించి వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది.విద్యా,వైద్యం,సంక్షేమ రంగాల్లో మనం అందించే లబ్ధిగురించి వారికి తెలియాలి


**డీఎస్సీ మెగా నోటిఫికేషన్ :** ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

**విజన్ మనకు ఒక డైరెక్షన్ :** స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా,నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజవకర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు.

**చాలా హామీలు నెరవేర్చాం :** అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి:** పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 2లక్షల 59వేల 642 రీ సర్వేకు సంబంధించినవి,2లక్షల 34వేల 944 రెవెన్యూ సదస్సులు ద్వారాను,లక్షా 91వేల 494 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ ద్వారా వచ్చాయని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఇక రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభోత్సవం సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి జయలక్ష్మి స్వాగతోపన్యాసం చేస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, డిజిపి కి, స్పెషల్ సిఎస్లకు, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు, కార్యదర్శులకు జిల్లా కలెక్టర్లకు స్వాగతం పలికారు.



మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు వద్ద సెంట్రల్ ఆర్మ్‌డ్‌ఫోర్స్ రిటైర్డ్ ప్రతినిధులతో భేటీ అయిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# పీపుల్స్ ఫస్ట్: సిఎం నినాదం: మంత్రి పయ్యావుల



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు.పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధికారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదు.. క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.సీఎం చంద్రబాబుఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు.రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం.అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం.సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు.సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఒ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకానిజంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అనుగుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా జిల్లా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం

## రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ సిబ్బందికి, పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు శంభు శరణ్ పటేల్(బీహార్),మదన్ రాథోడ్ (రాజస్థాన్), కిరణ్ చౌదరి (హర్యానా)లు అడిగిన ప్రశ్న నెంబర్ (2776)కుసమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం ప్రత్యుత్తరం ఇస్తూ కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్లు పెంచేందుకు 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. తద్వారా ఈ ఏడాది మార్చి 1నాటికి సర్వీసులో ఉన్నమొత్తం 36.57లోల మంది సిబ్బంది, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లతో పాటు కేంద్ర రక్షణ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది,పెన్షనర్లకు సైతం లబ్ది చేకూరుతుందని మంత్రి రాజ్యసభలో వెల్లడించారు.

# వల్లభనేని రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, మార్చి 25:** మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ1 వల్లభనేని వంశీ మోహన్, ఏ4 గంటా వీర్రాజు, ఏ7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ8 నిమ్మల లక్ష్మీపతి, ఏ10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా.. సింగిల్ బ్యారేక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారేక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గతంలోనే పిటిషన్ వేసిన పరిస్థితులు, అప్పటి విచారణపై న్యాయాధికారి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతగా ఉన్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా వేరే వారిని వంశీతో కలిపి ఉంచలేమని జైలు అధికారులు, పోలీసులు గతంలోనే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అప్పటి నుంచి సింగిల్ బ్యారేక్‌లోనే ఉంచాలని న్యాయాధికారి సూచించారు. అదే అంశాన్ని ఈరోజు మరోసారి న్యాయాధికారి ప్రస్తావించారు. భద్రత దృష్ట్యా, జైలు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా వేరే వారిని మీతో ఉంచే అవకాశం లేదని స్పష్టం చేశారు. అది కాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులను కోర్టు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం కోర్టు ఆదేశాల మేరకు మంచం, దిండు, పరుపు సౌకర్యం కల్పించారని.. వీలుంటే కుర్చీ ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని వినతి చేశారు. దీనిపై న్యాయధికారి సానుకూలంగా స్పందించి ఒక కుర్చీని ఏర్పాటు చేసేలా ఆదేశిస్తామని వంశీకి చెప్పారు.

# నైపుణ్యాభివృద్ధి కోసం సిస్కోతో ఒప్పందం

>> చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయఅభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటీషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్ షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటి కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే విమెన్‌రాక్ ఐటీ(వ్రిట్),, అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్ధతునిచ్చే ఫైండ్ యూవర్ సెల్ఫ్ ఇన్ ది ప్యూచర్(ఎఫ్‌వైఐఎఫ్)వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సిఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేద్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> మృతిచెందారని పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరిగాయని తెలిపారు.నక్సల్స్ వ్యతిరేఖ కార్యకలాపాలలో ప్రభుత్వం పోలీస్ శాఖ అదేశాల మేరకు బస్తర్ ప్రాంతంలో డిఆర్జీ ఎస్టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ కోబ్రా సిఆర్పీఎఫ్ బిఎస్ ఎఫ్ ఐటిబిటి సిఎఎఫ్ బలగాలు మోహరించడం జరిగిందని ఈ ప్రాంతంలో శాంతియుత వాతావ రణాన్ని కల్పించేందుకు అవి కృషిచేస్తున్నాయని ఐజీ సుందర్‌రాజ్ మరోమారు స్పష్టంచేసారు. **ముగిసిన "సారయ్య" ఉద్యమ ప్రస్థానం..** దంతెవాడ బీజాపూర్ జిల్లాల సరిహద్దు గీధం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకేలి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌం టర్‌లో ముగ్గురు మావో యిస్టులు మృతిచెం దారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత వరంగల్ వాసి అంకేశ్వరపు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ ( మురళీ ) ఉన్నాడు.వరంగల్ లోని మడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారలపల్లి గ్రామానికి చెందిన ఆకేశ్వరపు వెంకటయ్యకు రవి సారయ్య ఇద్దరు కొడుకులు కాగా సారయ్య ముప్పై ఏళ్ల క్రితం ఆ ప్రాంతంలో రజాకార్లు భూస్వాములు పెద్దదార్లపై పోరాడుతున్న నక్సల్స్‌పట్ల ఆకర్షితుడై ఉద్యమబాట పట్టాడు. మావోంయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడుగా పనిచేస్తున్నాడు.ఇతని తలపై ఇరవై ఐదులక్షల రివార్డు ఉంది.తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్లో మృతిచెందటంతో గ్రామంలో కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుము కున్నాయి.

# యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం

## దశాబ్దకాలంలో రికార్డుస్థాయిలో రూ.900కోట్ల నుండి రూ.1,730కోట్లపైమాటే

## వడ్డీల రూపంలో ఆదాయం రెట్టింపు



**తిరుమల, మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించుకుంటున్న కానుకలు ఏటేటా అనూహ్యంగా రెట్టింపవుతోంది. హుండీ ఆదాయం పరిగణలోనికి తీసుకునే తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తుంది. గత దశాబ్ధకాలంలో వడ్డీకాసులవాని హుండీ ఆదాయం విశేషంగా పెరగడం భక్తుల ప్రగాఢవిశ్వాసానికి నిదర్శనం, 2015-16 ఆర్థికసంవత్సరానికి 2,530.10కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ అంచనాలో హుండీ కానుకల ద్వారానే 905కోట్ల రూపాయలు రాబడిగా పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో పలురకాల డిపాజిట్లపై వడ్డీ రూపేణా 744.91కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 145కోట్ల రూపాయలు అంచనా వేశారు. అయితే అప్పట్లోనే బడ్జెట్ అంచనాలు మించి టిటిడి ఆదాయం గడించింది. హుండీ కానుకలు ఏకంగా 1,010 కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. డిపాజిట్లపై వడ్డీల రూపంలో 768.04కోట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా 155కోట్లు రూపాయలు రెట్టింపుగా ఆదాయం లభించింది. దీన్ని అంచనాలతో 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్ల రూపాయలుగా ఆమోదించారు. ఆ ఏడాది హుండీకానుకల ద్వారా 1,010కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 778.93కోట్లు, ప్రసాదాల ద్వారా 175కోట్లు రూపాయలు ఆదాయంగా అంచనా తయారుచేశారు. అయితే ఆ బడ్జెట్‌ప్రతిపాదనలకంటే ఆదాయం గణనీయంగా పెరిగింది. హుండీ కానుకల ద్వారా ఆ ఏడాది 1,110కోట్లు రూపాయలు, వడ్డీల ద్వారా 762.58కోట్లు, ప్రసాదాల ద్వారా 165కోట్ల రూపాయలు గడించింది. ఆ ఏడాది వంటకోట్ల రూపాయలు ప్రసాదాల నుండి ఆదాయం తగ్గుముఖం పట్టింది. 2017-18 వార్షిక బడ్జెట్ 2,858.48కోట్లలో 1,110 కోట్ల రూపాయలు హుండీ కానుకల ద్వారా ఆదాయం అంచనావేయగా, డిపాజిట్లపై వడ్డీలద్వారా 807.72కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 165కోట్ల రూపాయలే ప్రతిపాదనలతో ఆమోదించారు. 2018-19 వార్షిక బడ్జెట్‌లో 2,401.70కోట్లతో అంచనా తయారుచేశారు. 2019-20 సంవత్సరంలో 3,116.25కోట్లబడ్జెట్ అంచనాలలో హుండీ కానుకల ద్వారా 1,231కోట్ల రూపాయలు, డిపాజిట్లరూపంలో వడ్డీల ఆదాయం 845.86కోట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా ఆదాయం 330కోట్ల రూపాయలుగా రూపొందించారు. ఇక 2020-21 కరోనా కాలంలోనూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఈ హుండీ ద్వారా ఆదాయం గణనీయంగా చేకూరింది. ఆ ఏడాది 3,309.89కోట్ల రూపాయల పద్దులో హుండీద్వారానే 1,351కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ప్రసాదాల విక్రయాల ద్వారా 400కోట్లు రూపాయలు ఆదాయంగా రూపొందించారు. 2021-22లో 3వేలకోట్ల రూపాయలు వార్షిక ఆదాయం అంచనాలో 933కోట్ల రూపాయలు హుండీ ఆదాయంగా, 634.32కోట్లు రూపాయలు వడ్డీల ద్వారా ఆదాయం, ప్రసాదాల ద్వారా 280కోట్లురూపాయలు గడించవచ్చని భావించారు. గడచిన నాలుగేళ్ళలోనూ వరుసగా హుండీ ఆదాయం గణనీయంగా చేకూరింది. 2022-23 వార్షిక బడ్జెట్ అంచనాలో 3,096కోట్లుకాగా హుండీ కానుకల రూపంలో వెయ్యికోట్లు రికార్డుస్థాయి చేరింది. వడ్డీల రూపంలో 668.51కోట్లు,, ప్రసాదాల ద్వారా ఆదాయం 365కోట్లు రూపాయలు లభించింది. 2023-24 వార్షిక పద్దులో 5,122.80కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అప్పట్లోనే పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్లు నెలనెలా వెంకన్న హుండీ కానుకలు కూడా భారీగా పెరిగాయి. హుండీ ద్వారానే ఆదాయం 1,611కోట్లు రూపాయలు గడించారు. వడ్డీల రూపంలో 1,068కోట్లు , ప్రసాదాలు ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. 2024-25 వార్షిక బడ్జెట్ 5,141.74కోట్ల రూపాయలు అంచనాల్లో భక్తులు కానుకల రూపంలో హుండీకి ఆదాయం 1,611కోట్ల రూపాయలుగా పరిగణించారు. డిపాజిట్లపై వడ్డీరూపంలో 1,167కోట్లు, ప్రసాదాల ద్వారా 600కోట్లు రూపాయలు చేకూరుతుంది. గత ఏడాది బడ్జెట్ అంచనాలకంటే భక్తులు సమర్పించిన హుండీ కానుకల ద్వారా 1,671కోట్ల రూపాయలు అనూహ్యంగా గణనీయంగా రికార్డుస్థాయి ఆదాయం చేకూరింది. వడ్డీల రూపంలో 1,253కోట్లు రూపాయలు , ప్రసాదాల ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. తాజా వెంకన్న వార్షిక బడ్జెట్‌లో 2025-26 కుగాను 5,58.68కోట్ల రూపాయలు ఆదాయం గడించేలా అంచనాలు తయారుచేయగా ఇందులో ఒక్క హుండీద్వారానే ఆదాయం 1,310కోట్ల రూపాయలు చేకూరుతుందని భారీగా అంచనావేశారు. భక్తుల సంఖ్య పెరగడం, కానుకలుగా మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు హుండీకి సమర్పించుకోవడం జరుగుతోంది. ఇక డిపాజిట్లపై వడ్డీ రూపంలో 1,310కోట్లు రూపాయలు, ప్రసాదాల ద్వారా 600 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని టిటిడి భారీ అంచనాలతో పద్దును తయారుచేశారు. గత దశాబ్ధకాలంలో వేంకటేశ్వరస్వామి ఆదాయంలో హుండీ కానుకలు గణనీయంగా పెరిగింది. 2015లో హుండీ ఆదాయం 900కోట్ల రూపాయలు ఉండగా, 2025 అంచనాల్లో 1,729కోట్ల రూపాయలు సరాసరి(రూ.1,800కోట్లుచేకూరే అవకాశం ఉంది)రెట్టింపు ఆదాయం రికార్డుకానుంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన, అత్యధిక ధనవంతుడు దేవుడుగా ఏడుకొండల వెంకన్న ఖ్యాతిచెందాడు.

# ఉగాదికి మూడో విడత నామినేటెడ్ పదవులు

>> బాధ్యత చేపట్టాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో ఆశావహులు చాలా మంది ఇప్పటికే ఆ బాధ్యతలు చేపట్టారు. నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు, పరసా రత్నం, దారపనేని నరేంద్ర, కనపర్తి శ్రీనివాసరావు, నాదెండ్ల బ్రహ్మం, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు సీట్ల సర్దుబాటులో టికెట్లు కోల్పోయారు. దారపనేని నరేంద్ర వైసీపీ హయాంలో అక్రమ కేసుల బాధితుడు. వీరితోపాటు ఇటీవల ఎమ్మెల్సీ ఆశించి నిరాశపడినవారు కూడా కీలకమైన నామినేటెడ్ పోస్టులు అడుగుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-03-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.1.44
ధనిష్ఠ రా.2.29
వర్జ్యం ఉ.7.35-9.06
దు.ఉ.11.57-12.46
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం:**బంధువుల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు దూరంగా వుండండి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు.

**ధనుస్సు:** మిత్రులు కలసి సహాయ సహకారాలు అందిస్తారు. విలువైన పత్రాలు, వస్తువులు జాగ్రత్త అవసరం..

**మకరం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు

**కుంభం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ఉద్యోగాలలో ప్రమోషనులు పొందుతారు.

**మీనం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆకస్మిక ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 11పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ విజయం

## పోరాడి ఓడిన గుజరాత్ టైటాన్స్

**అహ్మదాబాద్, మార్చి 25:** ఐపిఎల్ 18వ సీజన్‌లోఐదో మ్యాచ్ చివరివరకూ ఉత్కంఠభరితంగానే సాగింది. తొలుత బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌కింగ్స్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 243 పరుగులుచేస్తే తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ టైటాన్స్ జట్టు ఐదు వికెట్లనష్టానికి గాను 20 ఓవర్లలో 232 పరుగులుమాత్రమేచేయగలిగింది. ఒకదశలో గుజరాత్‌జట్టు విజయం ఖాయం అనుకున్న దశలో పంజాబ్‌జట్టు అప్రమత్తం కావడంతో గుజరాత్‌కు సాధ్యంకాలేదు. చివరకు పంజాబ్‌కింగ్స్ 11 పరుగుల తేడాతో గెలిచింది. కింగ్స్ క ఎప్టెన్ శ్రేయస్ అయ్యర్ 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మెరుపు అర్ధసెంచరీతో చెలరేగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయ్యర్‌మెరుపులతో డీలాపడిన గుజరాత్ టైటాన్స్ బౌలర్లను యువచిచ్చరపిడుగు శశాంక్‌సింగ్ 44 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రబాడా, సిరాజ్‌లు వేసిన ఆఖరి ఓవర్లలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 20వ ఓవర్‌లో ఐదు ఫోర్లతో 23 రన్స్ పిండుకున్న శశాంక్ గుజరాత్‌కు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలకంగా నిలిచాడు. టాస్ ఓడిన పంజాబ్‌కింగ్స్ కొండంత స్కోరుచేసి గుజరాత్‌కు 244 పరుగుల టార్గెట్ విధించింది. నేటిమ్యాచ్‌లో అహ్మదాబాద్ స్టేడియం బౌండరీలతో మోతమోగింది. శ్రేయస్ అయ్యర్, శశాంక్‌సింగ్‌లు ఇద్దరూ కూడా 28 బంతుల్లోనే 81 పరుగులుజోడించి పంజాబ్‌స్కోరును 240 దాటించి తమ సత్తాచూపించారు.

గుజరాత్ బౌలర్లలో సాయికిశోర్ మూడు వికెట్లు తనఖాతాలో వేసుకుంటే రబాడ, రషీద్‌ఖాన్‌లు తలో వికెట్‌తీసారు. తదుపరి బ్యాటింగ్‌కువచ్చిన గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 232పరుగులకే పరిమితం అయింది.జట్టులో సాయిసుదర్శన్ 41 బంతుల్లో ఐదుఫోర్లు ఆరుసిక్స్‌లతో 74 పరుగులుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 14 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్స్‌లతో 33 పరుగులుచేసాడు. జోస్ బట్లర్ 33 బంతుల్లో నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లతో 54 పరుగులుచేస్తే రూథర్‌ఫోర్డ్ 27 బంతుల్లో నాలుగు ఫోర్లుమూడు సిక్స్‌లతో 46 పరుగులుచేసి దూకుడుగా ఆడినప్పటికీ భారీ లక్ష్యం కావడంతో పోరాడి ఓటమి పాలయిందనే చెప్పాలి. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్‌సింగ్‌రెండు, మాక్‌సవెల్, యాన్సెన్‌లు ఒక్కో వికెట్‌తీసారు.

26-3Pg3exHMNWJQEB.qxd:26-3Pg3exHMNWJQEB.qxd 01/01/01 10:36 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, fb.com/vaartha Digital

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 12 వెల: 6.50

**యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం** 2లో

**వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు**

# విధ్వంసం నుంచి వికాసానికి

మాట ఇచ్చినట్లుగా మంచి పాలన అందిస్తున్నాం

15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యం

అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

ఏప్రిల్ మొదటివారంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



మంగళవారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పని చేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.సంపద సృష్టి చేస్తేనే సంక్షేమానికి ఖర్చు పెట్టగలం. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించుకుని 10 సూత్రాల ఆధారంగా పనిచేయాలి. రాష్ట్రం జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ఈ ప్రణాళికలు చేరాల్సిందే. దీనికి సంబంధించిన టీమ్ లను కూడా నిర్దేశించాం. జీఎస్డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలిఖి అని చంద్రబాబు సూచించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్‌ను చేపట్టాలి. జాతీయ రహదారుల నిర్మాణం ఆటోపైలట్ విధానంలో జరగాల్సిందే. రైల్వే ప్రాజెక్టులు కూడా రూ.75,000ల కోట్లతో జరగబోతున్నాయి. అవి అభివృద్ధి చెందితే రాష్ట్రానికే ఉపయోగపడతాయని కలెక్టర్లు ఆలోచించాలి. గుంతలు లేని రహదారులు, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులపైనా దృష్టి పెట్టాలి. డెమాక్రటైజేషన్ ఆఫ్ పవర్ జనరేషన్ అనేది కొత్త విధానం. 20 లక్షల కుటుంబాలకు సోలార్ రూఫ్ టాప్ అమర్చడం లక్ష్యంగా ముందుకెళ్దాం. పాఠశాలలు కూడా అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలి. ప్రీమాన్ సూన్, పోస్ట్ మాన్ సూన్ సమయాల్లో భూగర్భజలాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రిచంద్రబాబు అన్నారు. రెండున్నర దశాబ్దాల కింద మొదలు పెట్టిన అరకుకాఫీ ఇప్పుడు ప్రముఖ >>2

ఉగాదికి మూడో విడత

# నామినేటెడ్ పదవులు

## టిడిపి అధిష్ఠానం కసరత్తు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది నాటికి కూటమి ప్రభుత్వం మూడో విడుత నామినేటెడ్ పదవులు ప్రకటించనుంది.ఆ దిశలో నామినేటెడ్ పదవుల భర్తీ కోసం టీడీపీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న ఉగాది పర్వదినాన మూడో విడత జాబితా విడుదల చేయాలని కృతనిశ్చయంతో ఉంది. అయితే ఈ సారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల భర్తీకే పరిమితం కావాలని భావిస్తుండడంతో కీలకమైన కార్పొరేషన్లను ఆశిస్తున్న ఆశావహులకు నిరాశేనని చెప్పవచ్చు. అయితే మహానాడుకల్లా అన్ని నామినేటెడ్ పదవులూ భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన దరిమిలా రెండు నెలల్లోనే వారి ఆశలు నెరవేరే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు అంటున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు న్యాయం చేశారు. మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీపై నాలుగు నెలలుగా కసరత్తు జరుగుతున్నా సామాజిక సమీకరణలు, కూటమి పార్టీల డిమాండ్ల నేపథ్యంలో ఓ కొలిక్కి రావడం లేదు. ఎట్టకేలకు ఏఎంసీ చైర్మన్లతో మూడో విడత జాబితాకు తుదిరూపు ఇస్తున్నారు. రాష్ట్రంలో 218 మార్కెట్ కమిటీలు ఉండగా ఈ విడతలో 50 నుంచి 60 స్థానాలే భర్తీ చేయనున్నారు. మిగిలి నవాటిని మే నెలలో భర్తీ చేయాలను కుంటున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఒక్క టీడీపీ నుంచే 60వేల పైచిలుకు దరఖాస్తులు అందాయి. పార్టీలో ఏ స్థాయిలో ఉన్నవారైనా కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) >>2



మంగళవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సిస్కో ప్రతినిధులు ఎంఒయు చేసుకున్న దృశ్యం

నైపుణ్యాభివృద్ధి కోసం

# సిస్కోతో ఒప్పందం

మంత్రి లోకేష్ సమక్షంలో సిస్కో, ఎస్ఎస్‌డిసి ఎంఒయు

50వేల మంది యువతకు డిజిటల్, ఐటి నైపుణ్యాభివృద్ధి శిక్షణ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షాన ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఒయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, తి। వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో నెట్అకాడ్ పోర్టల్ ద్వారా స్వీయఅభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది.విద్యార్థులకు ఆయాసంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలను డిజైన్ >>2

# వచ్చే నెల 'మన మిత్ర'

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగం, వాడకంపైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఏప్రిల్ నెలలో ప్రతి ఇంటికీ మనమిత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన కల్పిస్తారని, అలాగే ఆ ఇంట్లో ఉన్నవారందరి స్మార్ట్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్‌చేసి, దాని ద్వారా ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలు ఎలా పొందాలి అనే దానిపైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అమలు గురించి వివరించారు. పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కేవలం తమ స్మార్ట్ ఫోనులో ఉన్న వాట్సాప్ ద్వారానే సులభంగా పొందే అవకాశం కల్పించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్‌ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామనమని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదాపు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదని కోరారు. 9552300009కి ప్రచారం కల్పించండిమనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009కు జిల్లాల్లో, క్షేత్రస్థాయిలో విస్తృతస్థాయిలో ప్రచారం కల్పించాలని భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా దీనిపైన అవగాహన కల్పించాలన్నారు. ఎలా వాడాలి, ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు.జిల్లాల్లో దీనిపైన ఒక నిరంతర శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ శాఖలు కూడా తాము వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించే సేవల్లో ఖచ్చితత్వం పాటించాల న్నారు. వర్క్ ఫ్రం హోం సర్వేకార్యక్రమం కూడా దాదాపుగా పూర్తి అయిందన్నారు. ఈసర్వేలో ఏఏ విద్యార్హతలు ఉన్నాయనేది వర్గీకరించి దాని ప్రకారం వారికున్న నైపుణ్యాల స్థాయి ఆధారంగా వారికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహి తతతతస్తామని తెలిపారు. జిల్లాల్లో నిర్మిస్తున్న ఆర్టీజీ భవనాల పరిరక్షణకు కూడా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

> **వాట్సప్ గవర్నెన్స్ వాడకంపై అవగాహన కార్యక్రమం**
>
> **ప్రస్తుతం 210 సేవలకు వర్తింపు**
>
> **మరో 15 రోజుల్లో 350 సేవలు**
>
> **డిజిటల్ సర్టిఫికెట్లు కూడా ఇస్తాం: సిఎం చంద్రబాబు**

దండకారణ్యంలో

# మరో భారీ ఎన్‌కౌంటర్

## ముగ్గురు మావోయిస్టులు హతం

మృతుల్లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య వరంగల్ వాసి





మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకొన్న పోలీసులు

**చర్ల, మార్చి 25,ప్రభాతవార్త:** దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది.వరుస ఎన్ కౌంటర్లతో అటవి ప్రాంతంలో నెత్తుటి ఏరులై పారుతుంది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన డెడ్ లైన్ కల్లా మావోల ఏరివేత ఇక షూరా?అనిపిస్తుంది.తాజా సంఘటనలు బట్టి చూస్తే ఒక వైపు ఎన్ కౌంటర్లు మరోవైపు లొంగుబాట్లు భారీగా పట్టుబడుతున్న ఆయుధాలతో మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్ధంగా మారింది. చత్తీస్‌గఢ్ లోని దంతెవాడ బీజాపూర్ జిల్లా సరిహద్దులో ని గీధం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బొడ్గా ఇకెలి గ్రామాల సరిహద్దు ప్రాంతాలలో నక్సల్స్ ఉణికిని కనిపెట్టిన నిఘా వర్గాల సూచనలతో దంతెవాడ డిఆర్జీ బస్తర్ ఫైటర్స్ నక్సల్స్ కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. ఈక్రమంలో మంగళవారం ఉదయం మావోల స్థావ రాన్ని గుర్తించి కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ (మురళీ) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఇతని తలపై చత్తీస్‌ఘడ్‌లో 25 లక్షల రివార్డు ఉంది. ఏకే 47ఆయుధం కలిగిఉన్నాడు ఇతని స్వస్థలం తెలంగాణా రాష్ట్రం వరంగల్ వాసిగా గుర్తించారు. మరో ఇద్దరు ఎస్ ఎస్ జడ్ సిఎం కమిటీ సభ్యులు మన్ను బర్సా పండరు అటరా ఇరువురిపై 4 లక్షల రివార్డు కలిగి ఉన్నారని బస్తర్ రేంజి ఐజీ పి.సుందర్ రాజ్ దంతెవాడ డిఐజీ కమలోచన్ కశ్యప్ తెలిపారు.ఈ ఎన్ కౌంటర్ అనంతరం వారు మాట్లాడుతూ మావోయిస్టుల పై నిషేధం కొనసాగుతుందని మావోయిస్టు కార్యకలపాలను అణిచి వేసేందుకు భద్రతా బలగాలు చురుగ్గా పనిచేసిస్తున్నాయి. 83రోజుల వ్యవధిలో జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో ఇప్పటివరకు 100 మంది మావోయిస్టులు >>2

పేదలకు న్యాయమే

# ప్రభుత్వ లక్ష్యం

ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్: జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు : మంత్రి సత్యప్రసాద్



**విజయవాడ, మార్చి25, ప్రభాతవార్తప్రతి నిధి:** రాష్ట్రంలో ప్రైవేటు భూము లేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవ హారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అను సంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కరామవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

# త్వరలోనే ఓపెన్, తెలుగు వర్సిటీలు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వీటి ఏర్పాటుపై త్వరలోనే ఉన్నత స్థాయి సమావేశ నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రికి ప్రొఫెసర్ మధుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలలో పనిచేసే సిబ్బంది జీతాల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం, యువతకు ఉపాధి కల్పించే కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం వైపు దృష్టి సారించాలని ఉన్నత విద్యా మండల చైర్మన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో కలిసి విద్యారంగాన్ని ఉపాధి అవకాశాల దిశగా ఎలా తీర్చిదిద్దాలో తగిన సూచనలు, సలహాల కోసం విస్తృత స్థాయి సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. దీనికి తగిన విధంగా సిలబస్ను రూపొందించి నిరుద్యోగ సమస్యను నివారించడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తికి ముఖ్యమంత్రి ఆదేశించారు.

వార్త

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.

-స్వామి వివేకానంద

# మాటల్లోనే మహిళా భద్రత!


ఎన్ని చట్టాల చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు ఎందరు నేతలు హెచ్చరించినా మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వికృతరూపం దాలుస్తున్నాయి. చట్టాలన్నా, అధికారులన్నా పాలకులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. సాంకేతికంగా అభివృద్ధిచెంది విజ్ఞానం ఆర్జించే కొద్దీ ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతాసంస్కారాలు పెంపొందాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నామనిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఎమ్ ఎమ్‌టిఎస్ రైలులో ఒక యువతిపై అత్యాచారానికి యత్నించిన సంఘటన దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఆగంతకుడి బారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వేగంగా వెళుతున్న రైలు నుంచి బాధితురాలు కిందికి దూకడంతో తీవ్రంగా గాయపడింది. రక్తసిక్తమైన ఆ అమాయకురాలిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చావుబతుకుల మధ్య మృత్యువుతో పోరాడుతున్నది. ఇరవైమూడేళ్ల ఆ యువతి ఒక ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. మొన్న శనివారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలోనే సికింద్రాబాద్‌కు వచ్చి తన మొబైల్ ఫోన్‌ను రిపేర్ చేయించుకొని తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తెల్లాపూర్ మేడ్చేల్ ఎమ్ ఎమ్‌టిఎస్ రైలు ఎక్కింది. ఆమె ఎక్కిన లేడీస్ కోచ్‌లో ఉన్న మహిళలు రాత్రి ఎనిమిది గంటల సమయంలో అల్వాల్ స్టేషన్‌లో దిగిపోవడంతో ఆ బోగిలో బాధితురాలు ఒక్కరే మిగిలిపోయింది. అది గమనించినఆగంతకుడు బోగిలోకి ప్రవేశించి బాధితురాలిపై అఘాయిత్యం చేయబోయాడు. తన శక్తిమేరకు అడ్డుకొని భయాందోళనకు గురై పరిస్థితి చేయిదాటుతుందని గ్రహించిన ఆ యువతి కొంపల్లి రైల్వేబ్రిడ్జి సమీపంలో నడుస్తున్న రైలు నుంచి కిందికి దూకింది. తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ యువతిని గుర్తించిన స్థానికులు అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల కాలంలో మహిళలపై అఘాయిత్యాలు అంతకంతకు పెరుగుతున్నాయి. మరోపక్క మహిళల రక్షణ కోసం చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా కేసులు నమోదు చేసి నేరస్తులను జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయపై ప్రైవేట్ బస్సులో జరిగిన అత్యాచార సంఘటన ఒక్క భారత్‌లోనే కాదు అప్పట్లో యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా యువత ముందుకు వచ్చి ఆందోళనలు, నిరసనల కార్యక్రమాలు చేపట్టడంతో దిగి వచ్చిన ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతంకాకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టానికి 'నిర్భయ' చట్టంగా నామకరణం చేశారు. నేరం రుజువు అయితే జీవితకాలంపాటు నేర తీవ్రతను బట్టి మరణశిక్ష విధించే విధంగా చట్టానికి పదునుపెట్టారు. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో కొంతమేరకు మహిళలపై నేరాలు తగ్గుతాయని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా ఏ మాత్రం తగ్గలేదు కదా అంతకంతకు పెరిగిపోతున్నాయి. మాతృమూర్తిగా అర్ధాంగిగా, సోదరిగా, కన్నకూతురిగా, సమున్నత గౌరవ మర్యాద, మన్ననలు అందుకోవలసిన మహిళలపై హింస పెరిగిపోవడం దురదృష్టకరం. బాలికలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారాలు, సైబర్ నేరాలు లాంటి దాష్టీకాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆ వేధింపులను భరించలేక, మరో దారిలేక దేశవ్యాప్తంగా యేటా వేలాదిమంది బాలికలు, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఎన్నోనేరాలు వెలుగు చూడడానికి కూడా నోచుకోవడం లేదు. అందుకు రకరకాల కారణాలున్నాయి. పోలీసు స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల్లో కూడా అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. మరికొన్ని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇక యావత్ దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార సంఘటన. ఆనాడు ఉలిక్కిపరిచింది. ఆందోళనలు కూడా జరిగాయి. చివరకు న్యాయస్థానం ఆదేశం మేరకు సిబిఐ కూడా విచారణ చేపట్టింది. ఇక ప్రేమించడం లేదని కోపంతో యువతులను దారుణంగా హత్యచేస్తున్న సంఘటనలు ఇటీవల పెరిగిపోతున్నాయి. మొన్న ఆంధ్రప్రదేశ్‌లో తల్లీకూతురు ఇద్దరిని ఒక కామాంధుడు పొట్టన పెట్టుకున్నాడు. చాలా సంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే. విద్యావంతులే ఈ దారుణాలకు పాల్పడుతున్నారు. జరుగుతున్న సంఘటనలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు చెప్తూనే ఉన్నారు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశంతో ఎంతో కృషి జరుగుతున్నది. మన దేశంలోనే కాదు ఇతర దేశాలు కూడా చట్టాలు చేస్తున్నాయి. ఏదిఏమైనా మాటల్లోనే కాక మహిళా రక్షణ చేతల్లో చూపాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి.

> మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరువళ్ళువర్

> ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

## ప్రజావాక్కు



### సెలవు దినంగా ప్రకటించాలి

**మహాత్మాజ్యోతిరావు** పూలేసాంఘిక దురాచారాలైన బాల్య వివాహాలు, అంటరానితనం, వివక్షలపైఅలుపెరగని పోరాటం చేశారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి ఎందరికో విద్యను అందించడంతోపాటు, సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపారు. రచయితగా, సంస్కరణోద్యమశీలిగా చరిత్రలో నిలిచారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం తనజీవితాన్ని పణంగాపెట్టిన మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ప్రకటించాలి. తన ఇంటిలోనే తొలి మహిళా ఉపాధ్యాయుని తయారు చేసిఎందరికో ఆదర్శంగా నిలిచారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్11న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక పండుగ దినంగా, సెలవుదినంగా ప్రకటించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ఒత్తిడిలేనిదెవరికి?

**విద్యార్థులు** పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా జయించాలో ఈమధ్య ప్రముఖులు చర్చా కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ పరిష్కార మార్గాలు తెలియచేస్తున్నారు. అయితే ఈ ఒత్తిడిని ఒక్కవిద్యార్థులే కాదు. ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, మహిళలు, యువతులు, బాలికలు, రాజకీయ నాయకులు ఇంకా ఇలా ఎందరో ప్రతినిత్యంఒత్తిడితో సమతమతవుతున్నారు. కొందరు ఒత్తిడినితట్టుకుని ఎలాగోలా బతికేస్తున్నారు. చాలా మంది మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అయితే ఒత్తిడిని జయించడానికి ఎన్నోమార్గాలు ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### గురుకుల జూనియర్ కళాశాలలు

**గురుకులాలలో** హైస్కూల్, జూనియర్ కళాశాలలు కలిసి ఉండడం వలన పరిపాలన విధానంలో ప్రిన్సిపాల్‌లకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. క్రమశిక్షణ లోపిస్తుంది. పర్యవేక్షణసరిగ్గా ఉండడంలేదు. కొన్ని ప్రాంతాలలో ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలలో హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకే చోట ఉంటున్నాయి. వేరువేరుగా ప్రిన్సిపాల్‌లను విడివిడిగా నియమించాలి. విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచవచ్చు. వచ్చే విద్యా సంవత్సరంనుండి ఈ విధానాన్ని ప్రారంభించాలి.

- రాపాక రవీందర్, జనగాం

### సభ్యుల పెంపుదల తేలికకాదు

**పార్లమెంటు** సభ్యుల పెంపుదల అంత తేలిక కాదు. జనాభా ప్రాతిపదిక ఒక పాయింట్ అయితే, జనాభా పెరుగుదల సేకరణ తరువాతే డీలిమిటేషన్ ప్రక్రియ మొదలు కావాలి. తరువాత పార్లమెంటులో అన్నిపార్టీల వారితో విస్తృతంగా చర్చ జరగాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమ్మతి పొందాలి. చివరకు చట్టం చేయాలి. ఈ ప్రోసెస్ చాలా శ్రమతో, కాలయాపనతో కూడినది. కేంద్రం ఈ పెంపుదల ఆలోచనను బయట పెట్టగానే తొందరపడి తమిళనాడు ముఖ్యమంత్రి హడావిడిగా బి.జె.పియేతర రాష్ట్ర ముఖ్యమంత్రులందరితో సమావేశం నిర్వహించారు. పాల్గొన్న సభ్యులందరూ కేంద్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డారు. అందరూ ఘాటు ఘాటుగా మాట్లాడేశారు. ఆలు లేదు చూలులేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుంది ఈ అనవసరపు తొందరపాటు చర్య. అయితే ఒక్క ముఖ్య విషయం ఇక్కడ గుర్తించాలి. కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి కావలసినంత మెజారిటీఉందికదాని రాష్ట్రాల అభిప్రాయాలను విస్మరిస్తే పరిస్థితులు విషమంగా పరిణమిస్తాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### మత రాజకీయాలు

**తమ** వద్దకు వచ్చే రోగులని ఆరోగ్యవంతులని చేసి పంపాలని వైద్యులు అనుకుంటారు. అలానే విద్యను బోధించే గురువులు, బట్టలుకుట్టే దర్జీలుతమ వృత్తిధర్మాలనునెరవేర్చాలని చూస్తారు. అవసరార్థం తమ వద్దకు వచ్చిన వారి కులం, మతం తెలుసుకునే ప్రయత్నంచేయరు. ఎవరికైనా తమసేవలను అందించడానికి సిద్ధం అంటారు. కళాకారులకి కూడా కులమతాల పట్టింపులుండవు. తామున్న రంగాలకు న్యాయం చేయాలని చూస్తారు. మనదేశంలో స్థిరపడి కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన విదేశీయులు ఎందరో ఉన్నారు. అయితే ఈ మధ్య కొందరు కుల మతాలను తరచు ప్రస్తావిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### రిజర్వేషన్ గడువు పెంచాలి

**రైల్వే** రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యంఉండేది. కానిఇప్పుడు రెండునెలలకు కుదించారు. జనప్రయాణరద్దీదృష్ట్యా మళ్లీ90రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. దీనివలన90రోజుల ముందే రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మావోయిస్టుల నియంత్రణలో పోలీసు పాత్ర

**ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు.**



రావులపాటి సీతారాంరావు

గడిచిన రెండుమూడు సంవత్సరాలలో మావోయిస్టుల ప్రతి ఘటనతోపాటు వారి అణచివేతను కూడా ప్రభుత్వాలు క్రమపద్ధతిలో చేస్తుండటం అందరూ గమనిస్తూనే ఉన్నారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలు క్రమేపీ ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాల వల్లనో, మావోయిస్టు విధానాలపట్ల ఆకర్షణ లేకపోవడం వల్లనో బాగా తగ్గిపోయాయి. ఎక్కువ మంది మిలిటెంట్లు, మావోయిస్టులు, అడవులలో అనారోగ్యం పాలిటబడి, వయసు పైబడటం వల్ల ప్రభుత్వాలకు లొంగిపోతున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. అయితే అసలు సిసలైన పరిష్కారాన్ని అటు మావోయిస్టులూ, ఇటు ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల ఇంకా ఈ సమస్య అప్పుడప్పుడూ తలెత్తుతూనే ఉన్నది. మిలటరీ పరిష్కారం అంటే ప్రభుత్వ అణచివేత ధోరణి. అదే విధంగా మావోయిస్టుల బుల్లెట్ సిద్ధాంతం ఈ మారిన కాలంలో, కాలం చెల్లిన సొల్యూషన్లుగానే పరిగణించాలి. విద్యార్థులు, యువత ఇదివరకటి మాదిరి ఈ ఉద్యమ ధోరణికి ఆకర్షితులు కాకపోవడం వల్ల మావోయిస్టుల సంఖ్య క్రమేపీ గణనీయంగా తగ్గిపోతున్నది. యువతకు ఉద్యోగాలు దేశంలో కాకపోయినా ఇతర దేశాలలో ఎక్కువ సంఖ్యలో లభిస్తుండటంతో అటు వైపు దారిమళ్లించారు. ట్రైబల్ ప్రాంతాలలో కూడా యువకులకు విద్యాబుద్ధులు అమరటంతో, మావోయిస్టుల ప్రభావానికి లోనుగాకుండా పట్టణాలకు దారి పట్టి మెరుగైన జీవన విధానాలను వెతుక్కుంటున్నారు. అర్బన్ ఏరియాస్‌లోకూడా మావోయిస్టుల స్లీపర్ సెల్స్ బాగా తగ్గిపోవడం వల్ల వారు పట్టణాలలో బలహీనపడ్డారు. పౌరహక్కుల సంఘాలు కూడా ప్రస్తుత పరిస్థితులలో అచేతనావస్థలో ఉన్నాయి. ఇన్ని పరిణామాల మధ్య కేంద్రప్రభుత్వం దృఢవైఖరి వల్ల మావోయిస్టులు నిశ్చేష్టులవటంతో ఉద్యమం నీరుకారే పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యబస్తర్, ఛత్తీస్‌ఘడ్‌లో జరిగిన రెండు ఆపరేషన్లలో దాదాపు 30 మంది మావోయిస్టులు హతమయ్యారు. దీనితో దాదాపు 100మందికి వారి హతుల సంఖ్య పెరిగింది. దాదాపు 20 సంవత్సరాలపైబడి కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టులు చేస్తున్న ఉద్యమాన్ని ప్రస్తుతం సంకట పరిస్థితిలోకి ప్రభుత్వాలు నెట్టి వేశాయి. మళ్లీ వారు తలెత్తే పరిస్థితి, ఈ ఛాలెంజిని అధిగమించే పరిస్థితి రానున్న కాలంలో ఉంటుందా అన్నది అనుమానాస్పదంగానే మారింది. నిజానికి 2000 సంవత్సరం అటూ ఇటుగా మావోయిస్టుల పోరాటం ఎప్పుడైతే ప్రభావిత రాష్ట్రాల ప్రభుత్వాలతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా దేశ భద్రతకు, సామాన్యుల రక్షణకు ఛాలెంజీగా పరిగణించి దిద్దుబాటు చర్యలు ముఖ్యంగా పోలీసులు క్రమపద్ధతిలో శిక్షణ పొంది (ఉదాహరణకు అవిభక్త ఎ.పిలో గ్రేహౌండ్స్ నిర్మాణం, శిక్షణ) ఎదురుదాడితోపాటు, వారి ఆనుపానులు కనుక్కోవటమేగాకుండా వారికి సహాయపడే మిలిటెంట్లుస్లీపర్ సెల్స్‌తో సహా ఏరివేత కార్యక్రమం, ఎన్‌కౌంటర్లు తలపెట్టారో, మావోయిస్టులు కేవలం ఛత్తీస్‌ఘడ్ లాంటి ప్రాంతాలకే, వారి ఉనికి కోసం పరిమితమయ్యారు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వాలు మార్పులకు లోనయినా, నక్సలైట్లుగా



పిలవబడే మావోయిస్టులను నియంత్రించటంలో వెనుకడుగు వేయలేదు. చర్చల పేరిట అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం ఒకవిధంగా మావోయిస్టుల నాయకత్వాన్ని బలంగా దెబ్బతీసింది. తెలుగు రాష్ట్రాలలోని పోలీసులు ప్రాణాలు పోగొట్టుకోటానికి కూడా సిద్ధపడి రాష్ట్రాల భద్రతను కాపాడటం నిజంగా హర్షణీయం. అందుకే ఈ రాష్ట్రాలలో మావోయిస్టులు దాదాపు కనుమరుగయ్యారు. హింస ద్వారా, బుల్లెట్ ద్వారా రాజ్యాధికారం పొందాలనే కమ్యూనిస్టు మావోయిస్టుల భావజాలానికి కాలం చెల్లిందని, భారతదేశంలో ప్రజాస్వామ్య పాలనను హెచ్చుమందిప్రజలు ఆమోదించారన్న నగ్నసత్యాన్ని వారు కాదనలేని తప్పని పరిస్థితి. అడవి ప్రాంతాలలో ట్రైబల్స్ నివసించే ప్రాంతాలలో చదువులేని అమాయక ప్రజానీకాన్ని ముఖ్యంగా యువతను మిలిటెంట్లుగా మార్చి, బలం ఉన్నట్లు ప్రజామోదం పొందాలనుకోవటం, ఇప్పటి పరిస్థితుల్లో ప్రజానీకానికి ఆమోదయోగ్యం కాదు. కొలంబియాలోని రివల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎఫ్.ఎ.ఆర్.సి), నేపాల్‌లోని మావోయిస్టులు అనుభవం వల్ల ఈ పద్ధతికి స్వస్తిచెప్పారు. అందువలనే మావోయిస్టులు మనదేశంలో కూడా వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని జనజీవనంలో భాగమై ట్రైబల్ ప్రజల బాగోగులు చూడ ప్రయత్నిస్తే ఎవరూ కాదనలేరు. కేవలం బలప్రయోగం ద్వారానే వారు మూఢనమ్మకాలతో వారి భావజాలం ద్వారా ఫలితాలు రాబట్టాలంటే సాధ్యం కాని పరిస్థితులలో భారతదేశమే కాదూ మిగతా ప్రభావిత దేశాలు కూడా ఉన్నాయి. అయితే మనదేశంలోని ప్రభుత్వాలు కూడా బలప్రయోగం ద్వారా కాకుండా సామరస్య ధోరణిలో ప్రజలు శాంతియుత పద్ధతులతో, ప్రజాస్వామ్య పరిధిలో సంక్షేమంతోపాటు, అభివృద్ధి అందరికీ సాధించటం సాధ్యమే అన్నది చేతల ద్వారా నిరూపించటం ఒకలక్ష్యంగా పెట్టుకోవాలి. ఏపనికైనా జనామోదం అవసరం. అది సాధించుకోవాలి. అలాకాకుండా కేవలం మిలటరీ పద్ధతులు అవలంబిస్తే మావోయిస్టులు, వారి సిద్ధాంతాలకు ఊపిరి పోసినట్లవుతుంది. ఆ ఎరుకతో రాష్ట్రాలలోని పాలకులు, కేంద్రంలో అధికారంలో ఉన్నవారు, ప్రజాహిత పాలన సాగిస్తే మావోయిస్టులకు ఉనికే ఉండదు. లొంగిపోతున్న మావోయిస్టులు గత చరిత్రను మర్చిపోయి జనసామాన్యంలో కలిసిపోయే విధంగా పరిస్థితులూ, సౌకర్యాలను కల్పించాలి. సాల్వాజుడుం కాంపెయిన్ అనుభవం ఇంకా ప్రభుత్వంమీద పడ్డ ఆరోపణను తొలగించలేకపోతున్నది. ఎన్‌కౌంటర్లలో క్రాస్‌ఫైర్‌లో చాలా మంది అమాయక ట్రైబల్స్ మిలిటెంట్లుగా భావించబడి, బలైపోయారన్న అపవాదును ప్రభుత్వాలు మూటగట్టుకోకూడదు. త్వరితగతిన మావోయిస్టుల ప్రభావిత అడవి ప్రాంతాలలో, రవాణా సౌకర్యంతోపాటు, విద్యా వైద్యశాలలు నిర్మించాలి. కొన్నిచోట్ల తిరుగుబాట్లు ఎదుర్కోవాల్సి వచ్చినా, తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు, అణిచివేత బదులు, అభివృద్ధి పథంలో ప్రయోజనాలను ప్రభుత్వం తరపున చేపట్టే కార్యక్రమాలను ముందుండి అందచేయడం వలనే! ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు. ●

# వాతావరణ హెచ్చరికలపై అవగాహన అవసరం

కింజరాపు అమరావతి

రెండువేల ఇరవైనాలుగు సంవత్సరం అత్యంత వేడి సంవత్సరం అని డబ్ల్యూఎంఒ ఇటీవల నిర్ధారించింది. సంక్లిష్ట పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం, అంచనా వేయడం కోసం ప్రభావవంతమైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణ హెచ్చరిక కేంద్రాల ఖచ్చితమైన వాతావరణ సూచన, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ప్రజలను అప్రమత్తం చేస్తాయి. ఇది వారి జీవనోపాధి అల్లకల్లోలం కాకుండా కాపాడుతుంది. మానవ ప్రేరిత వాతావరణ మార్పు మరింత తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు దారితీస్తున్నందున, ప్రభావవంతమైన బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల అవసరం గతంలో కంటే చాలా ముఖ్యమైనది. రాబోయే తుఫానులు, వరదలు లేదా కరువుల గురించి ప్రజలను హెచ్చరించే, సహాయక చర్యలను అందించే వ్యవస్థలు విలాసవంతమైనవి కావు. కానీ జీవితాలను రక్షించే, ఆర్థిక నష్టాలను తగ్గించే, పెట్టుబడిపై దాదాపు పది రెట్లు రాబడిని అందించే ఖర్చుతో కూడుకున్న సాధనాలు. ముందస్తు హెచ్చరికల వలన ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోయినా చాలా వరకూ నష్టాన్ని నివారించవచ్చు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఇప్పటికే మరణాల సంఖ్యను తగ్గించడంలో సహాయపడ్డాయి. ప్రమాదకర వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల వల్ల కలిగే నష్టాలను తగ్గించాయి. వాతావరణ ప్రమాదాలు పెరుగుతున్న కొద్దీ వీటి ఆవశ్యకత పెరుగుతూనే ఉంది. అయితే అత్యాధునిక సాంకేతికతతో ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేయాలంటే ప్రపంచంలో కొన్ని దేశాలకు మాత్రమే సాధ్యం అవుతుంది. అల్ప ఆదాయ దేశాలు ఈ వ్యవస్థలు నిర్మించుకోలేవు. ఇది ప్రపంచ దేశాల మధ్య అంతరాలను సృష్టిస్తుంది. కానీ అన్ని దేశాల ప్రజల ప్రాణాలను కాపాడటం, జీవనోపాధిని రక్షించడం, సమాజ స్థితిస్థాపకతను బలోపేతం చేయడం లాంటివి అన్నిదేశాల ఉమ్మడిబాధ్యత. దీనికొరకై ఈ అంతరాలను తగ్గించడం లేదా మూసివేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందువలన ఏడాది ఇతివృత్తంగా "ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి మూసివేయడం"గా తీసుకోవడం జరిగింది. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను పెంపొందించడంలో ప్రపంచ సహకార ప్రాముఖ్యతను ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి తగ్గించడం ద్వారా, మనం సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే ప్రపంచాన్ని నిర్మించగలము. బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ప్రపంచ స్థితి ( గ్లోబల్ స్టేటస్ ఆఫ్ మల్టీ హజార్డ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్ ఎంహెచ్ఇడబ్ల్యూఎస్) 2024 నివేదిక ప్రకారం 2015 నుండి ప్రపంచం అత్యధిక స్థాయిలో ముందస్తు హెచ్చరిక కవరేజీని నివేదించింది. తక్కువ సమగ్రమైన ఎంహెచ్ఇడబ్ల్యూఎస్ ఉన్న దేశాలు విపత్తు సంబంధిత మరణాల నిష్పత్తిని కలిగి ఉన్నాయని, ఇది గణనీయమైన నుండి సమగ్ర కవరేజ్ ఉన్న దేశాల కంటే దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా ఉందని, దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ విపత్తు ప్రభావిత వ్యక్తులను కలిగి ఉన్నాయని నివేదించింది. 2024నాటికి 108 దేశాలు బహుళ ప్రమాదముందస్తు హెచ్చరిక వ్యవస్థలకు కొంత సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపాయి. ఇది 2015లో 52 దేశాల కంటే రెట్టింపు కంటే ఎక్కువ. అందరికీ ముందస్తు హెచ్చరికలు అనేది 2027 చివరి నాటికి ప్రజల్ ప్రాణాలను రక్షించే ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ద్వారా భూమిపై ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రమాదకరమైన వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల నుండి రక్షించేలా చేయాలని అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అందరికీ ముందస్తు హెచ్చరికల వ్యవస్థ అందుబాటులోనికి తేవడానికి నాలుగు విషయాలు ప్రధానమైనవి. అవి ఒకటి విపత్తు ప్రమాద పరిజ్ఞానం కలిగి ఉండాలి. రెండు ప్రమాదాల గుర్తింపు, పరిశీలనలు, పర్యవేక్షణ, విశ్లేషణ అంచనా వేయగలగాలి. మూడు హెచ్చరిక సమాచారాన్ని వ్యాప్తి చేయగలగాలి. నాలుగు ప్రతిస్పందించడానికి సంసిద్ధత కలిగి ఉండాలి. అయితే అంచనా సామర్థ్యాలు గణనీయంగా అభివృద్ధి చెందినప్పటికీ, పరిశీలన నెట్‌వర్క్‌లు, అంచనా ఖచ్చితత్వం, అధికనాణ్యత వాతావరణ, జలసంబంధమైన డేటాను పొందడంలో అంతరాలు అలాగే ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయ వాతావరణ జల సంబంధమైన సేవలను బలోపేతం చేయడం వాతావరణ అనుకూలతకు మాత్రమే కాదు, ఇది ప్రపంచ స్థితిస్థాపకత, భద్రత ఆర్థిక స్థిరత్వానికి కూడా అవసరం. అన్ని దేశాలలో వాతావరణ సంబంధిత ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలకు స్థితిస్థాపకత, అనుకూల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వాతావరణ మార్పు చర్యలను జాతీయ విధానాలు, వ్యూహాలు, ప్రణాళికలలో సమగ్రపరచడం, వాతావరణ మార్పుల తగ్గింపు, అనుసరణ, ప్రభావ తగ్గింపు ముందస్తు హెచ్చరికపై విద్య, అవగాహన పెంచడం, మానవ సంస్థాగత సామర్థ్యాన్ని మెరుగుపరచడం చేయాలనియుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో పదమూడవది తెలుపుతుంది. 2030 కల్లా ఇవి సాధించాల్సిన అవసరం ప్రపంచ దేశాల అన్నింటి మీద ఉంది. ●

# నేటితరానికి ధర్మబిక్షం స్ఫూర్తికావాలి

బొమ్మగాని నాగభూషణం

ఒక పార్టీ బిఫారమ్స్ గెలిచిన ప్రజాప్రతినిధి రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియని రోజులు, అధికారంలో ఉంటే ఒక రకంగా అధికారం కోల్పోతే మరో రకం మాట్లాడే నేతలే మనకు నిత్యం దర్శనమిస్తుంటారు. నేటి రాజకీయ వ్యవస్థ కప్పలతక్కెడ రాజకీయాలతో కుప్పకూలిపోతున్న దశలో నిజాయితీ. రాజకీయాలకు ప్రతినిధులుగా ఉన్న త్యాగధనులు ఎవరైనా ఉన్నారంటే వారే ధర్మబిక్షం. ప్రజాప్రతి నిధులుగా కొనసాగిన నాటితరం నేతల జీవిత చరిత్రలను నేటి తరానికి తెలియజెయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అటువంటి త్యాగమూర్తులలో ఒకరైన ధర్మబిక్షం 14వ వర్ధంతి సందర్భంగా స్మరించుకుందాం. 1930లోనే సూర్యాపేట మిడిల్ స్కూల్ విద్యార్థిగా బిక్షం అనే ఒక సామాన్య గీతకార్మిక కుటుంబం నుంచి వచ్చిన బొమ్మ గాని గోపమ్మ, ముత్తి లింగయ్య దంపతుల కుమారుడు నిజామ్ నవాబు జన్మదినోత్సవాలను పాఠశాలలో జరుపుటకు హెడ్మాష్టర్ ఖరీముల్లా ఖాన్ ఇచ్చిన ఫర్మానాను ధిక్కరించడమే కాదు నిరసనతో బహిష్కరించి సంస్థానంలో సంచలనానికి దారి తీసిన ఘనుడాయన. 1938లో హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆరంభమై అగ్నికణంలా ఎగిసిన వందేమాతర ఉద్యమానికి నల్లగొండ హైస్కూలు విద్యార్థిగా నాయకత్వం వహించినందుకు బడినుండి బహిష్కరించారు. ఇలాంటి చదువులను తానే బహిష్కరిస్తున్నానంటూ తిరిగి సూర్య పేటకు చేరి ఆర్యసమాజ ఉద్యమాన్ని అందుకొన్న సమాజ సేవకుడు బిక్షం. పేదరికంతోనో దూరభారం వలననో చదువు కోలేని విద్యార్థులకోసం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ స్ఫూర్తిగా సూర్యాపేటలో హాస్టల్ నెలకొల్పి పేద బడుగులకే కాదు ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి, మందడి ప్రభాకర్ రెడ్డి (సినీ యాక్టర్) వెదిరె రామ్మోహన్ రెడ్డి, కట్టా చినవెంకట్ రెడ్డి మల్లు వెంకట నర్సింహ్మారెడ్డి వంటి ఉన్నత వర్గాల వారికి హరిజన వాడలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో రాత్రి వయోజన కేంద్రాలను నిర్వహించి ఎడ్ల గోపయ్య మాజీ ఎం.ఎల్.ఎ తదితరులనెందరినో అక్షరాస్యులుగా, రాజకీయ చైతన్యవంతులుగా మలిచిన విద్యావేత్త బిక్షం. ఒక చేతితో దాన మడిగి, రెండో చేతితో విద్యార్థుల విద్యకోసం ధర్మం చేసిన బిక్షం కేవలం బిక్షం కాదని అతడు ధర్మబిక్షం అని సూర్యా పేటలో బిక్షం స్థాపించిన వసతిగృహం వార్షికోత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న నాటి హైదరాబాద్ నగర కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామిరెడ్డి ఇచ్చిన ధర్మ బిరుదుతో తల్లిదండ్రులు పెట్టిన పేరు బిక్షం కాస్తా నాట నుండి ధర్మబిక్షంగా మారింది. రష్యా విప్లవ ప్రభావాలు, దేశంలో స్వాతంత్ర పోరాటాలు అన్నింటికంటే ముఖ్యంగా రష్యా విప్లవ రచయిత మక్సింగోర్కి రచించిన నవల తాను కమ్యూనిష్టుగా మారడానికి దోహదం చేసిందంటారు ధర్మబిక్షం. నల్లగొండ జిల్లాలో తొలి కమ్యూనిష్టు సెల్ను ఏర్పాటు చేసిన ఘనత కూడా ధర్మ బిక్షానికే దక్కుతుంది. నల్లగొండ జిల్లాలో ఆయన ముద్రలేని కార్మిక, ఉద్యోగ సంఘాలు లేవు అంటే అతిశయోక్తికాదేమో,



ధర్మబిక్షం

నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణం జాతికి గర్వ కారణమే అయితే డ్యామ్ నిర్మాణంలో పాలుపంచుకున్న కార్మికుల హక్కులు కూడా ముఖ్యమేనంటూ వారి పక్షాన సంఘంపెట్టి పోరాడిన కార్మికనేత ధర్మబిక్షం. మూడుసార్లు ఎం.ఎల్.ఏగా గెలిచిన సాదాసీదాగా ఆఫీసులకైనా. అసెంబ్లీకైనా రిక్షాపైనే ప్రయాణం చేసిన సామాన్యప్రజల ప్రతినిధి ధర్మబిక్షం మొదటిసారి పార్లమెంట్‌కు పోటీలో దిగుతూ నేను ధనవంతున్ని కాదు నన్ను గెలిపించుకోవాలంటే మీరే నాకు ఓటు వేయాలి నా ప్రచారానికి, నామినేషన్కు నోటు మీరే ఇవ్వాలి అని ఆయన ఎన్నికల ప్రచారంలో చేసిన విజ్ఞప్తికి స్పందించి అప్పటికప్పుడు ప్రజలు నామినేషన్కు సరిపడ డబ్బును విరాళం ఇచ్చారు. ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో ధర్మబిక్షాన్ని గెలిపించుకున్నారు. రెండవ పర్యాయం నల్లగొండ లోక్‌సభ బరిలో 480 మంది అభ్య ర్థులు పోటీచేయగా న్యూస్ పేపరంతటి బ్యాలెట్ పత్రంలో ధర్మబిక్షం ఎన్నికల గుర్తు కంకి కొడవలిని గుర్తించి ఓటువేసి ప్రజలు ఆయనను 76వేల ఓట్ల మెజారిటితో గెలిపించారు. ఇది ధర్మబిక్షం పట్ల ప్రజల ప్రేమను చిహ్నమే కాదు భారత ఎన్నికల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచి పోతుంది. ప్రజల కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదున్నర సంవత్సరాలు జైలు జీవితం గడుపుతూనే చెంచల్‌గూడ జైల్ ఔరంగాబాద్ జైళ్ళలో ఒకవైపు సంస్థానంలో సాయుధ పోరాటానికి మద్దతుగా, మరోవైపు జైలులో మగ్గుతున్న రాజకీయ ఖైదీల హక్కుల కోసం పోరాటాలు చేసిన నేత బొమ్మగాని ధర్మబిక్షం, పోలీసుల టార్చర్లను చీకటి జైలు గది నిర్బంధాలను చిరునవ్వుతో భరించిన త్యాగశీలి ప్రముఖ కమ్యూనిష్టు నేత ధర్మబిక్షం, స్వాతంత్ర ఉద్యమానికి మద్దతుగా నూలు వడికి, విదేశీవస్తువుల బహిష్కరించి గ్రంథాలయోద్యమాలను నడిపిన స్వాతంత్ర పోరాట సిపాసి ధర్మబిక్షం. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిన రోజున కూడా ఆయన జైలు గోడల నడుమ రాజకీయ ఖైదీగా జైలు జీవితం అనుభవించారు ధర్మబిక్షం. భారత ప్రభుత్వం ఆయనను స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తించి తామ్ర పత్రంతో సన్మానించింది. ఆయన సేవలను, ఆయన ఆదర్శాలను, పార్లమెంట్ సభ్యుల బృందం కలిసినప్పుడు ప్రస్తావించిన నాటి ప్రధాని పి.వి.నర్సింహ్మారావు ధర్మబిక్షం స్వార్థమెరుగని నాయకుడు అని, ప్రజల కోసమే తప్ప తన కోసం ఏనాడు సిఫారసులు చేయమని కోరని నిస్వార్థ రాజకీయ నాయకుడని ప్రసంసించడం ఈసందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితము. ధర్మబిక్షం వంటి నాయకుని స్ఫూర్తి నిరంతరం ప్రజలకు అందాలంటే ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పడం, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించడం. వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించడం వంటి కనీస బాధ్యతలు నేటి ప్రభుత్వాలు గుర్తిస్తే సమాజానికి మేలు జరుగుతుంది. ●

## మాజీ సీఎం జగన్‌ను కలిసి బూచేపల్లి

**ఒంగోలు, ప్రభాతవార్త**



తాడేపల్లిలో వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో రాజకీయ పరిస్థితులు మార్కాపురం, త్రిపురాంతకం ఎంపీపీల ఎన్నికల, అక్రమ కేసులపై చర్చించారు. మార్కాపురం మండల ఎంపీటీసీలు, త్రిపురాంతకం ఎంపీటీసీలు, కనిగిరి నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మార్కాపురం ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, కనిగిరి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

## 15 నీటి తొట్టెలు నిర్మాణం: పిడి జి జోషఫ్‌కుమార్

**కొత్తపట్నం మార్చి 25. ప్రభాతవార్త**



మూగ జీవాల సంరక్షణ అర్థం వేసవిలో నీటి దాహార్తి తీర్చడం కోసం ప్రభుత్వం పొలాలకు అందుబాటులో నీటి తొట్టెలు నీటి కుంటల నిర్మాణాలు చేపట్టాలని మార్గదర్శకాలు ఇవ్వడం జరిగిందని దూమా పీడీ జి. జోసెఫ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ సామాజిక తనిఖీ ఆడిట్లో భాగంగా నిర్వహించడానికి గ్రామ సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిడి జోసెఫ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో పంచ ప్రాధాన్యాల పై దృష్టి సాధించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మూగజీవాల కోసం నీటితొట్టెలు నీటి కుంటల నిర్మాణం, ఫీల్డ్ ఫీడర్ ఛానల్, ఇరిగేషన్ ట్యాంకుల పూ తీత,కూలీలకు రోజువారి సరాసరి వేతనం 300 రూపాయలు ఉండే విధంగా చేయాలన్నారు. ఇళ్లలో 176 కోట్ల రూపాయలతో 1359 సిసి రోడ్లు మంజూరు చేయగా సుమారు 1180 రోడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. 280 కిలోమీటర్ల మీద పనులు జరగవలసి ఉండగా 251 కిలోమీటర్ పనులు పూర్తి చేశామన్నారు. వేసవిలో నీటి దాహార్తి నుండి తప్పించుకోవడం కోసం మూగజీవాలకు 1475 నీటి తొట్టెలు 9500 నీటి కుంటలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇవి నిర్మించే ప్రాంతం గ్రామానికి దగ్గరగా మూగజీవాలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని దానిలో నీటి వసతి ఆర్ డబ్ల్యూ ఎస్‌శాఖ కల్పిస్తుంన్నారు. వీటి నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలు వహించాలన్నారు. 2,225 ఎకరాలకు ప్లాంటేషన్ 1058 మంది రైతులకు ఇచ్చేమన్నారు. 2018-19లో నిర్మించిన మినీ గోకులంలో రాజుపాలెం గ్రామంలో బిల్ చేసుకోవడం జరిగిందని దానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న చెరువు చుట్టూ మరమ్మతులు చేపట్టి చెట్లు నాటించే కార్యక్రమం ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్రింద పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి ఏపీఎం జోత్స్న, జె ఈ చంద్ర, సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సంపద సృష్టిలో పామూరు

## చెత్తసంపద కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### - డీపీఓ గొట్టిపాటి వెంకటనాయుడు

**పామూరు, మార్చి 25, ప్రభాతవార్త**






కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలచే ప్రతిష్ఠాత్మకమైన అవార్డు తీసుకున్న పామూరు చెత్త సంపద కేంద్రం ద్వారా సృష్టిస్తున్న సంపదను పలు పంచాయతీలు ఆదర్శంగా తీసుకుని ఆయా పంచాయతీ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు సూచించారు. స్వచ్ఛత స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు జరుగుతున్న ఎల్‌టీసీ శిక్షణా శిబిరంలో భాగంగా ఐదో రోజు హాజరై క్లాప్ మిత్రాలు, గ్రామ కార్యదర్శులు, శానిటేషన్ వర్కర్లకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈవోపీఆర్డీ అరవిందరెడ్డి, రిసోర్స్ పర్సన్ రాఘవులు, పామూరు ఎంపీడీఓ ఎల్.బ్రహ్మయ్య, వెలిగండ్ల ఈవోపీఆర్డీ అన్నమ్మ తదితరుల ఆధ్వర్యంలో వెలిగండ్ల మండలానికి సంబంధించిన కార్యదర్శులు, గ్రీన్ అంబాసీడర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం 6గంటలకు ఉదయాన్నే బయలుదేరి చెత్తను సేకరించి, వాటిలో తడి, పొడి చెత్తను వేరుచేసి నాడెప్ తొట్లలో విడివిడిగా వేయాలన్నారు. మున్సిపాలిటీల్లో ఉండే డంపింగ్ యార్డులకు, చెత్త సంపద కేంద్రాలకు ఉన్న తేడాను వివరించారు. మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డుల వల్ల ఆ చుట్టు పక్కల పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వెదజల్లుతూ దోమల వ్యాప్తితో పాటు పందుల స్వైర విహారం చేస్తాయని, తద్వారా ప్రజలకు అంటు వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెత్త సంపద కేంద్రాల వద్ద నాడెప్ తొట్లలో వేసే వివిధ వస్తువులకు ప్రతినిత్యం నీరు చల్లుతూ వాటిని కుళ్ళపెట్టి అనంతరం వర్మీకంపోస్టును తయారు చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి పురుగు మందులు లేకుండా కూరగాయాలు, పూలు పండించి పంచాయతీకి ఆదాయ మార్గాలు ఎంచుకోవడం జరుగుతుందన్నారు. పామూరు పంచాయతీ పరిధిలోని చెత్త సంపద కేంద్రం రాష్ట్రంలోనే అద్భుతంగా ఉంటుందన్నారు. పచ్చని చెట్లతో ప్రకృతి సిద్దంగా ఉండే విధంగా ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి నిత్యం ఇక్కడ పని చేసే వారిచే గ్రామంలో నుంచి వచ్చిన చెత్తను విడివిడిగా చేసి వ్యర్థ పదార్థాలు, పనికి వచ్చే పదార్థాలు, గాజు గ్లాజులు, ప్లాస్టిక్ వాటిని 50కి పైగా తొట్లలో వేయించి వాటిని అవసరాల మేరకు విక్రయాలు జరపాలన్నారు. ప్రస్తుతం రూ.6వేలు కార్మికులకు అందించడం జరుగుతుందని, సంపద ఇంకా పెరిగితే వారికి నెలకు రూ.10వేలు ఇచ్చేందుకు అవకాశం ఉందని డీపీఓ వెంకటనాయుడు తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాల వల్ల ప్రతి కార్యదర్శి, గ్రీన్ అంబాసీడర్లు ఇంటింటా తెలియజేయాలన్నారు. అనంతరం నాడెప్ తొట్లను పరిశీలించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్ కొమ్మలపాటి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, కొండయ్య(కిరణ్), జూనియర్ అసిస్టెంట్ గుర్రాల రత్నకుమార్, బిల్ కలెక్టర్ కృష్ణవేణి, కార్యదర్శి రజినికాంత్, పంచాయతీ సిబ్బంది నవీన్, ఇర్రి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

**కంభం రూరల్, మార్చి 25, ప్రభాతవార్త**



మండలంలోని ఎన్.ఆర్ తురిమెళ్ళ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవాన్ని వీడ్కోలు వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ భాస్కర్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత చదువులు కొనసాగించే విద్యార్థులు క్రమశిక్షణతో, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో రాణించేందుకు మెలకువలను వివరిస్తూ చదువుకున్న పాఠశాల పేరు నిలబెట్టాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ జ్యోతి, వైస్ ఛైర్మన్ పావని, ఉపాధ్యాయురాలు పివిఎన్ కళ్యాణి, సిఆర్‌పి అనురాధ, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

## మద్యం విక్రయదారుడు అరెస్టు

**మార్కాపురం, మార్చి 25, ప్రభాతవార్త**




పట్టణంలోని తర్లుపాడు రోడ్డులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని మార్కాపురం ఎస్సై సైదుబాబు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. తర్లుపాడు రోడ్డులోని ఒక కూల్ డ్రింక్ షాపులో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై సిబ్బందితో వెళ్లి అతనిని అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి 11 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

# పల్లె గొంతెండుతోంది..

### - వేసవి ప్రారంభంలోనే నీటి కష్టాలు

### - దిష్టి బొమ్మల్లా చేతి పంపులు

**ఒంగోలు, ప్రభాతవార్త**







వేసవి ప్రారంభంలోనే గ్రామాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి తలెత్తుతుంది. గుక్కెడు నీటికి ప్రజలు కష్టాలు పడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు బావులు ఎండిపోతున్నాయి. దీంతో ప్రజలు వ్యవసాయ పొలాల్లోని బోరు బావు లను ఆశ్రయిస్తున్నారు. కొన్ని చోట్ల ద్విచక్ర వాహ నాల్లో కిలోమీటర్ల దూరం వెళ్లి నీటిని తెచ్చుకుం టున్నారు. మరి కొందరు ప్రైవేటు ట్యాంకర్ల నీటిని కొనుగోలు చేస్తున్నారు. గ్రామాల్లో చేతి పంపులు ఉన్నా అవి దిష్టి బొమ్మలా మారాయి. జిల్లాలో భూగర్భ జలాలు ప్రమాదస్థాయికి పడిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా చూస్తే పశ్చిమ ప్రకాశంలోనే తీవ్రంగా ఉండటం ఒక ఆందోళన కలిగిస్తున్న అంశం. కేంద్ర భూగర్భ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అధ్యయనంలో ఈ వాస్తవాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో 12 మండలాల పరిధిలోని 93 గ్రామాల్లో కొత్తగా బోర్ల తవ్వకంపై నిషేధం విధిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కాలంతో సంబంధం లేకుండా జిల్లా పశ్చిమ ప్రాంతంలో నీటి ఎద్దడి కొనసాగుతుంది. తాగునీటి సంగతి అటుంచితే తాగు ఇబ్బందులు తప్పవు. కొన్ని పంచాయతీలకు ఏడాది పొడవునా ట్యాంకర్లతో సరఫరా చేయాల్సిందే. వీటి పరిధిలోని 95 శాతం బోర్లతో పాటు బావులు ఇప్పటికే ఎండిపోయాయి. దీంతో రక్షిత పథకాలు అలంకారప్రాయంగా మిగిలాయి. 93 గ్రామాల పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో నీరు, భూమి చట్టం 2002 ను అనుసరించి ఆంక్షలు విధించారు. ఈ ప్రాంతాల్లో వ్యాపార, వ్యవ సాయ, పరిశ్రమ అవసరాలకు బోర్ల తవ్వకానికి అనుమతి ఇవ్వరు. తాగునీటి అవసరాలకు మాత్రమే కొంత మినహాయింపు ఉంటుంది. ఇసుక తవ్వకాలపై ఆంక్షలు కొనసాగుతాయి. గత పుష్కరకాలంగా జిల్లాలో లోటు వర్షపాతమే కొనసాగుతుంది. 2022-2024 మధ్య కొంత మేర పరిస్థితి మెరుగు పడినా ఈ ఏడాది మళ్లీ సమస్యల తలెత్తింది. ఇప్పటి వరకు మార్కాపురం, యర్రగొండపాలెం పరిధిలోని బోర్లు భూగర్భ జలమట్టాలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయి. ఈ ఏడాది దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, ముండ్లమూరు, కురిచేడు మండలాల సైతం ఆ జాబితాలో చేరాయి. వినియోగం స్థాయిలో భూగర్భాన్ని రిఛార్జీ చేయకపోవడంతో ఈ దుస్థితి ఈతలెత్తినట్లు అధికారులు చెప్తున్నారు. పశ్చిమ ప్రకాశంలో గత ఏడాదితో పోలిస్తే సగటున 4 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. దోర్నాల పరిస్థితి అత్యంత ఘోరం. ఇక్కడ 60 మీటర్ల లోతులో వెళ్తే తప్ప నీటి జాడ కానరాదు. ఇప్పుడు ఆ లోతు మరో నాలుగు మీటర్ల లోతు పెరిగింది. పుల్లలచెరువులో 32 నుంచి 34, మార్కాపురం 32 నుంచి 35 లోతుకు జలాలు పడిపోయాయి. తూర్పుప్రకాశంలో కూడా అక్కడక్కడ భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. కొన్ని మండలాల్లో అయితే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాల్సి వస్తుంది. కనిగిరి నియోజకవర్గంలోని సీఎస్‌పురం, వెలిగండ్ల, హనుమంతునిపాడు, గిద్దలూరు నియోజకవర్గంలోని కొమరోలు, అర్ధవీడు, కంభం, బేస్తవారిపేట, రాచర్ల మండలాల్లో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. పలు పట్టణాల్లోని పలు కాలనీలకు కూడా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. వేసవి ప్రారంభం కావడంతో కుళాయిలో నీరు రాక ప్రజలు అల్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నీటి సరఫరా పునరుద్దరణలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అలసత్వం వీడటం లేదు. ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అలసత్వం వీడి ముందస్తు చర్యలు ఏప గ్రామాల్లో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారన్నది ప్రణాళికను తయారు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఏపిపిఎస్‌సి అభ్యర్థులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి

### - జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఏపిపిఎస్‌సి పరీక్షలకు హాజరగు అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఏపిపిఎస్‌సి పరీక్ష జరుగుచున్న ఒంగోలు లోని నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్‌ను జిల్లా జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఏపిపిఎస్‌సి పరీక్షలకు హాజరగు అభ్యర్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలవద్ద తగిన పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాలు, త్రాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్కాపురం నందు గల కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల డా. శామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు, ఒంగోలులోని రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్, రైజ్ కృష్ణ సాయి గాంధీ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూట్, నేషనల్ కౌన్సిల్ ఫర్‌దిచర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్, బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు పరీక్షలు నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఉదయం 9.30 నుంచి 12 గంటలు వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటలు వరకు పరీక్ష జరు గుతుందని చెప్పారు. ఉదయం జరిగిన పరీక్షకు 797 మంది అభ్యర్థులు హాజరు కావల్సిఉండగా, 372 మంది హాజరు కావడం జరిగిందని, 425 మంది పరీక్షకు హాజరుకాలేదు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 475 మంది అభ్యర్థులు హాజరు కావల్సిఉండగా, 215 మంది హాజరు కావడం జరిగిందని, 260 మంది పరీక్షకు హాజరుకాలేదు.

## రాయితీతో ఆస్తి పన్ను చెల్లించండి

**చీరాల టౌన్, మార్చి25, ప్రభాతవార్త**

రాయితీతో ఆస్తి పన్ను చెల్లించాలని చీరాల మున్సిపల్ కమీషనర్ ప్రజలను కోరారు. బకాయి ఉన్న ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్నుల మొత్తంను ఏకమొత్తంగా ఈనెల 31వ తేదీ లోపు చెల్లించిన వారికి 50 శాతం వడ్డీరాయితీ ఇవ్వబడుతుందని, ఆస్తిపన్ను, ఖాళీ స్థలం పన్ను చెల్లింపు దారులు సదరు అవకాశం సద్వినియోం చేసుకోవాలని కోరారు.

## మహిళలకు అండగా శక్తి యాప్

### - శక్తియాప్ ఆవశ్యకత గురించి మహిళలకు విస్తృత అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు

**చీరాల టౌన్, మార్చి 25, ప్రభాతవార్త**




శక్తి యాప్ మగువలకు అండగా రక్షణగా ఉంటూ ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుంది. జిల్లా ఎస్పీతుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి బృందాలు శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి పాఠశాల కళాశాల విద్యార్థులకు, మహిళలకు మంగళవారం విస్తృత స్థాయి లో అవగాహన కల్పించారు. చీరాల డీఎస్పీ మొయిన్ సూచనలతో సబ్ డివిజన్ పరిధిలోని పాఠశాల, కళా శాల, ప్రధాన కూడళ్లు, రైల్వే స్టేషన్, బస్టాండ్ ఇతర ముఖ్యమైన ప్రదేశాలను శక్తి బృందాలు సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన శక్తి యాప్ యొక్క ఆవశ్యకత, ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలు తదితర విషయాల గురించి విస్తృత స్థాయి లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేటపాలెం పోలీసు స్టేషన్ పరిదిలోని సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఇన్‌ఛార్జీ ఎస్సై హరిబాబు మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికలకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళా విద్యార్థులు,బాలికలు వారి యొక్క మొబైల్‌ఫోన్‌లలో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఆపద సమయంలో ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే రక్షణ కల్పించేందుకు పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీసు అధికారులు చేరుకుని మీకు రక్షణ కల్పిస్తూ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రయాణ సమయాలలో మహిళలు యాప్‌ను వినియోగించి వారు వెళ్లవలసిన ప్రదేశంకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తే మీ లొకేషన్ ట్రాక్ చేయబడుతుందన్నారు. మీరు వెళ్లవలసిన మార్గం కాకుండా వేరే మార్గంలోకి వాహనం వెళ్తుంటే వెంటనే దగ్గరలోని పోలీసులకు సందేశం చేరుతుందని వెంటనే వారుమీరు ఉన్న ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు.



# ఏపీలో అవిశ్వాసాల ఫీవర్

### - నెల రోజుల్లో అధికార మార్పిడి

**ఒంగోలు, ప్రభాతవార్త**



స్థానిక సంస్థల్లో ఇప్పటికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. ఉమ్మడి జిల్లాలోని జిల్లా పరిషత్ ఛైర్మన్లు, అన్ని మున్సిపాలిటీ ఛైర్మన్‌లు, నగర పాలక సంస్థ మేయర్లు వీరందరూ వైసీపీకి చెందిన వారే. 2021లో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులు ఏకపక్ష విజయం సాధించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి తాటిపర్తి, దర్శిలో మాత్రమే విజయం సాధించింది టీడీపీ. మిగతా అన్ని చోట్ల వైసీపీదే విజయం. అయితే ఇప్పుడు అవే మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థలు అవిశ్వాస తీర్మాణానికి సిద్ధమవుతున్నాయి.

### 18తో ముగిసిన గడువు:

స్థానిక సంస్థలకు సంబంధించి పాలక వర్గం పదవి కాలం నాలుగేళ్లు పూర్తయిన అవిశ్వాస తీర్మాణం పెట్టకూడదని ఒక చట్టం తీసుకువచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం. దానికి సంబంధించిన గడువు ఈ నెల 18తో ముగిసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థల్లో అవిశ్వాసం పెట్టేందుకు సిద్ధమవుతుంది కూటమి ప్రభుత్వం. ఒకటి రెండు మినహాయించి దాదాపు అన్ని చోట్ల అవిశ్వాస తీర్మాణం కొనసాగే పరిస్థితి కొనసాగుతుంది. టీడీపీ కూటమికి కనీస ప్రాధాన్యత లేని మున్సిపాలిటీల్లో సైతం అవిశ్వాసం పెట్టేందుకు రడీ అవుతుంది. దీనికి కారణం లేకపోలేదు. రాష్ట్రంలో అధికారం మారిన వెంటనే చాలా మంది స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు కూటమికి జై కొట్టారు. దీంతో కూటమి సైతం ఈ అవకాశాన్ని సైతం రాజకీయంగా మలుచుకోవాలని భావిస్తుంది. 2021 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 11 కార్పొరేషన్లకు గాను 11 చోట్ల వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది. అంతక ముందు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇంతటి విజయం అధికార పార్టీకి దక్కలేదు. చిత్తూరు, తిరుపతి, కడప, ఒంగోలు, కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం, విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం కార్పొరేషన్‌లు వైఎస్సార్‌సీపీ ఖాతాలో పడ్డాయి. 75 మున్సిపాలిటీలకు గాను 73 చోట్ల వైసీపీ ఏకపక్షంగా సొంతం చేసుకుంది. అయితే ఇప్పుడు సీన్ మారింది. కూటమి అధికారంలోకి వచ్చింది. వైఎస్సార్‌సీపీ దారుణంగా ఓటమి పాలైంది. ఆ పార్టీకి భవిష్యత్తు లేదని భావిస్తున్న నేతలు కూటమి పార్టీలో చేరుతున్నారు. స్థానిక సంస్థల ప్రతినిధులు సైతం అధికార పార్టీతో ఒప్పందాలు చేసుకుంటున్నారు. మరో వైపు అవిశ్వాస తీర్మాణానికి సంబంధించి గడవు ముగిసింది. దీంతో మున్సిపాలిటీల్లో పట్టుకోసం అధికార పార్టీ ఎమ్మెల్యేలు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో అవిశ్వాసానికి సిద్దపడుతున్నారు. ఇప్పటికే విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో అవిశ్వాసానికి నోటీసు ఇచ్చేందుకు కూటమి సిద్ధపడింది. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి నేతలు అన్ని ప్రాంతాల్లో అవిశ్వాస తీర్మాణాలకు సంబంధించి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ నెల రోజుల్లో అధికార మార్పిడి ఖాయమని తెలుస్తోంది.

# పల్లాకు తెగులు నివారణకు చర్యలు చేపట్టండి



**బల్లికురవ, మార్చి 25, ప్రభాతవార్త**

మినుము పంటలో పల్లాకు తెగులును తొలి దశలోనే గుర్తించిసస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి కుమారి రైతులకు సూచించారు. మంగళవారం మండలం లోని వి.కొప్పెరపాడు ,గుడిపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ముందుగా రైతులతో కలిసి మినుము పంటను పరిశీలించి పల్లాకు తెలుగును గుర్తించారు.నివారణ చర్యలను వివరించారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మండలానికి 30 ట్రాక్టర్ పరికరాలు, 20 మందు పిచికారి చేసే స్ప్రేయర్లు, ఒక రోటావేటర్ మంజూరైనట్లు తెలిపారు. కొన్ని గ్రామాలలో రైతులు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని, కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. భూమి కలిగిన రైతులందరై రైతు గుర్తింపు సంఖ్య కొరకు గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.రబీ పంటల వ్యర్థాలను తగలబెట్టకుండా భూమిలో కలపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు పవన్ సాయి, రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఏల్చూరు కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సంతమాగులూరు, మార్చి 25, ప్రభాతవార్త**

సంతమాగులూరు మండలం ఏల్చూరులో ఉన్న కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయం నందు 2025-26 ఏడాదికి గాను 6వ తరగతి, ఇంటర్ ప్రధమ సంవత్సరం ప్రవేశంతో పాటు ఇతర తరగతుల్లో మిగులు సీట్లు భర్తీ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుంచి ఏప్రిల్ 11వరకు ఆన్‌లైన్‌లోని హెచ్‌టీటీపీఎస్://ఏపీకేజీబీవీ.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ నందు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మీ సేవా లేదా గ్రామ సచివాలయంలో అప్లై చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ముందుగా విద్యార్థుల ఆధార్, పాస్‌ఫోర్టు సైజు ఫొటోలు, తల్లిదండ్రుల ఆధార్ జిరాక్స్‌లతో పట ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను జత పరచాలని సూచించారు. అదే విధంగా బడి బయట ఉన్న బడి ఈడు ఆడ పిల్లలు, అనాథలు, తల్లి/తండ్రిని కోల్పోయిన పిల్లలకు సంబంధించిన ధృవపత్రాలు ఖచ్చితంగా జతపరచాల్సి ఉందన్నారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబరు 9908072726లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# సర్వేలను త్వరగా పూర్తి చేయాలి



**వెలిగండ్ల, మార్చి 25, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలో నిర్వహిస్తున్న సర్వేలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా మంగళవారం అన్నారు. ఆయన మండలంలోని హుస్సేన్‌పురం , మొగుల్లూరు, రామగోపాలపురం తదితర సచివాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కోసం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. అనంతరం సచివాలయ రికార్డులు పరిశీలించారు. సర్వేలన్నీ త్వరగా పూర్తి చేయాలని సర్వే పూర్తి చేయని సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, సీనియర్ పంచాయతీ కార్యదర్శి కొండయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్ ఊబిలో పడొద్దు

**- వెలిగండ్ల ఏఎస్సై జిలాని భాషా**



**వెలిగండ్ల, మార్చి 25, ప్రభాతవార్త**

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యువత బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఏఎస్సై జిలాని భాషా అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పామూరు సీఐ భీమానాయక్ ఆదేశాల మేరకు వెలిగండ్లలో కొంత మంది యువకులను బెట్టింగ్ అనేది యువత భవిష్యత్తును ఏ విధంగా ప్రభావితం చేస్తుంది, దాని వల్ల కలిగే అనర్థాలు, ఆర్థికపరమైన సమస్యల గురించి విద్యార్థులకు, యువకులకు అవగాహన కల్పించారు. రోజుకొక రకమైన బెట్టింగ్ యాప్‌లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వీటి భారిన పడిన యువకులు బయటికి రావడం కష్టమన్నారు. ఈ బెట్టింగ్‌కి అలవాటు పడ్డవారు అప్పులు పాలు కావడమే కాకుండా, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడే అవకాశం ఉన్న వారిపై నిఘా ఉంచామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గుడిపాటిపల్లె, పి.నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది




**వెలిగండ్ల, మార్చి 25, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలం నందిలి గుడిపాటిపల్లె, పి.నాగులవరం గ్రామాల్లో వ్యవసాయశాఖ వారి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు ఖరీఫ్ సీజన్లో పండించిన కంది పంటను ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పరిచిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవాల్సిందిగా రైతులకు తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధర కంది క్వింటాలకు రూ.7550లు నిర్ణయించింది. కనుక రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అందుకు గాను కంది ఈ పంట నమోదు చేసుకున్న రైతులందరూ ఆర్ఎస్‌కే నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పీఎం కిసాన్ స్కీమ్ నందు ఎవరికైనా 19 ఇన్స్టాల్మెంట్ నగదు జమ కానిచో వారు సంబంధిత రైతు సేవ కేంద్రంలో సమాచారం తెలిపి సమస్యను పరిష్కరించుకోవచ్చని వివరించారు. ప్రతి రైతు ఏపీఎఫ్ఆర్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేపించుకొని ఫార్మర్ సెంట్రల్ ఐడీని పొందాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు జరిగే అన్ని ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే రైతు నమోదు సంఖ్యను ఖచ్చితంగా అమలు చేస్తారని తెలియజేశారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి చట్టవ్యతిరేక

### కార్యకలాపాలకు సహకరించే వారిపై చర్యలు తప్పవు

**- ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ విజయ హెచ్చరిక**

**పెద్దదోర్నాల, మార్చి 25, ప్రభాతవార్త**

సారా తయారు చేయడం, అమ్మడం చట్టరీత్యా నేరమని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి చట్టవ్యతిరేక కార్యాకలాపాలకు పాల్పడే వారిపై, సహకరించే వారిపై కూడా చర్యలు తప్పవని ఒంగోలు ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ విజయ హెచ్చరించారు. పెద్దదోర్నాల శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం మార్కాపురం ఎక్సైజ్ సీఐ ఎం.వెంకటరెడ్డి అధ్యక్షతన పట్టణంలోని వ్యాపారులతో నాటు సారాకు బెల్లం సరఫరా చేస్తే చట్టపరమైన చర్యలు ఎలా ఉంటాయో వ్యాపారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ విజయ మాట్లాడుతూ వ్యాపారులు బెల్లం అమ్ముకోరాదని చెప్పడం లేదని, అవసరాన్ని మించి బెల్లం ఎవరు తీసుకెళ్తున్నారు, ఎంత బెల్లం తీసుకెళ్తున్నారు. వారి ఆధార్ కార్డు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. నవోదయ 2.0 కార్యక్రమంతో సారా రహిత రాష్ట్రంగా చేయాలని ప్రభుత్వం లక్ష్యంతో ఉందని, ప్రతి ఒక్కరూ సహకరించి సారా రహిత గ్రామాలుగా చేసుకుందామని పిలుపునిచ్చారు. నాటుసారా వలన జరిగే దుష్ప్రభావాలు వివరించారు. ఈ కార్యక్రమంలో చట్టపరమైన చర్యలు వివరిస్తూ ప్రజలలో అవగాహన కల్పించుటకు చైతన్యం కల్పించారు. నాటుసారా నిర్మూలనకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించి సారా రహిత గ్రామాలను చేసుకుందామన్నారు. నాటుసారా బట్టీలు పెట్టి చట్టవ్యతిరేక కార్యలకాపాలకు పాల్పడే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, బెల్లం తీసుకెళ్లే వారు తమ సిబ్బందికి పట్టుబడితే బెల్లం ఎవరు అమ్మారో..? ఎక్కడ నుండి ఎవరి వద్ద నుండి చేస్తున్నారో తమ దర్యాప్తులో తేలుతుందని , ఎట్టి పరిస్థితుల్లో అక్రమంగా బెల్లం అమ్మే వ్యాపారులు కూడా సమస్యలలో చిక్కుకునే ప్రమాదం ఉందని, ముందస్తుగా ఎక్కువ మొత్తంలో బెల్లం కొనేవారి వివరాలను ఆధార్ కార్డుతో నమోదు చేసుకోవాలని, అలాగే నాటుసారా తయారుకు ఉపయోగపడే ముడి పదార్థాలను సరఫరా చేయరాదని వ్యాపారులకు సూచించారు. ఈ అవగాహన సదస్సులో మార్కాపురం ఏఈ ఎస్ దాసరి బాలయ్య, ఎక్సైజ్ సీఐ ఎం.వెంకటరెడ్డి, ఒంగోలు ఏఈ ఎస్ జనార్ధన్‌రావు, ఎక్సైజ్ ఎస్సై శ్రీకాంత్, ఏఈఎస్ స్క్వాడ్ సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.



## ప్రాథమిక వైద్యశాలను సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుజనా



**పొన్నలూరు, మార్చి25, ప్రభాతవార్త**

స్థానిక ప్రాథమిక వైద్యశాలను మంగళవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుజన్ సుందర్శించి రికార్డు ఫైళ్లను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, గర్భిణీ స్త్రీలకు తగు సూచనలు ఇచ్చి వారిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, క్షయ రోగులను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించి తగు సూచనలు ఇవ్వాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రవికిరణ్, హుమేర, మల్లిఖార్జునరావు, ప్రాధమిక వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించి ఎంఈఓ వస్త్రామ్ నాయక్



**మార్టూరు, మార్చి 25, ప్రభాతవార్త**

మార్టూరుమండలంలోని పలుప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖాధికారి ఎంసీహెచ్ వస్త్రామ్ నాయక్ సందర్శించి ఒంటిపూట బడుల నిర్వహణ తీరును, ఎండల తీవ్రత దృష్ట్యా పాఠశాలలో ఏర్పాటు చేసిన మంచినీటి వసతులను పరిశీలించారు. మొదటిగా అంబేద్కర్‌కాలనీలోని ఏపి ప్రాథమిక పాఠశాల, జొన్నతాళి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను తదుపరి వలపరలన గ్రామంలోని సుమేధ ప్రైవేటు పాఠశాలలను సందర్శించి, పాఠశాలలో ఫిజికల్ విద్యార్థులు ఉండి,వివిధ కారణాల దృష్ట్యా అపార్ కార్డులు జనరేట్ కానిదాదాపు 19 మంది విద్యార్థులతో కలిసి ఫొటోస్ దిగి ఆన్‌లైన్ అడ్మిషన్ నమోదుకు షిపార్సు చేశారు. ఇంత వరకు పూర్తయిన సిలబస్‌ను, పాఠశాల రికార్డులను పరిశీలించారు. అంతే కాకుండా ఎండల తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, పూర్తి స్థాయిలో అందించి, ఎండల తీవ్రత దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రానున్న విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు ఇంకా మెరుగైన వసతులు కల్పించనున్న దృష్ట్యా పరిసర ప్రాంతంలోని విద్యార్థులందరూ కూడా పాఠశాలలో చేరేటట్లుగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.తదుపరి పాఠశాల ప్రాంగణంలో గతంలో ప్రారంభించి మధ్యలో నిలిచిన అదనపు తరగతి గదులను పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పునర్నిర్మాణం చేసుకొనుటకు ప్రణాళికచేయాల్సిందిగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాలసిబ్బంది, సీఆర్పీలుకూడా పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు సమాజానిక పేరు తేవాలి

**- యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు**



**పెద్దదోర్నాల, మార్చి25, ప్రభాతవార్త**

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు విద్యార్థినీ, విద్యార్థులు భాగా చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి పేరు తేవాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆకాంక్షించారు. మండల కేంద్రమైన పెద్దదోర్నాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవం, ఫేర్వెల్ ఫంక్షన్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సావిత్రి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో భాగా చదివి ఎదిగి తాము శ్రద్ధ కలిగిన వాటిలో నైపుణ్యతను సాధించి మంచి స్థాయిలో పేరు తెచ్చుకొని సమాజానికి ఇటు తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యాభివృద్ధి కోసం ఎన్నో పథకాలు అమలు పరుస్తున్నారని, ఆ పథకాలను సద్వినియోగం చేసుకొని చదివి ఎదిగి మంచి పేరు తెచ్చుకోవాలని దీవించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లిఖార్జునరెడ్డి, దోర్నాల మేజర్ గ్రామ సర్పంచ్ చిత్తూరి హారిక, బట్టు విద్యా సంస్థల అధినేత బట్టు రమణారెడ్డి, టీడీపీ కూటమి నాయకులు షేక్ మాబు, వెచ్చ హరగోపాల్, వి.కాశయ్య, దొడ్డ శేషాద్రి, ఈ.దేవయ్య, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, వెంకట మురళి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ద్వారా ప్లిలలకు గర్బిణీలకు పోషకాహారం అందజేత

**- సీడీపిఓ యం. పద్మావతి**



**యర్రగొండపాలెం,మార్చి25,ప్రభాతవార్త**

ప్రభుత్వం అంగన్‌వాడీ పిల్లలకు గర్బిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందిస్తుందని యర్రగొండపాలెం ప్రాజెక్టు సిడిపిఓ యం.పద్మావతి తెలిపారు.య ర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మంగళవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ హాజరైనారు ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందజేస్తారన్నారు.పిల్లల భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవచ్చన్నారు.చిన్నారులు ఎత్తు బరువులు కొలతలు వేస్తారన్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఎ.పద్మ, కె.వెంకటసుబ్బమ్మ, ఎన్.శివలక్ష్మి, ఎం.హైమవతి, డి.మరియ కుమారి అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి నివాస గృహం అందిచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- గూడూరి ఎరిక్షన్‌బాబు**




**యర్రగొండపాలెం,మార్చి25,ప్రభాతవార్త**

య ర్రగొండపాలెం నియోజకవర్గ హౌసింగ్ అధికారులతో మంగళవారం మార్కాపురంలోని క్యాంప్ కార్యాలయంలో య ర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు నియోజకవర్గ అదికారులతో సమావేశం నిర్వాహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నివాస గృహం మంజూరు అయ్యేలా చూడాలని ఆయన అన్నారు. నివేశ గృహాలకు అనువైన స్థలాలకు ఎంపిక చేయాలని ఆయన అదికారులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ముఖ్యఉద్దేశ్యం అన్నారు. నిర్మాణ దశలో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందివ్వాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఈలు ఎఇలు వర్క్‌ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**దొనకొండ,మార్చి25,ప్రభాతవార్త**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉషా మురళి అధ్యక్షతన జరిగింది ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చాను ఆరోగ్యపరంగా మండలంలో నా దృష్టికి వస్తే వెంటనే స్పందించి మా సిబ్బంది తగు చికిత్స అందిస్తారని ఆయన అన్నారు 28 రోజులు మండలంలోని అన్ని గ్రామాలలో 104 వైద్య సేవలు అందిస్తున్నారని అందులో అనేక వైద్య పరీక్షలతో సహా ఈసీజీ సౌకర్యం కూడా ఉందని ఆయన తెలిపారు దొనకొండ ఎంపీటీసీ 1 అమ్మాజీ అజయ్ మాట్లాడుతూ బ్రైత పురములో డి.బోర్లు చెడిపోయి తాగునీటి అవసరాలుతో చాలా ఇబ్బంది పడుతున్నామని వెంటనే మరమ్మతులు చేయించి నీళ్ల చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు .

## సీనియర్ సిటిజన్ కార్డు.. ఇక డిజిటల్‌గా వస్తుంది



**దొనకొండ,మార్చి 25,ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందేందుకు 60ఏళ్లు నిండిన వృద్ధులకు గుర్తింపుగా ఉండే సీనియర్ సిటిజన్ కార్డును ఇకపై రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ రూపంలో అందించనుంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఈ డిజిటల్ కార్డు అందించేలా కొత్తగా సర్వీస్ తీసుకురానుంది. సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగే సీనియర్ సిటిజన్ కౌన్సిల్, స్టేట్ అడ్వైజరీబోర్డ్ ఆన్ డిజెబులిటీ సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోనున్నారు.

# అగ్నికి ఆహుతి అయిన డ్రిప్ వాటర్ పైపులు

**కొండపి, మార్చి 25 ప్రభాతవార్త**

అగ్నికి డ్రిప్ వాటర్ పైపులు ఆహుతి అయిన సంఘటన కొండపిలోని పొదిలి రోడ్డులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండేపిలోని వేమవరపు శ్రీనివాసరావు అనే రైతుకు చెందిన డ్రిప్ ఇరిగేషన్ పైపులు ఖాళీగా ఉన్న పొలంలో నిల్వ చేశారు. నిల్వ ఉంచిన డ్రిప్ పైపులలో అగ్ని ప్రమాదం జరిగి కాలిపోవడం జరిగిందన్నారు. స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించడంతో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకోవడం జరిగింది. పైపుల విలువ రూ.2లక్షలు ఉంటుందని రైతులు తెలపడం జరిగిందని అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తెలిపారు.

## నూనెగింజల ఉత్పత్తి పంటలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

**- సజ్జాపురంలో నూనె గింజలపై జాతీయ మిషన్ ఒక్క రోజు శిక్షణ**

**- మార్టూరు ఏడీఏ శ్రీనివాసరావు**




**అద్దంకిరూరల్ ,మార్చి 25, ప్రభాతవార్త**

దేశంలో మానవ వినియోగానికి గాను నూనె గింజల ఉత్పత్తి పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వ్యవసాయశాఖ మార్టూరు సహాయ సంచాలకులు కె.బి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంతమాగులూరు మండలం సజ్జాపురం గ్రామంలో మంగళవారం స్థానిక రైతు సేవా కేంద్రంలో నూనె గింజల జాతీయమిషన్ ఆధ్వర్యంలో నూనెగింజల ఉత్పత్తి పూ రూతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు ఉప సంచాలకులు శ్రీనివాసరావు, బాపట్ల ఏరువాక కేంద్ర శాస్త్ర వేత్త ఆర్ బాల మురళీధర్ మండల వ్యవసాయ అదికారిని లావణ్యలు పాల్గొని రైతులకు నూనెగింజల ఉత్పత్తి వాటి ప్రాదాన్యత ,రైతులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు రోజువారి ఆహరానికి వినియోగించే ఒట నూనెల అవసరం అన్నింటికన్నా ప్రధానమైనదాన్నరు. దేశంలో వంటనూనెల ఉత్పత్తి అవసరాలకు సరిపడా లేకపోవడంతో దిగుమతి నూనెలను వినియోగించాల్సి వస్తుందన్నారు. దేశంలో వంట నూనెల కొరతను తగ్గించే కార్యక్రమంలో బాగంగా కేంద్రం జాతీయ నూనె గింజల మిషన్ ను ఏర్పాటు చేసి రైతులకు ప్రోత్సాహకాలు అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో బాగంగా అదిక దిగుబడులు ఇచ్చే నూనె గింజల వంగడాల విత్తనాలను రైతులకు అందించడం , పూరు రైతుకు చేతికి అందేవరకుశాస్త్ర వేత్తలద్వారా తగిన సూచనలు,సలహాలు ఎప్పటికప్పుడు ఇవ్వడం జరుగతుందన్నారు. పైరు పెంచే క్రమంలో అదునాతన సంకేతిక పద్దతులను ఎప్పకప్పుడు రైతులకు అందిచడం, తగిన పోషకాలకు సబ్సిడీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతుకు వ్యవసాయ లాబసాటిగా మార్చేందుకు నూనె గింజల పంటలను ప్రతి ఏటా రెండవ పంటగా సాగు చేసుకోవాలని సూచించారు. నూనె కొరతలను తగ్గించడం, నాణ్యమైన నూనెల ఉత్పత్తి ద్వారా కల్తీత నూనెల వల్ల జరిగే నష్టాన్ని నివారంచడం ప్రభుత్వం లక్ష్యంగా నూనె గింజల ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వారు తెలిపారు.

# గృహసందర్శనలో లోపాలు గుర్తించాలి



**కొండపి, మార్చి 25 ,ప్రభాతవార్త**

అంగన్ వాడీ కార్యకర్తలు గృహసందర్శన నిర్వహించి మూడు సంవత్సరాల చిన్నారుల్లో లోపాలను గుర్తించి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అంగన్ వాడీ సూపర్‌వైజర్ విక్టోరియా రాణి సూచించారు. కొండేపిలో రెండవరోజు జరుగుతున్న పోషన్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమం కొండపి ప్రాజెక్టు సిడిపిఓ మాధవిలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి శిక్షణ కారకురాలైన విక్టోరియా రాణి మాట్లాడుతూ చిన్నపిల్లలను వారిలో వచ్చే ఐరన్ లోపాలు పోషక లోపాలను గుర్తించి వారికి సూక్ష్మపోషకాలైన అయోడిన్, ఐరన్ మొదలగు పోషకాలను అందించాలని ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఏ విధంగా స్పందిస్తున్నారో వారికి వారిలో ఉన్న లోపాలను గుర్తించాలని ఆమె సూచించారు. అంగన్ వాడీ కేంద్రంకు వచ్చే విద్యార్థులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, వారి ఆరోగ్య స్థితిగతులపై ఆయా చిన్నారుల తల్లిదండ్రులతో సంప్రదించి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైతే వైద్య చికిత్స కూడా చేయించాలని, వారి పెరుగుదల, జీవన విధానం, ప్రవర్తనలపై వారి తల్లిదండ్రులకు ప్రత్యేక శిక్షణ అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని అంగన్ వాడీ కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి

**కొండపి, మార్చి 25, ప్రభాతవార్త**

పాము కాటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. కొండపి ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మూగచింతల గ్రామానికి చెందిన పోకూరి పేరయ్య (72)17వ తేదీ సాయంత్రం 5గంటల సమయంలో తాటిచెట్టు ఎక్కుతుండగా పాముకాటుకు గురైనట్లు తెలిపారు.. వెంటనే పేరయ్యను చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందారని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రేమ్ కుమార్ తెలిపారు.

## రామాపురం సొసైటీ ద్వారా కందులు, పప్పుశనగ కొనుగోలు చేస్తున్నాం

**- ఏవో అబ్దుల్ రఫిక్**



**రాచర్ల, మార్చి 25, ప్రభాతవార్త**

మండలంలోని రామాపురం గ్రామ సొసైటీ ద్వారా కందులు, పప్పుశనగ విత్తనాలు కొనుగోలు చేస్తున్నామని మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ రఫిక్ మంగళవారం తెలిపారు. ఈ కొనుగోలు కార్యక్రమాన్ని జరుగు తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కందులు మద్దతు ధర రూ.7550లు, పప్పుశనగ మద్దతు ధర రూ.5650లుగా ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. విత్తనాలు అమ్మదలచిన రైతులు ముందుగా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఒక కిలో విత్తనాలు శాంపిల్స్ కొరకు రైతు సేవా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి రైతులు అందజేయాలని అన్నారు. శాంపిల్స్‌గా తీసుకున్న విత్తనాలను పరీక్షించి ఆ తదుపరి విత్తనాలు తాము ఎప్పుడు కొనుగోలు చేసేది తేదీలతో సహా తెలియజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

## కార్పోరేషన్‌ల సబ్సిడీ రుణాలను 277 మంది దరఖాస్తు

**అద్దంకి రూరల్ మార్చి 25,ప్రభాతవార్త**


రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనకై వివిద కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీపై వివిద యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రకటించిన రుణాలకుగాను సంతమాగులూరు మండలంలో వివిద కార్పోరేషన్ రుణాలకై 277 మంది దరఖాస్తు చేసుకున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అదికారి జ్యోతిర్మయి తెలిపారు. వివిద కార్పోరేషన్ల రుణాల కోసం గ్రామాల వారిగా దరఖాస్తు దారుల వివరాలు ఏల్చూరు 44, కామేపల్లి 4, కొమ్మాలపాడు 56, రొప్పరం 41, తూరుప కుందుర్రు 28, పడమర కుందుర్రు 5, సంతమాగులూరు 57,తంగేడుమల్లి 26, వెల్లలచెరువు 14 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. దరఖాస్తు దారుల వరిజనల్ ధృవీకరణ పత్రాలు పరిశీలించి బ్యాంకు అదికారులతో కలసి ఇంటర్యూలు చేసి అర్హుల జాబితాను సిద్ధం చేసి ఉన్నతాదికారులకు నివేదికలు పంపనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

# 346 బేళ్లు కొనుగోలు

**కొండపి, మార్చి 25 ప్రభాతవార్త**

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో 346బేళ్లు కొనుగోలు అయినట్లు వేలం నిర్వహణ అధికారి జి సునీల్ కుమార్ తెలిపారు. నేతివారిపాలెం గ్రామానికి చెందిన రైతులు వేలానికి 387బేళ్లను తీసుకుని వచ్చారు. అందులో 346బేళ్లు కొనుగోలయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 41బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్టధర కేజి రూ.280, కనిష్ట ధర కేజీ రూ.250, సరాసరి ధర కేజీ రూ.272.94. వేలంలో 12కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన మండల వైసీపీ నాయకులు



**హనుమంతునిపాడు, మార్చి25, ప్రభాతవార్త**

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైసీపీ జిల్లా ఇన్‌ఛార్జీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ రాజ్ వింగ్ సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, హాజీపురం ఉప సర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, హాజీపురం పంచాయతీ కన్వీనర్ చిట్యాల నాగార్జునరెడ్డి, డి.పిచ్చిరెడ్డి, మోర సాంబ, స్నేహ వెంకి, ఆంజనేయులురెడ్డి, మద్ది తిరుపతయ్యలు మర్యాదపూర్వకంగా కలిశారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎంపీపీ గాయం సావిత్రి



**హనుమంతునిపాడు, మార్చి25, ప్రభాతవార్త**

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వైసీపీ జిల్లా ఇన్‌ఛార్జీ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ ఆధ్వర్యంలో హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గాయం ఈశ్వరమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు.

# పి-4 సర్వేను వేగవంతం చేయాలి

**- జడ్పీ సీఈఓ చిరంజీవి**



**కొనకనమిట్ల, మార్చి25, ప్రభాతవార్త**

పీ-4 సర్వేను వేగవంతం చేయాలని జడ్పీ సీఈఓ చిరంజీవి ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉద్యోగాలు లేకుండా ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువకులను గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సర్వేలో చురుకుగా పాల్గొనేలా చూడాలని ఎంపీడీఓ ఈశ్వరమ్మకు సూచించారు. తొలుత రికార్డులను పరిశీలించారు. సమయపాలన పాటించాలని, వేసవిలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనే గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీదేవి ఉన్నారు.

# చిన్నాలరు అభ్యున్నతకు పాటుపడాలి

**- జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ హెలిని సృజన**



**సంతనూతలపాడు, మార్చి25, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ద్వారా చిన్నారుల అభ్యున్నతికి కార్యకర్తలకు పాటుపడాలని జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ హేలిని సృజన తన ప్రసంగంలో వెల్లడించారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట హైస్కూల్లో రెండో రోజు జరుగుతున్న పేర్నమిట్ట ఐసీడీఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ కార్యకర్త శిక్షణా తరగతులకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ప్రసంగించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని రంగాల్లో చిన్నాఉలను మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. ఈకార్యక్రమానికి పేర్నమిట్ట ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ జి.రమ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఆదిలక్ష్మి, అనురాధ, వైద్యులు కాశీం అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ద్వారా మహిళలు భద్రతకు నడుం బిగించండి

**- జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు**





**సంతనూతలపాడు ,మార్చి25, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ద్వారా మహిళలు భద్రతకు నడుం బిగించాలని జిల్లాఏఆర్ అడిషనల్ ఎస్పీఅశోక్‌బాబు పేర్కొన్నారు . సంతనూలపాడు మండలం పేర్నమిట్టలోని శ్రీ ప్రతిభ గురుదత్త కళాశాలలు, హైస్కూల్ ప్రాంగణంలో మంగళవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు విద్యార్థినీలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి యాప్ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. మహిళలు సంరక్షణకు శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేసి వారికి అవగాహన కల్పించారు. మహిళలు నగదు దుస్తులు సంపద విద్య అయితే వాటిపై గల శ్రద్ధను ఆత్మ సంరక్షణపై కూడా పెంపొందించుకోవాలని జిల్లా ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌లపై మహిళలకు వివరించారు. విద్య ద్వారా అన్ని రంగాల్లో మహిళలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని శ్రీ ప్రతిభ, గురుదత్త విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు ప్రసంగంలో పేర్కొన్నారు. మహిళల ఆత్మసంరక్షణపై పోలీసు శాఖ ఒక నెల రోజుల పాటు తమ కళాశాలల ప్రాంగణంలో శిక్షణా తరగతులు ఇవ్వవలెనని, నల్లూరి వెంకటేశ్వర్లు కోరారు. ఈకార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ యు.సుధాకర్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, అనితలు , వైస్‌చైర్మన్‌నల్లూరిసీతారామాంజనేయులు,కరాట శిక్షకులుశ్రీనివాసరెడ్డి,జయశ్రీ,విద్యార్థినీలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌కు పండ్లు అందించిన అమరావతి పాఠశాల యాజమాన్యం

**గిద్దలూరు, మార్చి 25, ప్రభాతవార్త**

మండలంలోని ముండ్లపాడు గ్రామంలోగల అమరావతి పాఠశాల యాజమాన్యం రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లీం సోదరుల ఇఫ్తార్‌కు మంగళవారం పండ్లను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె గణేష్ మాట్లాడుతూ హిందూ, ముస్లీంల ఐక్యతకు మారుపేరుగా, మత సామరస్యానికి మారుపేరు అని ప్రతిఒక్కరు తమతమ మతాలను ఆచరిస్తూ మరియొక మతాన్ని గౌరవిస్తూ ప్రవక్త బోధించిన మంచి సూక్తులను అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరావతి పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,పలువురు ముస్లీంసోదరులు పాల్గొన్నారు.



# సస్పెండ్‌కు గురైన తహశీల్దార్

**- తాను విధులు నిర్వహించిన కాలంలో జరిగిన పలు ముటేషన్‌లపై డిప్యూటీ కలెక్టర్ విచారణ**






**యర్రగొండపాలెం రూరల్, మార్చి 25, ప్రభాతవార్త**

రాజకీయ పలుకుబడితో పైసలు ఉంటే చాలు రెవెన్యూ కార్యాలయాల్లో పనై పోతుంది అనే మాట నిత్యం వింటూనే ఉంటాం. అచ్చం అలాంటి సంఘటనలే యర్రగొండపాలెం రెవెన్యూ కార్యాలయంలో కొల్లలుగా జరిగిన విషయం బయటకు రావడంతో సబ్ కలెక్టర్ విచారణలో నిజాలు తేలడంతో సాక్షాత్తు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తహశిల్దార్‌తో సహా ఏకంగా నలుగురిని సస్పెండ్ చేసిన విషయం విధితమే. ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తూ ఇటీవలే సస్పెండ్ అయిన అల్లూరి బాలకిశోర్ యర్రగొండపాలెం తహశిల్దార్‌గా విధులు నిర్వహించిన 3మాసాల కాలంలో తాను చేసిన ముటేషన్‌లలో అక్రమాలు ఎన్ని, సక్రమాలు ఎన్ని అనే లెక్కతోపాటు మండలంలోని పలు గ్రామాలలో వచ్చిన పలు ఆరోపణల నేపథ్యంలో వాటి విచారణకు వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టరు ఎస్‌వి సత్యనారాయణను జిల్లా అధికారులు నియమించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సర్వే నెంబరు 654లో జరిగిన ఆన్‌లైన్ గంధరగోళంపై పుంఖాను పుంఖాలుగా కథనాలు రావడంపై కూడా విచారణ జరిగినట్లు తెలుస్తుంది. అయితే విచారణ గోప్యత పాటించడం పట్ల పలువురు చర్చించుకుంటున్నారు. ఉదయం 10గంటల ప్రాంతంలో వచ్చిన డిప్యూటీ కలెక్టర్ ఎస్‌వి సత్యనారాయణ సాయంత్రం 6గంటల వరకు అల్లూరి బాలకిశోర్ తహశిల్దార్‌గా విధులు నిర్వహించిన కాలంలో జరిగిన పలు ముటేషన్ పనుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు చెబుతున్నారు.

**అక్రమ ముటేషన్లపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలి :**

ఏది ఏమైనా అక్రమాలు వసూళ్లకు పాల్పడుతూ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ ముటేషన్లు చేసిన అధికారులపై ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో జరిగిన విచారణలపై గట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. డిప్యూటీ కలెక్టర్ ఎస్‌వి సత్యనారాయణతోపాటు ఇన్చార్జి తహశిల్దార్ శైలేంద్ర కుమార్ మరియు పలువురు అధికారులు ఉన్నారు.

## పన్నుల బకాయిలు ఏకమొత్తంలో చెల్లించిన వారికి 50 శాతం వడ్డీ మాఫీ

**- నగర పంచాయితీ ఛైర్మన్ ఐ శ్రీనివాసులు**



**గిద్దలూరు, మార్చి 25 ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న ఇంటిపన్ను, ఖాళీస్థలం పన్నులు ఏకమొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు ఉన్న వడ్డీ నుండి 50శాతం మాఫీ చేయడం జరుగుతుందని గిద్దలూరు నగర పంచాయితీ కమీషనర్ ఐ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు, పాత బకాయిలతో కలిపి 2024-25సంవత్సరం వరకు ఏకమొత్తంలో చెల్లించిన వారికి ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావునా పట్టణంలోని ప్రజలు ఈ సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకొని మీ ఇంటిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు ఏకమొత్తంలో ఒకేసారి చెల్లించి 50శాతం వడ్డీ మినహాయింపు పొందాలని ఆయన సూచించారు. ఈ అవకాశం 31-03-2025 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆదివారం మరియు పండుగ సెలవు దినములలో కూడా ఇంటిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరచి ఉంచబడుతుందని కావున పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ వైద్యశాలలో చలివేంద్రం ఏర్పాటు




**గిద్దలూరు, మార్చి 25, ప్రభాతవార్త**

గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ప్లాస్టిక్ బబుల్స్‌కు ఆర్థిక సహకారం అందించగా ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం చలివేంద్రంను చేరెడ్డి చిన్న పాపిరెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ మాట్లాడుతూ ప్రతిరోజు వైద్యశాలకు అధిక సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తుంటారని వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రంను ఏర్పాటు చేయడం చాలా అనందదాయకమని అన్నారు. సమాజ సేవకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల ప్రసాద్, పలువురు నాయకులు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ ఆత్మీయ సమావేశం




**గిద్దలూరు, మార్చి 25 ,ప్రభాతవార్త**

మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ, విభిన్న వర్గాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించేందుకు జమాయత్-ఏ-ఇస్లామీ హింద్ (జెఐహెచ్) మహిళా విభాగం ఆధ్వర్యంలో గిద్దలూరులో వివిధ మతాల మహిళల కోసం మంగళవారం ప్రత్యేక ఇఫ్తార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త జనాబ్ ఖదీర్ (ఎంపిజే సుప్రీం కౌన్సిల్ కన్వీనర్) మాట్లాడుతూ రమజాన్ ఉపవాస దీక్ష (రోజా) ప్రాముఖ్యతను, పవిత్ర ఖురాన్ విశిష్టతను వివరించారు. ఉపవాసం కేవలం భౌతిక నియంత్రణ మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక శుద్ధి వంటి విలువలకు ప్రతీకగా నిలుస్తుందని తెలియజేశారు. పవిత్ర ఖురాన్ అవతరించిన నెల రమజాన్ నెల అని, ఈ గ్రంథం యావత్ ప్రపంచ మానవాళికి దైవం పంపిన మార్గ నిర్దేశనం అని అన్నారు. ఇస్లాం ధర్మ తొలి మానవుడు భూమిపై కాలు పెట్టినప్పుడే దైవం ద్వారా ఇవ్వబడ్డ జీవన విధానం, ఇదే అసలైన సనాతన ధర్మం అన్నారు. ఇస్లాం గురించి వాస్తవాలను తెలుసుకోకముందే వధంతులు లేదా అపోహల ఆధారంగా నిర్ణయించుకోవడం తగదని అన్నారు. నిజమైన ఇస్లాం శాంతి, ప్రేమ, న్యాయం, మానవతా విలువలను ప్రోత్సహించే మతం అని దీనిని స్వయంగా అధ్యయనం చేసి అర్థం చేసుకోవడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి పాఠశాల ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి,డిజిఆర్ హాస్పిటల్ వైద్యులు సతీమణి ప్రవల్లిక, పలువురు ముస్లీం, హిందూ మహిళలు పాల్గొన్నారు.

## డ్రోన్ సహాయంతో నాటుసారా తయారీ స్థావరాలు గుర్తింపు

**- 300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**



**గిద్దలూరు, మార్చి 25, ప్రభాతవార్త**

గిద్దలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నరవ గ్రామ శివారులలో మంగళవారం గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ డ్రోన్ కెమెరా సహాయంతో నాటుసారా తయారీ స్థావరాలను గుర్తించారు. ఈ సందర్భంగా సిఐ సురేష్ తమ సిబ్బందితో తాము గుర్తించిన నాటు సారా స్థావరాలుగల ప్రదేశాలపై దాడులు జరిపి నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. వినూత్న రీతిలో డ్రోన్ సహాయంతో నాటుసారా స్థావరాలను గుర్తించి దాడులు జరపడంపై సిఐ సురేష్, సిబ్బందిపై ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

## దళిత నేత మాజీ డీలర్ నరసింహారావుకు ఎస్సీ సెల్ నాయకులు ఘన నివాళులు



**సంతనూతలపాడు, మార్చి25, ప్రభాతవార్త**

సంతనూతలపాడు అంబేద్కర్ నగర్‌లో గుండెపోటుతో మృతి చెందిన మాజీ డీలర్ దళిత నేత యండ్రాపాటి నరసింహారావు మృతదేహాన్ని మండల ఎస్సీ సెల్ నేతలు పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమతమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు.ఎస్సీ సెల్ నాయకులు సంకే సుబ్బారావు,కోతి కోటేశ్వరరావు,గొర్రెముచ్చు చేజర్లయ్య, మార్పుడి రమేష్, తలారి నాగరాజు, బొంతా ప్రసాద్ తదితరులు మండల రేషన్ డీలర్ల సంఘం నాయకులు పి.సుబ్బారావు, వెంగళరెడ్డి, తదితరులు నరసింహారావుకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ముగిసిన వెలుగొండస్వామి బ్రహ్మోత్సవాలు





**కొనకనమిట్ల, మార్చి25, ప్రభాతవార్త**

మండలంలోని గార్లదిన్నె పంచాయతీ వెలుగొండ లక్ష్మి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి(శ్రీవారు) బ్రహ్మోత్సవాలు మంగళవారం చక్ర తీర్థం, కుంభప్రోక్షణ, వసంతోత్సవం కార్యక్రమాలతో ముగిశాయి. ఈ నెల 13 నుంచి ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంబమయ్యాయి. 21,22,23వ తేదీల్లో గరుడ, గజ(తిరునాళ్ల) రథోత్సవాలు వైభవంగా జరిగాయి. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామోత్సవం నిర్వహించారు. రాయభార మండపం వద్ద ఉన్న పుష్కరేణి వద్ద చక్రతీర్థ స్నానాలను మంత్రోచ్చరణతో ప్రధాన అర్చకులు నంద్యాల ప్రసాదాచార్యులు, కొడవటి గంటి వెంకటరమణాచార్యులు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు 12 రోజుల పాటు స్వామివార్ల ఊరేగింపులో పాల్గొని భక్తిని చాటుకున్న మోత కాపులను ఆలయం తరుపున ఉత్సవ కమిటీ చైర్మన్ కుందురు కాశిరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డిలు అభినందించారు.

# కొండపేటలో కోబ్రా కలకలం



**గిద్దలూరు, మార్చి 25 ప్రభాతవార్త**

గిద్దలూరు నగర పంచాయితీ పరిధిలోని కొండపేట గ్రామంలోని ఓ ఇంటిలో మంగళవారం కోబ్రా పాము సంచరిస్తూ కలకలం రేపింది. తన ఇంటిలో కోబ్రా పాము సంచరిస్తున్నట్లు గుర్తించిన ఇంటి యజమాని వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారమందుకున్న ఎఫ్ఆర్ఓ మధుప్రియాంక ఆదేశాల మేరకు రెస్క్యూటీమ్ ప్రసాద్, వినోద్ అక్కడికి చేరుకొని కోబ్రా పామును పట్టుకుని స్థానిక అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు, సిబ్బందికి ఇంటి యజమాని, కొండపేట గ్రామస్తులు కృజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం అధికారికంగా ఇఫ్తార్ కార్యక్రమాలను నిర్వహించాలి

**కురిచేడు, మార్చి25, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా రంజాన్ ఇఫ్తార్ విందులను నిర్వహించాలని దర్శి మండల ఆవాజ్ కమిటీ నాయకులు పటాన్ రహంతుల్లా ఖాన్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఆవాజ్ కమిటి సభ్యులు ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ముస్లింల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని,ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాగ్దానం చేసి ఉన్నారని తెలిపారు. కానీ అధికారం చేపట్టిన అనంతరం ముస్లింలకు మేలు చేసే ఒక కార్యక్రమం కూడా చేపట్టలేదని తెలిపారు. ముస్లింల పవిత్ర మాసం అయిన రంజాన్ నెలలో రంజాన్ తోఫా కానుకలు ఇవ్వలేదని ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేయలేదని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినందువలన ముస్లింలకు వ్యతిరేకంగా తయారవుతున్న కేంద్ర చట్టాలను సైతం వ్యతిరేకించడం లేదని పేర్కొన్నారు.

# డాక్టర్ దమ్ము జయరావు వర్ధంతి సభ



**సీఎస్‌పురం, మార్చి25, ప్రభాతవార్త**

డాక్టర్ దమ్ము జయరావు వర్ధంతి సభ నారాయణస్వామి కాంప్లెక్స్‌లో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్‌నాయకులు ఎస్.తిరుపతిరెడ్డి మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో విభజన రాజకీయాలు చేస్తూ పేదలను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టేటువంటి ప్రభుత్వం ఉందని అన్నారు. కమ్యూనిస్టు ఆశయాలకు కట్టుబడి పని చేసిన జయరావుని స్మరించుకోవడం అంటే కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా సంపదను దోచిపెడుతున్నటువంటి నేటి పాలకుల విధానాలను వ్యతిరేకించాలని యువత ముందుకు రావాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతూ ప్రజలపై భారం వేస్తున్నారు. డాక్టర్ జయరావు పేదల కోసం పని చేశారని, వైద్య వృత్తిలో ఉండి మారుమూల గ్రామాలలో సైకిల్ మీద వెళ్లి పేదలకు వైద్య సేవలు చేసేవారు, అటువంటి కమ్యూనిస్టు భావజాలం కలిగిన వ్యక్తిని మనం స్మరించుకోవాలి, దోపిడి దారులను వ్యతిరేకించాలంటే కమ్యూనిస్టు భావజాలాన్ని విశ్వవ్యాప్తంగా విస్తరింపచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఐ.కొండయ్య, ఎన్.వెంకటరామయ్య, కే.వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, రాజ్యలక్ష్మి, నర్సింలు, తిరుపతయ్య, కేశవరావు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నియోజకవర్గస్థాయి ఎస్‌డబ్ల్యూపీసీ శిక్షణా తరగతులు





**సంతనూతలపాడు ,మార్చి25, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయి కార్యదర్శులు,క్లాపనమిత్రాలు చెత్త సంపద తయారీ పై నాలుగు రోజులు పాటు జరిగిన శిక్షణా తరగతులుమంగళవారంతో ముగిసినవి. సంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు ,ఈవోఆర్డీఎం. రమణమ్మ ఆధ్వర్యంలో సంతనూతలపాడు మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్‌కుమార్ ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షించారు.ఈ నెల 21,22,24,25వ తేదీల్లో గల సంతనూతలపాడు, చీమకుర్తి, నాగులుప్పలపాడు, మద్దిపాడు మండల స్థాయి కార్యదర్శులు, క్లాప్ మిరతాలకు చెత్త సంపద తయారీపై రిసోర్స్ పర్సన్స్ ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు. మంగళవారం నాడు ముగిసిన శిక్షణా తరగతుల్లో మద్దిపాడు ఎంపీడీఓ డీఎస్వీ వి.ప్రసాద్ శిక్షణా తరగతులకు విచ్చేసిన కార్యర్శులు, క్లాప్ మిత్రాలచే ఎస్‌డబ్ల్యూపీసీలపై కరపత్రాలను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మిత్రాలు తడి, పొడి చెత్తను సేకరించి ఎస్‌డబ్ల్యూ పీసీ కేంద్రాలకు తరలించి తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు తయారు ద్వారా గ్రామ పచాయతీ అదాయాలను పెంచుకోవాలని మద్దిపాడు ఎంపీడీఓ డీఎస్‌వి ప్రసాద్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా రిసోర్స్ పర్సన్ పి.చక్రధర్‌రావు పేర్కొన్నారు. జాతీయ రహదారులు సమీపంలోని గ్రామాల్లో చెత్తను వెను వెంటనే సేకరించాలని తెలిపారు. ఈ రహదారిలో చెత్తనిల్వఉంటే సంబంధిత కార్యదర్శులపై జిల్లా అధికారులు కఠినచర్యలు చేపడుతున్నారు. గ్రామాల్లో గల ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలన్నారు. చెత్తను ఈ కేంద్రాలకు తీసుకువచ్చి వాన పావుల ద్వారా ఎరువులు ఉత్పత్తి కాగలవన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో శానిటేషన్ తాగునీరు స్ట్రీట్ లైట్స్ ప్రధాన అంశములని ఆయన పేర్కొన్నారు. కార్యదర్శులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ శిక్షణా తరగతులు ద్వారా కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు చెత్త సంపద ద్వారా గ్రామ పంచాయతీ ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని జిల్లా రిసోర్స్ పర్సన్ చక్రధరరావు కోరారు.ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఈవోఆర్డీ కే.రఘుబాబు,కార్యదర్శిలు, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతానికి నడుంబిగించాలి

**- ఒంగోలు డిప్యూటీ డీఈఓ చంద్రమౌళేశ్వర్**



**సంతనూతలపాడు, మార్చి25, ప్రభాతవార్త**

అంగన్‌వాడీ కార్యదర్శులకు ఇస్తున్న ఈ ప్రత్యేక శిక్షణా తరగతుల ద్వారా వారి కేంద్రాలు మరితంగా అద్దె ఉన్నందుకు పాటుపడాలని ఒంగోలు డిప్యూటీ డీఈఓ ఏ.చంద్రమౌళేశ్వర్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలం చిలకపాడు హైస్కూల్లో మండల స్థాయిలో రెండోరోజు జరుగుతున్న అంగన్‌వాడీ కార్య కర్తల శిక్షణా తరగతులు కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. పడాయి బి పోషణ బి ఈ శిక్షణా తరగతుల ద్వారా మరింత చిన్నారుల అభ్యున్నతకు పాటుపడాలన్నారు. నవ చేతన, ఆదర్శిల నామకరణలతో ప్రత్యేకంగా ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ డి.వెంకారెడ్డి, రిసోర్స్ పర్సన్స్ పి.నాగలక్షిన, ఆర్.పిచ్చమ్మ, సంతనూతలపాడు, వేములపాడు సెక్టార్ పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. ఈ నెల 26వ తేదీతో గల మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు జరగనున్నాయి.

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్ముకోండి

**నాగులుప్పలపాడు, మార్చి 25, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామంలో వ్యవసాయశాఖ అనుబంధ శాఖల అధికారులతో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పోతినేని వెంకటరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రేపటి నుంచి శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. శనగలకు రూ.5650లు ప్రభుత్వం మద్దతుగా ప్రకటించడం జరిగింది. బహిరంగ మార్కెట్లో ఇంతకంటే తక్కువ ధర ఉన్నట్లయితే రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సేవ కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాల్సిందిగా తెలియజేశారు. ఈ గుర్తింపు సంఖ్య ఉన్న వారికి మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు కానీ పథకాలు గాని వర్తిస్తాయని తెలియజేశారు. పీవీసీ పైపులు 50 శాతం రాయితీ మీద అందజేస్తున్నామని తెలియజేశారు. కావాల్సిన రైతులు మీ దగ్గరలోని రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని తెలియజేశారు. డ్రిప్పు 90 శాతం, స్ప్రింక్లర్లు 50 శాతం రాయితీ మీద అందజేస్తున్నట్లు తెలియజేశారు.

## ఉపాధ్యాయులకు అవగాహన

**నాగులుప్పలపాడు, మార్చి25, ప్రభాతవార్త**



ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు ఎన్.శ్రీకాంత్‌బాబు ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలోని మద్దిపాడు మండలంలోని లింగంగుంట గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో, నాగులుప్పలపాడు గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులకు ఫోక్సో యాక్ట్, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్, చిల్డ్రన్స్ మీద అవగాహన సదస్సుని నిర్వహించారు. పిల్లల పట్ల ఉపాధ్యాయులు ఏ విధంగా వ్యవహారించాలని దాని గురించి, స్కూల్‌లో టీచర్స్‌పై వచ్చినటువంటి ఆరోపణలు గురించి, ఈ మధ్య కాలంలో విద్యార్థులు విద్యార్థినులు మీద జరుగుతున్న లైంగిక దాడులు గురించి, వారి యెడల కొంత మంది ఉపాధ్యాయులు ప్రవర్తిస్తున్న తీరు గురించి, సమాజంలో జరుగుతున్న నూతన పోకడల గురించి వారికి అవగాహన సదస్సు నిర్వహించారు. అదే విధంగా ఫోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎవరైనా పిల్లలు ఏదైనా లైంగిక వేదింపులు గురించి సమాచారాన్ని వారికి తెలియజేస్తే దానిని వెను వెంటనే పోలీసు వారి దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీకాంత్‌బాబు, లింగంగుంట జడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎం.రామారావు, నాగులుప్పలపాడు జడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఎం.వెంకట సుబ్బయ్య, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉద్యోగ విధుల్లోకి తీసుకొని ఉపాధి కల్పించండి

**చీరాల టౌన్, మార్చి25, ప్రభాతవార్త**



చీరాల మున్సిపాలిటీలో వివిధ విభాగాలలో పని చేసే ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా చీరాల మున్సిపల్ కమీషనర్ తొలగించారని తిరిగి ఉద్యోగంకల్పించి ఉపాధి కల్పించాలని చీరాల మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కోరారు. సోమవారం చీరాల మున్సిపాలిటీలో పని చేసే ఆప్కాస్ ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని తిరిగి మరలా అందరిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీలో ఆప్కాస్‌లో ఉన్న ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా తొలగించారని అదేమిటని చీరాల మున్సిపల్ కమీషనర్ ని అడిగితే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొలగించామని చెబుతున్నారన్నారు. అలానే విధులకు హాజరవుతున్నప్పటికి జీతాలు పెట్టకుండా మున్సిపల్ కమీషనర్ ఇబ్బంది పెడుతున్నారని వారు తెలిపారు. అలాగే మున్సిపల్ కమీషనర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎక్కడెక్కడ విధులు నిర్వహిస్తున్నారు. నోటీస్ ద్వారా సమాచారం అడిగితే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానాలను చింపి చెత్తబుట్టలో వేస్తున్నట్లుగా తెలిపారు. ఆప్కాస్ నిబంధనలకు విరుద్ధంగా తొలగించి తమను తిరిగి విధుల్లోకి తీసుకుని ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ ఉద్యోగులు దాసరి మణికంఠ, కే.విజయలక్ష్మీ, జ్యోతులు, డేవిడ్, జాన్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం

**వేటపాలెం, మార్చి 25, ప్రభాతవార్త**



మండలంలోని పందిళ్ళపల్లి గ్రామ పాతూరు శివారులో కొలువైయున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి చతుర్ధ వార్షికోత్సవం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఒంగోలుకు చెందిన కోలా శివకుమార్ ధర్మపత్ని సునీత, పోకూరి కృష్ణారావు ధర్మపత్ని సూర్యకుమారి దంపతులచే ఆలయ అర్చకులు వీరబ్రహ్మాచార్యులు పురోమిత బృందంచే గణపతి పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహిం ముత్తైదువులచే గ్రామంలో 108 జలబిందెల ఊరేగింపు జరిపి ఆలయానికి చేరుకుని ముత్తైదువులు తమ స్వహస్తాలతో పోలేరమ్మ అమ్మవారికి జలాభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని నూతన పట్టువస్త్రాలతో అందంగా అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పాతూరుకు చెందిన శ్రీ ఖాద మస్తాన్ స్వామి మహిళా కోలాట సమాజంచే మహిళలు, చిన్నారులచే ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. మధ్యాహ్నం సుమారు 5 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ జరిగింది. చీరాల మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 7 గంటలకు శ్రీ అభయాంజనేయ భజన సమాజంచే భజనావళి అనంతరం విజయవాడకు చెందిన చిన్నారి సారిక ఐశ్వర్య కూచిపూడి, భరత నాట్యం ప్రదర్శన అలరించింది. అనంతరం ప్రముఖ రంగ స్థలం నటులు జూనియర్ డీవీ సుబ్బారావు చే సత్య హరిశ్చంద్ర నాటకంలోని కాటిని ఏకపాత్రాభినయం చేశారు. చివరిగా తెనాలి శ్రీ విజయలక్ష్మీ శ్రీనివాసా నాట్య మండలి ఆర్గనైజర్ నంది అవార్డ గ్రహీత దీపాల సుబ్రహ్మణ్యం బృందంచే శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, మహత్యం నాటకం ప్రదర్శించారు. పందిళ్ళపల్లి, వేటపాలెం, చిన్నగంజాం, చీరాల తదితర ప్రాంతాల భక్తులు ఆలయానికి విచ్చేసి పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. పాతూరు గ్రామ పెద్దశెట్లు, ఆలయ కమిటీ నిర్వాహకులు కార్యక్రమలను పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**దర్శి, మార్చి 25, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని కురిచేడు రోడ్డులో గల శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలో మంగళ వారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కొనకన మిట్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పొనుగోటి పిచ్చిరెడ్డి మొదటి వర్ధంతి సందర్భం గా వారి కుటుంబ సభ్యులకు వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు గాలెమ్మ, ఆంజనేయులు, రాధా, అనంతరెడ్డి, పల్లవిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**మార్కాపురం, మార్చి25, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి డీకేంఎ రఫీ కోరారు. స్థానిక డీఐటీయు కార్యాలయంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగులకు వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చాలీచాలని వేతనాలతో సిబ్బంది దుర్భర జీవితాలను గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు కేవలం 7870 రూపాయలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. ఉద్యోగులకు కనీస వేతనం 26వేల



రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, మార్చి 31 నాటికి దేవుళ్ళ టెండర్ ముగుస్తుందని కొత్త టెండర్లలో తిరిగి పాత వారిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ సమస్యలు పరిష్కరించాలని సంబంధించిన ప్రభుత్వ షేక్ ను ఉద్యోగుల బీఎఫ్ ఖాతాలో జమ చేయాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికిమాన వేతనంఅమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, గంగయ్య, రాజు, ఆంజనేయులు. బి.హరి, భరత్ కామరాజు, ఎం.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## మేలైన వంగడాలతోనే వంట నూనెల కొరతకు అడ్డుకట్ట

**సంతమాగులూరు, మార్చి25, ప్రభాతవార్త**




వేరుశన, నువ్వుల పంట సాగులో సేంద్రీయ పద్ధతులను అవలంబిస్తూ, మేలైన వంగడాలతోనే వంట నూనెల కొరతను అధిగమించవచ్చని శాస్త్రవేత్త ఆర్.మురళీధర్ నాయక్ చెప్పారు. మంగళవారం సంతమాగులూరు మండలం సజ్జాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో జాతీయ మిషన్ సౌజన్యంతో నూనె గింజల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ మార్టూరు ఏడీఏ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో సేంద్రియ పద్ధతులు ద్వారా సమగ్ర శిక్షణలో వేరుశనగ, నువ్వులు ప్రధాన పంటలతో పాటు రెడో పంట వేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి లావణ్య, రైతులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి

**పెద్దదోర్నాల, మార్చి25, ప్రభాతవార్త**



రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకుని 200 మంది పేదలకు పెద్దదోర్నాల సేఫ్టి డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు వైకాపా టీయుసీ యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షుడు షేక్షావలి తన కార్యాలయం ఆవరణలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా షేక్షావలి మాట్లాడుతూ తనకు కలిగి ఉన్న దానిలోనే పేదలకు తమ వంతు సహాయం చేస్తే అల్లా కరుణ లభిస్తుందనే నమ్మకం తనకు ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. పెద్దదోర్నాల మండలంలో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టిన షేక్ షేక్షావలి మరెన్నో సేవలు పేదలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న షేక్ షేక్షావలిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు, పేదలు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాల ఇఫ్తార్ విందులో పాల్గొన్న గూడూరి

### - ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన గూడూరి

**పెద్దదోర్నాల, మార్చి25, ప్రభాతవార్త**





రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా పెద్దదోర్నాల పట్టణంలోని ఉమర్ మసీద్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో యర్రగొండ పాలెం టీడీపీ ఇన్‌ఛార్జీ గూ డూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని ముస్లిం మత పెద్దల తో కలిసి ప్రత్యేక దువా చేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు గూడూరి ఎరిక్షన్‌బాబును సాధారంగా ఆహ్వానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## కంది, శనగను ప్రభుత్వం అందించే మద్దతు ధరకు అమ్ముకోవాలి - ఏవో కే.రాధ

**పామూరు, మార్చి 25, ప్రభాతవార్త**



మండలంలో కంది, శనగ పండించిన రైతులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకుని అధిక లాభాలు పొందాలని ఏవో కంచె రాధం కోరారు. మండలంలోని రావిగుంటపల్లి, వగ్గంపల్లి, సచివాలయాల పరిధిలో మంగళవారం నాడు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో సాగువుతున్న పలు పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. పీఏసీఎస్ పామూరు వారితో కంది మద్దతు ధర రూ.7550 ప్రకటించిందని, అదే విధంగా శనగకు ప్రభుత్వం రూ.5450 మద్దతు ధరను ప్రకటించడం జరిగింది కావున ఏ ఒక్క రైతు ప్రైవేటుగా అమ్ముకుని నష్టపోవద్దన్నారు. కొంత మంది రైతులు చేసిన అప్పులు కోసం దళారులకు తమ పంటను అమ్మి నష్టపోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదే విధంగా అసైన్డ్‌మెంట్ భూములు కలిగిన వివరాలు కలిగిన రైతులు కూడా ఫార్మర్ యాప్ నందు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే ప్రభుత్వం కల్పించే రాయితీలన్ని అసైన్డ్‌మెంట్ భూములకు వర్తింపచేస్తాయని ఏవో రాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అభిషేక్, రైతులు పాల్గొన్నారు.

## ముండ్లమూరు, పోలవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**ముండ్లమూరు, మార్చి 25, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని పోలవరం, ముండ్లమూరు గ్రామాల్లో మండల వ్యవసాయాదికారి ఎండీ ఫరూక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందలో భాగంగా మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ కంది సాగు చేసిన రైతులు ప్రభుత్వం వారి కొనుగోలు కేంద్రం వద్ద అమ్ముకొనుటకు రైతు సేవా కేంద్రం వద్ద నమోదు చేసుకోవాలని తెలియజేశారు. రైతు ప్రత్యేక గుర్తింపు సంఖ్య కొరకు రైతులు అందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం వద్ద నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఇందులో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ కొరకు అర్హత గల రైతులు రైతు సేవా కేంద్రం వద్ద వివరాలను నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రదీప్, ఏఈఓ వి.శ్రీకీర్తి, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం దర్శిలో ప్రజాదర్బార్

**దర్శి, మార్చి 25, ప్రభాతవార్త**



దర్శి పట్టణ, మండల ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బుధవారం దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయ వర్గాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దర్శి పట్టణం చౌటపాలెం రోడ్డులోని ఆర్‌అండ్‌బి బంగ్లా ప్రాంగణంలో ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్న వారు నేరుగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని కలిసి సమస్యలు వివరించవచ్చని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రతినిధులు సూచించారు. దర్శి పట్టణంతో పాటు దర్శి మండలం నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలుస్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. మన కూటమి ప్రభుత్వంలో ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, మనస్ఫూర్తి ప్రదాత ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్‌బాబు స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కార దిశగా నిర్వహించే ప్రజా దర్బార్‌ను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలంటూ వినతి

**దర్శి, మార్చి 25, ప్రభాతవార్త**



పంచాయతీ కార్యదర్శులపై అధిక భారం తగ్గించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కృష్ణమూర్తికి 25 పంచాయతీల కార్యదర్శులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్య దర్శులు మాట్లాడుతూ సచివా లయంలో డీడీఓలుగా జీతాల ప్రాసెస్, పెన్షన్ విత్‌డ్రా, పంపిణీ చేయడం, గ్రామ పారిశుధ్య కార్యక్రమాలు గ్రామ సభలో ఏరాపటు స్వచ్ఛంద కార్యక్రమాలు గ్రామంలో ఇంటి పన్ను వసూళ్లు జనన మరణ ధృవీకరణ పత్రాలు జారీ చేయడం లాంటి మాతృశాఖ పనులు అన్ని పనులు చేయటం, సచివాలయంలో జరిగే నేక రకాల సర్వేలు ఉదాహరణకు హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సర్వే, మిస్సింగ్ సిటిజన్ సర్వే, టపీజీఆరెస్, పీ-4 సర్వేలాంటి అనేక సర్వేలు నిర్వహించవచ్చు సచివాలయంలో జరుగు అన్ని సర్వేలకు బాధ్యత వహించాల్సి వస్తుంది. కొన్ని డిపార్టుమెంట్ వారు ఎగ్జామ్స్ తెచ్చుకొనుట ద్వారా మిగతా వారు కూడా పూర్తిగా సహకరించటం లేదు. దీని కారణంగా పంచాయతీ కార్యదర్శులపై తీవ్రమైన మానసిక ఒత్తిడి, హార్ట్ ఎటాక్ కారణంగా అనేక మరణాలు చోటు చేసుకుంటున్నాయి. అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు దర్శిలో ప్రజాదర్బార్

**దర్శి, మార్చి 25, ప్రభాతవార్త**

దర్శి మండల పరిధిలో ఉన్నటువంటి రెవెన్యూ, పంచాయతీ మున్సిపల్, అన్ని ప్రభుత్వ శాఖల పరిధిలో ప్రజా సమస్యలు తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించు నిమిత్తం శాసనసభ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి బుధవారం ఉదయం 9గంటలకు దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఆర్‌అండ్‌బి వసతి గృహం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున దర్శి నగర పంచాయతీ, మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తహశీల్దార్, దర్శి మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తెలియజేశారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండో రోజు శిక్షణ

**దర్శి, మార్చి 25, ప్రభాతవార్త**



పోషణ బి పడాయి బి కార్యక్రమంలో భాగంగా రెండో శిక్షణా తరగతులు గ్రోత్ మానిటరింగ్ గురించి, రక్తహీనత గురించి, విటమిన్ లోపం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్ పాల్గొని మాట్లాడారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ఏ విధంగా తీయవలెను, ఎటువంటి సూచనలు, సలహాలు తల్లిదండ్రులకు ఇవ్వాలి అనే దానిపై వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సమయపాలన పాటించమని తెలియజేశారు. మూడు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలను సమావేశపరిచి వారు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు చేయాల్సినటువంటి సమస్యలు, చేయాల్సినటువంటి విధులు గురించి తెలిపారు. ఈ ట్రైనింగ్‌ను సూపర్‌వైజర్ జి.జ్యోతి అనురాధ, సీహెచ్ సుభాషిణి, బి.సునీత, ఐటీసీ ప్రథమ జిల్లా కోఆర్డినేటర్ ఎస్.వెంకటరావు శిక్షణ తరగతులను సీడీపీఓ సీహెచ్ భారతి ఆధ్వర్యంలో నిర్వహజంచారు.

## ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

### - నేరం చేసే ముందు ఒక క్షణం ఆలోచించాలి : ఎస్సై నరసింహారావు

**కంభం రూరల్, మార్చి 25 ప్రభాతవార్త :**

ఫోక్సో చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, పిల్లలపై వేధింపులు క్షమించరాని నేరమని ఎస్సై నరసింహారావు వ్యాఖ్యానించారు. మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ మాల్యాద్రి అధ్యక్షతన మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఫోక్సో చట్టం ప్రకారం లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని ఉద్యోగాన్ని సైతం కోల్పోవాల్సి ఉంటుందని అన్నారు. 18ఏళ్ళలోపు పిల్లలపై వేధింపులకు పాల్పడకుండా ఈ చట్టం ఉపయోగపడుతుందని, సెక్షన్ వారీగా చట్టాల తీవ్రతను వివరించి అవగాహన కలిగించారు. నేరం చేయడం నేరస్థులకు సహకరించడం కూడా శిక్షార్హమేనని, పాఠశాల స్థాయిలో నేరాలపట్ల అప్రమత్తత అవసరమని, విద్యార్థుల్లో గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కలిగించాలన్నారు. క్షణికానందం కోసం తప్పులు చేస్తే శిక్షలు తప్పవని ఎవరైనా నేరం చేసేముందు ఒక్క క్షణం సబంధిత చట్టాలను గుర్తుతెచ్చుకోవాలని హెచ్చరికలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు బి మాల్యాద్రి, టి శ్రీనివాసులు, సిఆర్‌పిలు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదలీ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదిలీఅయ్యారు.విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ జీవీ జీఎస్వీ ప్రసాద్ ను టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కార్యాలయానికి బదిలీపట్టణాల మాస్టర్ ప్లాన్ సెల్,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో పర్య వేక్షణ బాధ్యతలు అప్పగించారు. విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ గా సంజయ్ రత్న కుమార్ నియమించారు.జవిశాఖపట్నం కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(వికెపిసిపికెఇఆర్ఎడిఎ)జాయింట్ డైరెక్టర్గా వి.శిల్పకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## సిస్ట్రాకు మెట్రోరైల్ సిఎంపి తయారీ బాధ్యత

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో విజయవాడతో పాటు రాజధాని అమరావతి, విశాఖపట్నం మెట్రోరైల్ ప్రాజెక్టులకు కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ తయారీకి ఢిల్లీకి చెందిన సిస్ట్రా ఎంపీఏ కన్సల్టింగ్ కు అనుమతిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. తదనుగుణంగా ఆ బాధ్యతలను సిస్ట్రాకు అప్పగిస్తూ తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ఆదేశించింది. ఈ ప్రాజెక్టులకు సీఎంపీ తయారీకి గతంలో ఇచ్చిన గడువు ముగిసింది. ఈ విషయంలో అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దాంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి సీఎంపీ తయారీకి అనుమతిస్తూ ఇటీవల నిధులు కేటాయించింది.

## సీమ మీదుగా బెంగళూరు - గుల్బర్గా మధ్య పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త** ప్రస్తుత ఉగాది,రంజాన్ పండుగల సీజన్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా జిల్లాల బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 28న శుక్రవారం బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి, శనివారం ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా నుండి బెంగళూరు వెళ్లే నెంబర్ 06520ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 29న శనివారం గుల్బర్గా నుంచి ఉదయం 9.35గంటలకు బయలుదేరి, అదేరోజు రాత్రి 8గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో యలహంక, ధర్మవరం, అనంతపురం, గుంత కల్లు, ఆదోని, మంత్రాలయం రోడ్, రాయచూర్, క్రిష్ణా,యాద్గిర్, షాహాబాద్ స్టేషన్‌లలో నిలుస్తాయి.



రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపి మేడా రఘునాథరెడ్డి

## కాశీనాయన జ్యోతి క్షేత్ర అటవీ భూములు డీనోటిఫై చేయాలి

### రాజ్యసభలో వైఎస్సార్సీ ఎంపి రఘునాథరెడ్డి డిమాండ్

**రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త** ప్రతిరోజు వేలాదిమంది పేదలకు ఉచితంగా భోజనం అందించే శ్రీ కాశీనాయన జ్యోతి క్షేత్ర అటవీ భూములు డి నోటిఫై చేయాలనీ రాజ్యసభలో వైసీపీ ఎంపీ మేడా రఘునాథరెడ్డి డిమాండ్ చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీనేలా అటవీ అధికారులు జ్యోతి క్షేత్రంలో కూల్చివేతలపై సభలో మంగళవారం ఆయన ప్రస్తావించారు.ఆధ్యాత్మిక గురువుగా శ్రీ కాశీనాయన రాష్ట్రవ్యాప్తంగా వందకు పైబడి అన్నదాన సత్రాలను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చుతున్నారని పేర్కొన్నారు. దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ క్షేత్రానికి కర్ణాటక, తమిళనాడు, కేరళ నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు వస్తారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక గురువుగా ఈ ప్రాంతంలో కాశీనాయనపై అపారమైన ప్రేమానురాగాలు ప్రజలకు ఉన్నాయని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయన గురువుగా రైతులపై చెరగని ముద్ర వేశారన్నారు. మొదటి పంటలో వచ్చే ధాన్యాన్ని జ్యోతి క్షేత్రానికి అన్నదానం కోసం పంపుతారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే ఇటీవల ఈ క్షేత్రంలో అటవీ అధికారులు కూల్చివేతలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ సంఘటన భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కాశీనాయన జ్యోతి క్షేత్ర భూములను డి నోటిఫై చేయాలనీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, మార్చి 25,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు.పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధికారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదు..క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.సీఎం చంద్రబాబు ఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం.సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు.సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఓ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకానిజంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అనుగుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

## మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్‌లో వాహన పార్కింగ్ రుసుములు క్రమబద్ధీకరణ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** మల్టీప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్ లో వాహన పార్కింగ్ రుసుములను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏ సందర్భాల్లో రుసుములు వసూలు చేయాలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ఎలాంటి సందర్భంలో రుసుములు వసూలు చేయాలో నిర్దేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం మొదటి 30 నిమిషాల వరకు పార్కింగ్ రుసుములు పూర్తిగా ఉచితమని అర్థమవుతుంది. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్‌లు, మాల్‌లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్‌లు, మాల్‌లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయవచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్‌పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే వారికి ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయవచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు. కానీ రాష్ట్రంలోని మల్టీప్లెక్స్‌లు, మాల్‌లలో వాహన పార్కింగ్ రుసుములను మాత్రం ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయొచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్‌పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయొచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు.

## వైద్య మండలి పునర్ వ్యవస్థీకరణ

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మండలిని తాత్కాలికంగా పున్ వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వైద్య కళాశాలల్లో బోధన రంగం నుంచి పిన్నమనేని సిద్ధార్థ కళాశాల పల్మనాలజీ ప్రొఫెసర్ డాక్టర్ గోగినేని సుజాత ,ఒంగోలు వైద్యకళాశాల పల్మనాలజీస్ట్ డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు , రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ కేటగిరిలో మాజీ ఏపీ ఎస్ఎంసీ వైస్ ఛైర్మన్ తిరుపతి డాక్టర్ డి.శ్రీహరిబాబు ప్రకాశంజిల్లాకు చెందిన గైనకాలజీస్ట్ డాక్టర్. స్వర్ణగీత, విజయవాడ ఐఎంఏ డయాబెటాలజీ వింగ్ ప్రెసిడెంట్ ఎస్.కేశవరావు బాబు డాక్టర్ సి.మల్లీశ్వరి ( భీమవరం)లను సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఆరుగురిలో ఒకరు ఛైర్మన్ మరొకరు వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారని, వీరు ఐదేళ్లపాటు పదవిలో ఉంటారని పేర్కొన్నారు. వీరు కాకుండా త్వరలో ఆరోగ్య వర్సిటీ నుంచి ఇద్దరు ప్రతినిదులను మండలిలో సభ్యులుగా నియమిస్తారు.

## సేవలపై సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి

### సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గతంలోకంటే ప్రస్తుతం మెరుగైందని, అయితే అది మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఆర్టీసీ సేవలు, ఇసుక లభ్యత, శాంతి భద్రతలు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించిన ప్రజా సంతృప్తి స్థాయిపైన ఆయన ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్లందరికీ ఏఏ ప్రాంతంలో ఆయా కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదు, ఎక్కడ ఇంకా మెరుగు పడాల్సి ఉందనే వివరాలు అందజేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు ఆయా కార్యక్రమాల అమలులో ఎక్కడ వెనుకబడి ఉన్నామో మదింపు వేసుకుని వాటిని మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు.

## ఎసిబి వలలో పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్



**పిఠాపురం, మార్చి 25, ప్రభాత వార్త :** పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గుణశేఖర్ రూ.20 వేలు లంచం తీసుకుంటూ, ఏసీబీకి చిక్కారు.పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు అనేవారి నుండి రూ.20 వేలు లంచం తీసుకుంతుండగా రూరల్ ఎస్సై, అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేసారు.సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ శాఖపరమైన విచారణ చేపట్టారు.

## ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి మద్దతు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించాలని పిలుపుఉండి ఎమ్మెల్యే,ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి తన మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి గారితో కలిసి, ఈ గొప్ప కళా ఉత్సవాన్ని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అనేక కళా రూపాలకు నిలయంగా ఉంది. ఇలాంటి వేదికలు కళాకారులను ప్రోత్సహించడానికి ఎంతో అవసరం. మన కళారూపాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా అందరం కృషి చేయాలి." అని అన్నారు.




అమరావతి చిత్రకళ వీధి పోస్టరును ఆవిష్కరిస్తున్న రఘురామ,తేజస్వీ

కళాకారులను ప్రోత్సహించడానికి తన మద్దతుగా స్వయంగా ఒక చిత్రానికి బ్రష్ స్ట్రోక్ వేసి, కళా సమాజానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చిన రఘురామకృష్ణ రాజు గారికి తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తేజస్వి గారు కళాకారుల సమాజాన్ని బలోపేతం చేసే ఇలాంటి ప్రోత్సాహం ఎంత ముఖ్యమో వివరించారు. కళాకారులు సంబంధిత వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకొని ఈ విశిష్టమైన కళా వేడుకలో పాల్గొనవచ్చు.

## పాపవినాశనం జలాశయంలో బోటింగ్ సన్నాహాలపై వెనకడుగు

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలకొండపై తాగు నీటి జలాశయం పాపవినాశనమ్‌లో బోటింగ్ విహారయాత్ర మొదలు పెట్టేందుకు ప్రభుత్వ అటవీశాఖ వన్యప్రాణి విభాగం మంగళవారం సన్నాహాలు చేసింది. ఇందులో భాగంగా మధ్యాహ్నం నుండి మూడు బోట్లను తెప్పించి ప్రయోగాత్మకంగా బోటింగ్‌పరిశీలన కూడా చేసేశారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే ఉపముఖ్య మంత్రితో ప్రారంభిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు అటవీవర్గాల సమాచారం.అయితే పాపవినాశనమ్‌తో బాటు కొండపై మరో నాలుగు జలాశయాలు తాగునీటి అవసరాలు తీర్చుతున్నాయి. ఈ నేపథ్యంలో జలాశయాలు పూర్తిగా టిటిడి ఆధీనంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో పాపవినాశనమ్ జలాశయంలో బోటింగ్ ప్రారంభించాలని ఆలోచన ఎంతవరకు మంచిదని భక్తులు అసహనం , వ్యతిరేకత వ్యక్తం కావడంతో అటవీఅధికారులు రాత్రికిరాత్రే నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. పైగా పుణ్యక్షేత్రంపై భక్తిభావంగాక ఆహ్లాదకర విహారయాత్రగా మార్చనుండటంపై కూడా విమర్శలు వ్యక్తమవడంతో జరిగిన తప్పిదాలను తెలుసుకున్నారు. శేషాచలంబయోస్పియర్ రిజర్వులోని పాపవినాశనం డ్యామ్‌లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేయడానికి పడవలను ఉపయోగించామని వన్యప్రాణి విభాగం జిల్లా అటవీఅధికారి పి.వివేక్ వివరణతో కూడిన స్పష్టతనిచ్చారు.

## మార్గదర్శి బంగారు కుటుంబం వినూత్న కార్యక్రమం

**విజయవాడ,మార్చి25,ప్రభాత వార్త ప్రతినిధి:** ఉగాది రోజున సీఎం చేతుల మీదుగా ప్రారంభంపేదరిక రహిత ఏపీ సాధనే లక్ష్యంగా పీ4 కార్యక్రమంసంపన్న వర్గాలు నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేలా రూపకల్ప అమరావతి: ఉగాది పండగ రోజున మార్గదర్శి బంగారు కుటుంబం అనే వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన స్వర్ణాంధ్ర విజన్ 2047 విజన్ డాక్యుమెంటులో భాగంగా పీ4 కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జీరో పావర్టీ సాధనే లక్ష్యంగో పీ4 కార్యక్రమం రూపొందించామన్నారు.

# తిరుమల సమాచారం

## కోదండరామాలయంలో వేడుకగా ఆలయ శుద్ధి



**తిరుమల,మార్చి 25ప్రభాత వార్త ప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కోదండ రామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం వేదోక్తంగా ఆలయ శుద్ధి చేపట్టారు.ఉదయం 10గంటల వరకు ఆలయంలో ఆలయం. ఉప ఆలయాలు,గోడలు,పైకప్పు పూర్తిగా సుగందపరిమళ ద్రవ్యాలతో శుద్ధిచేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ రవి, సూపరింటెండెంట్ మునిశంకరన్, ప్రధాన అర్చకుడు ఆనందకుమార్ దీక్షితులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్ ,అర్చకులు పాల్గొని మహాయజ్ఞంలా నిర్వహించారు. నేటి నుండి కోదండరామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. నేడు అంకురార్పణ, రేపు ఉదయం ధ్వజారోహణం, రాత్రికి పెద్దశేషవాహనసేవ, మార్చి 31నరాత్రి గరుడసేవ, ఏప్రిల్ 1న హనుమంతవాహనసేవ, ఏప్రిల్ 3న రథోత్సవం, 4న చక్రస్నానంతో ముగుస్తాయి.

## నేడు తాళ్లపాక అన్నమయ్య వర్ధంతి మహోత్సవం



**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించి ఆలపించిన తొలి వాగ్గేయకారుడు అన్నమయ్య 522వ వర్ధంతిని బుధవారం సాయంత్రం తిరుమలలో జరుపుకుంటున్నారు. సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఊరేగింపుగా బయలుదేరి నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అక్కడ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం నిర్వహించనున్నారు.అనంతరం అక్కడ నుండి ఆలయంకు వేంచేపుచేస్తారు.

## సర్వశ్రేయస్‌ట్రస్ట్‌కు రూ.10.11లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి సర్వశ్రేయస్ ట్రస్ట్‌కు ఓ దాత భారీ విరాళాలిచ్చాడు. మధ్యప్రదేశ్ ఇండోర్‌కు చెందిన గౌరవ్ ఐరెన్ మంగళవారం ఎస్వీ సర్వశ్రేయస్ ట్రస్ట్‌కు 10,11,111రూపాయలు డిడిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

## మెట్లోత్సవం పుణ్యప్రదం - వేడుకగా భజనమండళ్ల గోవిందనామస్మరణలు

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమాచార్యప్రాజెక్టు ఆధ్వర్యంలో తాళ్ళపాక అన్నమయ్య 522వ వర్ధంతి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం వేకువజామున మెట్లోత్సవం ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వ హించారు. అలిపిరి పాదాలమండపం వద్ద ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు రాజగోపాలరావు మాట్లాడుతూ మెట్లోత్సవంలో పాల్గోనడం ఎంతో పుణ్యప్రదమన్నారు. పూర్వకాలంలో ఎందరో మహానుభావులు తిరుమలకు నడిచివెళ్ళి స్వామివారి కృపకు పాత్రుల య్యారని అన్నారు. మహానీయులు భక్తిప్ర పత్తులతో తిరుమలకొండను అధిరోహించి ,స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని వివరిం చారు. ఈ కార్యక్రమంలో టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు, అన్నమాచార్యప్రాజెక్టు కళాకారులు, ఆంధ్రప్రదేశ్‌కు 700మంది భజనమండళ్ళ సభ్యులు పాల్గొని, భజనలు చేసుకుంటూ గోవింద నామస్మరణ లతో తిరుమలకు చేరుకున్నారు.

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం**
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ.నెం.85/2025**

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (గణపవరం), ప్రాతినిధ్యం వహించువారు మేనేజర్ & అధీకృత సంతకందారు ... దరఖాస్తుదారు
మరియు
గూడే తిరుపతయ్య

టు,
**శ్రీ గూడే తిరుపతయ్య,** తండ్రి : వెంకట స్వామి, ఫ్లాట్ నెం.101, 2వ అంతస్తు, బృందావనం అపార్ట్‌మెంట్, జాస్మిన్ సౌత్ బ్లాక్, ఏటుకూరు, గుంటూరు జిల్లా - 522003. **వేరొక చిరునామా:** డి.నెం.7-83, గూడేవారిపాలెం, పెదవలపూడి, ప్రకాశం జిల్లా - 523111. ... ప్రతివాది

**పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాదులకు సమన్లు**

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున **ఓ.ఎ.నెం.85/2025, తేది.26.03.2025న** జాబితా (లిస్టెడ్) చేయటమైనది.
రుణం **రూ.32,92,611.84** పై వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి) చేయబడినది.
చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:
1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయ వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.
ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ **తేది.26.03.2025న ఉదయం 10.30 గంటలకు** ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.
(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 28 ఫిబ్రవరి, 2025న ఇవ్వడమైనది)
సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY(APCRDA)**
**Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)**

**E Procurement Short Tender Notice**
NIT No. Lr. No: 115/MAU61-EE0LS(OTH)/4/2025-RZLE, Dt.25.03.2025
Name of Work :APCRDA-" Repair and Restoration of Dandelion Fountains Complete on Wide Median at Tadepalli Sub Control Police Station near Varadhi on NH -16"- ECV:12,53,530/-.
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 02.04.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **02.04.2025 up to 15.00 Hrs,** Technical bid opening **02.04.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Short Tender Notice**
NIT No. 116/MAU61-ADMN0IS(INVC)/7/2025-IS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Supply, Installation, testing and commissioning of Audio-Video Conferencing system @ O/o Hon'ble MA&UD Minister's Conference Hall, Block-2, AP Secretariat, Amaravati"ECV: 53,90,946/-.
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **29.03.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.03.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.**

**E Procurement Short Tender Notice**
NIT No. 117/MAU61-ADMN0IS(GIS)/1/2024-GIS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Upgradation of existing ArcGIS Licenses and Purchase of New ArcGIS Licenses with 3 Years of AMC/Support for O/o APCRDA, Vijayawada"ECV: 4,57,00,000/-(Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from **26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **29.03.2025 up to 15.00 Hrs,** Technical bid opening **29.03.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.** Sd/- Commissioner, APCRDA,Vijayawada.

# జీరో క్రైమ్ ఉద్దేశంగా పోలీసు శాఖ కార్యాచరణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీరో క్రైమ్ ఉద్దేశంగా పోలీసు శాఖ వినూత్న ప్రణాళికలతో కార్యాచరణ దిశగా అడుగులేయాలని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. మంగళవారంకలెక్టర్ల సదస్సులో యంత్రం పోలీసు శాఖ, శాంతిభద్రతలపై చర్చ జరిగింది. రాష్ట్ర పోలీసు శాఖకు మంచి గుర్తింపు ఉంది. ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పోలీసింగ్ ఉండాలి. విస్తృత ప్రజాస్వామ్యంతో సుస్థిర శాంతిభద్రతలకు వీలవుతుందని.. కమ్యూనిటీ భాగస్వామ్యంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. నేరగాళ్లపై పైచేయి సాధించాలంటే ఆధునిక టెక్నాలజీ ఆసరాగా నిరంతర అప్రమత్తతతో వ్యవహరించాలి. భవిష్యత్తులో సైబర్ క్రైమ్ రూపంలో పెద్ద ముప్పు ఉంది. ఈ నేపథ్యంలో పటిష్ట ప్రణాళికల రూపకల్పన, కార్యాచరణ అవసరం. ఇందుకు పకడ్బందీ సైబర్ వాల్స్ రూపకల్పన అవసరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌తో పాటు చట్టవ్యతిరేక రుణ యాప్‌లు, సైబర్ మోసాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చట్టం తేవాల్సిన అవసరముంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 75,749 సీసీటీవీలు సేవలందిస్తున్నాయి. త్వరలో వీటి సంఖ్యను లక్షకు చేర్చేందుకు పోలీసు శాఖ చొరవ చూపుతోంది. కేసుల ఛేదనలో సిసి ఫుటేజీ బాగా ఉపయోగపడుతుంది. గత 9 నెలల కాలంలో 1,902 కేసులను సీసీటీవీల ద్వారా ఛేదించడం జరిగింది. అయితే ఈ సీసీటీవీలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు అధికారులు కృషిచేయాలి. ఇందుకు డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించుకోవాలి. శక్తి యాప్‌కు సంబంధించి 33 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ యాప్‌పై మరింత అవగాహన పెంచాలి. ఇందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజలు సైబర్ మోసాల బారిన పడేందుకు లో డిజిటల్ లిటరసీ, పూర్ డిజిటల్ హైజీన్ వంటివి మూల కారణాలుగా కనిపిస్తున్న నేపథ్యంలో అవగాహన పెంచడం ముఖ్యం. పోలీసు శాఖ కూడా సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, ఛేదించేందుకు అప్రమత్తంగా ఉండాలి. డిజిటల్ అరెస్టు అంటూ విజయనగరం, బాపట్లలో చోటుచేసుకున్న రెండు సంఘటనలు, వాటిని పోలీసు శాఖ విజయవంతంగా ఛేదించిన తీరును గౌరవ ముఖ్యమంత్రి ప్రశంసించారు. అస్త్రం (కృత్రిమ మేధ) అప్లికేషన్ విజయవాడలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో ఎలా ఉపయోగపడుతుందో పోలీసు అధికారులు వివరించగా.. ఈ చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపైనా అవగాహన కల్పించి, యువత వాటివైపు వెళ్లకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని డ్రగ్ డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రాలను బలోపేతం చేయాలి. సలహా కమిటీలు చొరవచూపాలి. సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ శాంతిభద్రతలను కాపాడటంలో మంచి పనితీరు కనబరుస్తున్న పోలీసు శాఖకు అభినందనలు. నేరస్తులు చాలా తెలివైన వాళ్లు...సాక్ష్యాలుదొరక్కుండా అనేక మాయలు చేస్తారు...విచారణ అధికారులు మరింత చురుగ్గా, తెలివిగా వ్యవహరించాలన్న సిఎం.



చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిస్తున్న ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

# నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పిస్తాం

## - త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు, చేనేత, జౌళి మంత్రి ఎస్.సవిత

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని ం స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. నేతన్నలకు ఇచ్చిన హామీల అమలునేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు.త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లుచేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. నేతన్నల హర్షంఅనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్దయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రతి పాలసీలో సంస్కరణలు



## - మంత్రి లోకేష్

**విజయవాడ, మార్చి 25,ప్రభా తవార్త ప్రతి నిధి:** ఉద్యోగాల కల్పన కోసం ప్రతి పాలసీలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ప్రతిబంధకంగా మారిన విధానాల్ని సంస్కరిస్తామన్నారు. అంతర్జాతీయంగానూ, దేశంలోనూ ఉన్న అన్ని పెద్ద కంపెనీలనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని సూచించారు. లోకేష్ ఛైర్మన్‌గా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం రెండో సమావేశం ఉండవల్లిలో జరిగింది. ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు వివిధ ఎంఒయుల స్థితిగతులపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటి వరకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ.8,73,220 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5,27,824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్‌ను సమర్థవంతంగా తీర్చిదిద్దాలని, భూ కేటాయింపులు, అనుమతులకు సంబంధించిన అన్ని వివరాలు ఇందులో ఉంచాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింతగా విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని, ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని చెప్పారు. ఎంఎస్ఎంఇ రంగంలో పెద్దయెత్తున ఉపాధి, ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్‌ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించాలని చెప్పారు. పోర్టుల అభివృద్ధిపైనా దృష్టి కేంద్రీకరించాలని, టూరిజం రంగంలో పెట్టుబడులు ఆకర్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మైనింగ్ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంపైనా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో పరిశ్రమలు, ఇంధన, మున్సిపల్ పట్టణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ, గనులశాఖ మంత్రులు టిజి భరత్, గొట్టిపాటి రవికుమార్, పి నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజరుజైన్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, ఐటిశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట కోల్డ్ స్టోరేజ్‌లో అగ్నిప్రమాదం

## రూ.20 కోట్లకు పైబడి ఆస్తినష్టం - ఆందోళన చెందుతున్న మిర్చి రైతులు



అగ్ని కీలకల్లో దగ్ధమవుతున్న మిర్చి గౌడోన్.

**జగ్గయ్యపేట, మార్చి 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులో గల తొర్రగుంటపాలెం వద్ద సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్‌లో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. విద్యుద్ఘాతం కారణంగా ప్రమాదం జరిగినట్లు కోల్డ్ స్టోరేజ్ ప్రతినిధులు చెపుతుండగా అసలు ప్రమాదం ఎలా సంభవించిందనేది అధికారులు ఇంకా నిర్ధారించలేదు. అర్ధరాత్రి కోల్డ్ స్టోరేజ్‌లోని మిరపకాయల టిక్కీలు తగలబడిపోతుండగా వాటి కోరు చుట్టుప్రక్కలకు వ్యాపించటంతో సమీప నివాశిత ప్రాంతవాసులు ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు. ఎక్కడ ఏమి జరిగిందనేది అర్థంకాక ఇళ్ళ నుండి బయటకు వచ్చారు. తుదకు కోల్డ్ స్టోరేజ్ తగలబడి పోతున్న సమాచారం తెలుసుకుని ఎం ఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు ఫైర్ అధికారులకు సమాచారం చేరవేశారు. ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రమాద స్థలికి చేరుకుని విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట ఫైర్ ఇంజన్లు రప్పించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే మంటలు అదుపులోకి రాకపోవటంతో సోమవారం మధ్యాహ్నం ఏపి ఫైర్ డిజి మాదిరెడ్డి ప్రతాప్ సంఘటన స్థలానికి వచ్చారు. కంచికచర్ల ప్రాంతంలోని సెంటిని కంపెనీ నుండి లిక్విడ్ కార్బన్‌డైయాక్సైడ్ ట్యాంకర్‌ను రప్పించి మంటలు చల్లార్చే ప్రయత్నం చేశారు. సోమవారం రాత్రి పొద్దుపోయేవరకు మంటలు అదుపులోకి రాలేదు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె మంగమ్మ సంఘటన స్థలానికి స్థానిక వ్యవసాయశాఖ అధికారులతో వచ్చి కోల్డ్ స్టోరేజ్ యాజమాన్య కార్యాలయంలోని రికార్డులు సేకరించారు. అయితే స్టాక్ రిజిస్టర్ మాత్రం తమకు అందలేదన్నారు. స్టోరేజ్ యాజమాన్య ప్రతినిధులు ఆర్ శ్రీనివాసరావు, వై రాఘవ ఇరువురు తమ వద్దకు రాలేదని, శ్రీనివాసరావు సోదరుడు విశ్వం వచ్చి కార్యాలయ తాళాలు తెరిచారని ఆమె వివరించారు. కాగా 2028 వరకు ఈ స్టోరేజ్‌కి లైసెన్సు ఉన్నదని గత ఫిబ్రవరి నెల వరకు 13,960 టిక్కీల మిర్చి వివరాలు ఉన్నాయన్నారు. అయితే గత ఈనెలలో ఎంతమంది రైతులు మిర్చి నిల్వచేశారనే సమాచారం లేదన్నారు. ఇంకా 22 వేల టిక్కీలు నిల్వచేసివున్నట్లు చెప్తున్నా వాటి ఆధారాలు లేవన్నారు. దీంతో ఇక్కడ మిర్చి నిల్వచేసిన రైతులు తమ వద్ద గల ఆధారాలతో పేర్లు నమోదుచేసుకునే ప్రక్రియను నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది చేపట్టారు. రైతులకు నష్టపరిహారం అందించేలా కృషిచేస్తానని ఎంఎల్ఏ రాజగోపాల్ విలేకరులకు తెలిపారు. కాగా మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టిడిపి యువనేత శ్రీరాం ధనుంజయ, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వట్టెం మనోహర్ పార్టీ శ్రేణులు, సిపిఎం, సిపిఐ నాయకులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి రైతులకు న్యాయం చెయ్యాలని అధికారులను కోరారు. నందిగామ, జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు ప్రమాద స్థలిలో బందోబస్తు కొనసాగిస్తున్నారు.

# దుర్గమ్మ చైత్రమాస బ్రహ్మోత్సవాలు



**ఇంద్రకీలాద్రి, మార్చి 25, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి ఆలయంలో చైత్రమాస బ్రహ్మోత్సవాలు ఏప్రిల 8 నుండి 13 వరకు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామి అమ్మవార్లు పలు రకాల వాహనాలపై నగరోత్సవంలో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారన్నారు. 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం, 9వ తేదీ నుండి 13 తేదీ వరకు ఉదయం 8 గంటలకు మూల మంత్ర హవనములు, సాయంత్రం 5 గంటలకు ఔపోసన, బలిహరణ, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, 11వ తేదీ రాత్రి 7 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్ద రాయబారం, ఎదుర్కొలు లను ప్రముక కవి పండితులతో కళ్యాణ వైశిష్ట వివరణ, 12 ఉదయం 10 గంటలకు సదస్యము, వేదస్వస్తి, వేదాశీస్సులు, 13 ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ధాన్యకోటోత్సవము, వసంతోత్సవము, అవభృథ స్నానము (కృష్ణానది దుర్గాఘాట్‌నందు) బ్రహ్మోత్సవాల సమాప్తి, 14 సాయంత్రం 4.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ద్వాదశ ప్రదోనలు, పవళింపు సేవలు, 15, 16 తేదీల్లో రాత్రి 9 గంటలకు పవళింపు సేవ (ఏకాంత సేవ) జరుగుతాయన్నారు. ఏప్రిల్ 8న సాయంత్రం 5 గంటలకు వెండిపల్లకీ, 9వ తేదీ వెండి రథోత్సవము, 10వ తేదీ రావణ వాహన సేవ, 11వ తేదీ నంది వాహన సేవ, 12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయన్నారు.

# శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీల మంజూరు

## వచ్చే యేడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం
## సర్కారుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజీ రాబోతున్నాయి. కరీంనగర్‌లో కొనసాగుతున్న శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజీని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా లా కాలేజీని మంజూరు చేస్తూ జీవో నంబర్ 18ని, కొత్త ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేస్తూ జీవో నంబర్ 19ని జారీ చేశారు. బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితంగా హుస్నాబాద్‌కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి మంజూరు చేస్తూ జీవో నెంబర్ 19 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజి మంజూరు చేయడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శాతవాహన యూనివర్సిటీకి లా కాలేజి మంజూరు చేస్తూ జీవో నెం 18 జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘ నిరీక్షణ తరువాత శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్, లా కాలేజి మంజూరు కావడం పట్ల హుస్నాబాద్, కరీంనగర్ ప్రజలు విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెద్దపల్లి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు శాతవాహన యూనివర్సిటీకి హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజి, లా కాలేజి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం 2025-2026 విద్యా సంవత్సరం నుండి హుస్నాబాద్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ స్థాపనకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. బిటెక్(సిఎస్ఇ), ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్,(ఐటి), (ఈసిఈ) ప్రతి ప్రోగ్రామ్‌లో 60మంది విద్యార్థులకు అడ్మిషన్లను ఇవ్వనున్నారు. హుస్నాబాద్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శాతవాహన వర్సిటీ నిర్మాణానికి రూ.44.12 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యా లయం 2025-2026 విద్యా సంవత్సరం నుండి కాలేజ్ ఆఫ్ లా ఏర్పాటుకి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో సంవత్సరం 60 సీట్ల చొప్పున 120 సీట్లలో అడ్మిషన్లు తీసుకోనున్నారు. శాతవాహన యూనివర్సిటీలో లా కాలేజికి రూ. 22.96 కోట్లు మంజూరు చేశారు.

# కొకైన్‌తో పట్టుబడిన నైజీరియన్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాత వార్త:** స్టూడెంట్ వీసాతో భారత్‌కు వచ్చి వీసా గడువు ముగిసిన తరు వాత అక్రమంగా భారత్‌లో వుం టూ డ్రగ్స్ దందాలు సాగిస్తున్న ఓ నైజీరియన్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీ సులు అరెస్టు చేశారు. ఈ సం దర్భంగా ఇతని వద్ద నుంచి ఏడు గ్రాముల కొకైన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర మంగళవారం మీడియాకు వెల్లడిం చారు. నైజీరియాలోని ఎనుగు ప్రాంతానికి చెందిన గ్వుచుక్వు గాడ్విన్ ఇఫెనిల్ ఊరఫ్ గాడ్విన్ (34) 2015లో స్టూడెంట్ వీసాపై భారత్‌కు వచ్చి ఎపిలోని కాకినాడలో ఫార్మసీ కాలేజిలో చేరాడు. ఇతని వీసా గడువు 2016లో ముగియగా దానిని పొడిగించుకోకు ండా భారత్‌లో అక్రమంగా వుంటూ తన దేశానికే చెందిన డ్రగ్స్ స్మగ్లర్లతో దోస్తీ చేసి, వారితో కలిసి మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ చేయసాగాడు. 2022లో ధూల్‌పేట్‌లో అ బ్కారీ పోలీసు ఇతన్ని కొకైన్‌తో పట్టుకోగా ఆ కేసులో అరెస్టయి బెయిలుపై విడుదలైన గాడ్విన్ తన మకాంను ముంబాయిలోని కాగర్‌కు మార్చాడు. అక్కడి నుంచి దేశ వ్యాప్తంగా పలు నగరాలలో తనకున్న పరిచయాలతో కొకైన్ సహా ఇతర మాదకద్రవ్యాలను అమ్మసాగాడు. కాగా ఇతని గురించి సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి నిఘా వుంచగా కాచిగూడ వద్ద పట్టుబడ్డాడు. ముంబాయి నుంచి ఏడు గ్రాముల కొకైన్‌ను కాచిగూడలో తనకు తెలిసిన వ్యక్తికి ఇచ్చేందుకు వచ్చిన గాడ్విన్ దొరికిపో యాడు. నిందితుడి వద్ద నుంచి కొకైన్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితు డిని తదుపరి విచారణ నిమి త్తం కాచిగూడ పోలీసులకు అప్పగించారు.




కొకైన్‌తో పట్టుబడిన నైజీరియన్

# బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ బిజెపి మహిళా మోర్చా మంగళవారం నాడు చే బట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. ఓవైపు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో బిజెపి మహిళా మోర్చా నాయ కులు పెద్ద సంఖ్యలో ఒక్కసారిగా గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వైపు దూసుకు వచ్చారు. అయితే బిజెపి మహిళా మోర్చా నిర్వహించిన అసెంబ్లీ ముట్టడిపై పోలీసులకు ముందుగానే సమాచా రం వుండడంతో శాసనసభ వద్ద మహిళా పోలీసు సిబ్బందితో అదనపు బలగాలను మోహరించారు. అయితే పోలీసు బందోబస్తును దాటుకుని బిజెపి మహిళా మోర్చాకార్యకర్తలు అసెంబ్లీ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు బలవంతంగా అడ్డుకుని సైఫాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ము ట్టడికి నాయకత్వం వహించిన అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని దుయ్యబట్టారు. బడ్జెట్‌లో మహిళలకు పూర్తిగా అన్యాయం చేసిందని, ఎలాంటి కేటాయింపులు చేయలేదని ఆమె ఆరోపించారు. మహిళలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారో...? రేవంత్ రెడ్డి సర్కారు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. దీంతో పాటు తులం బంగారం, నెలకు 2500 రూపాయల నగదు బదలాయింపు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు . ఓవైపు రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా వాటిని ప్రభుత్వం అరికట్టలేక పోతోందని ఆమె ధ్వజమెత్తారు. బడ్జెట్‌లో వెంటనే మహిళలకు తగిన కే టాయింపులు చేయాలని, దీంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ఆమె కోరారు.

# సంగీత విద్వాంసుడు ఉషాకాంత్ ఇకలేరు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ప్రముఖ గాయ కుడు, సంగీత దర్శకుడు, గీత రచయిత ఉషాకాంత్ మంగళవారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. సాంస్కృతిక రంగంలో ఆయన స్థానం ఎంతో విశిష్టమైనది. బహు ముఖ ప్రజ్ఞాశాలి. సంగీతంలోని అనేక విభాగాల్లో తన ప్రతిభను చాటుకు న్నారు. బుధవారం జూబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు వివరించారు. ఉషాకాంత్ అద్భుతమైన కచేరీలలో సంగీత బ్యాలెట్లు శ్రీ దత్త గాథ, కల్యాణ రామం, గీత గోవిందం, ఆండాళ్ కళ్యాణం, మరియు సప్తచల సంకీర్తనలు ఉన్నాయి. టీటీడీ ప్రాజెక్టు పలికేది భాగవతమాత కలదు, చిలక పలుకులు (తెలుగు నర్సరీ రైమ్స్) ఎన్నో ప్రశంసలు పొందిన మ్యూజికల్ ఆల్బమ్ ఇది. ఆయన ఎన్నో ప్రతి ష్టాత్మక అవార్డులు అందుకున్నారు. వాటిలో ఘంటసాల అవార్డు (2003), శివ గంగ (మ్యూజికల్ బ్యాలెట్), చలోఢిల్లీ (పిల్లల చిత్రం) కోసం జాతీయ అవార్డులు ఉన్నాయి. ఉషాకాంత్‌కు కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ (అపోలో హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్) గాయకుడు సంగీతకర్త కూడా. కోడలు ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సుశీల, నృత్యకారిణి, అల్లుడు సుందర్ లక్ష్మణ్, మహతి మ్యూజిక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్, కూతురు రాధికా లక్ష్మణ్, గాయని, మనవరాలు రోహిణి, ఐటీ కన్సల్టెంట్, నర్తకి, గాయని, మనవడు శ్రీనిగమ్, వైద్యుడు, గాయకుడు.

# ఛత్రపతి శివాజీ, శంభాజీలపై అనుచిత వ్యాఖ్యలు

## మహారాష్ట్ర జర్నలిస్టు ప్రశాంత్ కోరట్కర్ హైదరాబాద్‌లో అరెస్టు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ, ఆయన తనయుడు శంభాజీలపై అనుచిత వ్యాఖ్యలు చేయ డంతో పాటు నాగ్‌పూర్‌కు చెందిన చరిత్రకారుడు ఇంద్రజిత్ సావంత్‌ను బెదరించిన కేసులో నిందితుడుగా వున్న మహారాష్ట్రకు చెందిన జర్నలిస్టు ప్రశాంత్ కోరట్కర్‌ను హైదరాబాద్‌లో ఇక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఐదు రోజులుగా కోరట్కర్ కోసం కొల్హాపూర్ పోలీ సులు గాలిస్తుండగా అతను హైద రాబాద్‌లో వున్న విషయం తెలుసుకుని నగర పోలీ సులకు సమాచారం అందించారు.

# మొత్తానికి సాధించారు.. అసెంబ్లీ లాబీల్లో వివేక్‌తో మల్లారెడ్డి ఆసక్తికర చర్చ

*__ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:__ తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో ఆసక్తికర చర్చ సాగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య సరదా సంభాషణ కొనసాగింది.*

*మల్లారెడ్డి: నమస్తే మంత్రిగారు*
*వివేక్: థాంక్స్ మల్లన్న*
*మల్లారెడ్డి: వివేక్.. మొత్తానికి సాధించారు. సిఎం, డిప్యూటీ సిఎం కంటే ముందే ఢిల్లీ వెళ్లి వచ్చారు.*
*వివేక్: లేదు. నేను వేరే పనిమీద వెళ్లాను.*
*మల్లారెడ్డి: రాష్ట్రంలో వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హడావుడి మాత్రమే నడుస్తోంది.*
*వివేక్: బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్, మల్లారెడ్డి కుటుంబాలది నడిచింది కదా (నవ్వుతూ).*
*మల్లారెడ్డి: మేము అధికారం కోల్పోయాం, ఇప్పుడు మాదేం నడవడంలేదు.*

# ఇజ్రాయిల్ హత్య, ఎంఎంటిఎస్‌లో అత్యాచారయత్నాన్ని ఖండిస్తున్నాం

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంతోపాటు, రాష్ట్రంలో దారుణాలు, హత్యలు కొనసాగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాదు నడిబొడ్డున దస్తగిరి అనే కామాంధుడు అత్యాచారానికి పాల్పడుతున్న నేపథ్యంలో, బాధిత కుటుంబాన్ని కాపాడే ప్రయత్నం చేసిన ఇజ్రాయిల్ అనే న్యాయవాది పట్టపగలే అతి దారుణంగా హత్యకు గురయ్యారని అన్నారు. ఎంఎంటిఎస్ రైలులో ఒంటరిగా ప్రయాణిస్తున్న యువ తిపై మహేష్ అనే మరో కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడుతుంటే కదిలే రైలు నుండి దూకి తన మాన, ప్రాణాలను కాపాడుకుని తీవ్ర గాయాలతో హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నదని.. ఇలాంటి ఘటనలను రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఘటనల్లోని నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. వరుసగా జరుగుతున్న ఘటనలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం తీవ్రంగా విఫలమైందని.. హోం మంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నప్పటికీ, ఇలాంటి హత్యలు, ఆరాచకాలు, కామాంధుల దౌర్జన్యాలను అరికట్టడంలో పోలీస్ యంత్రాంగం తీవ్రంగా విఫలమవుతుందని.

# మహిళలంటే ఎనలేని గౌరవం



**మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటా: స్పీకర్ ప్రసాద్‌కుమార్**

**సబ్జెక్టు నుంచి డీవియేట్ కాకపోయినా అవమానించారు: సునీతాలక్ష్మారెడ్డి**

**మిస్‌కమ్యూనికేషన్ జరిగింది.. మిమ్మల్ని కాదు : మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** 'మహిళలంటే తనకు ఎనలేని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీ మణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు జరువైపు నుంచి రన్నింగ్ కామెంట్ వస్తున్నది. దీంతో వారు మాట్లాడేది నాకే వినబడి అలా అనలేదు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా'నని స్పీకర్ ప్రసాద్‌కుమార్ వివరణ వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీ మొదలు కాగానే బిఆర్ఎస్ సభ్యులు నిలుచొని నిరసన వ్యక్తం చేయసాగారు. దీనితో సునీతా లక్ష్మారెడ్డికి మాట్లాడాలని అవకాశం ఇచ్చారు. "స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నర్సాపూర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా అనడం బాధాకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసన సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుందని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదనతో అన్నారు. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించాను రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు. తాను మాట్లాడుతుండగా నాకే వినబుద్ధి అవడంలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధాకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ నేను ఏనాడు నా పరిధిదాటలేదు క్రమశిక్షణతో ఒకరితో వేలు పెట్టి చూపించుకునేలా ప్రవర్తించలేదని ఆమెగద్గద స్వరంతో అన్నారు. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అనవసర పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతాను వారిని క్రమశిక్షణగా ఉండేలా బోధిస్తాను అని ఆమె అన్నారు. ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయి. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలిగించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. నేను ఎప్పుడూ కూడా ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. తాను తప్పేంచుకున్నట్లయితే చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారు, అయినప్పటికీ నిలుచుని మౌనంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలను మంచిదిద్దాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఈ అంశంపై ప్రశాంతరెడ్డి ప్రసంగిస్తున్నప్పుడు మాట్లాడుతూ సోమవారం రాత్రి జరిగిన సంఘటన రన్నింగ్ కామెంటరీ, అరుపులు ఉండటంతో స్పీకర్ దీనిపై స్పందిస్తే ఒక సభ్యురాలు తనను అన్నట్లు పొరపడ్డారని సభలో అందరు హూందాగా ఉండాలని కోరారు.

# మంత్రి లోకేష్ ప్రతిపాదనను మంజూరు చేయించిన పెమ్మసాని

**మంగళగిరి, మార్చి25,ప్రభాతవార్త:** దేశంలో నా గుంటూరు పార్లమెంటును నెంబర్ వన్ గా మారుస్తా." అని చెప్పిన పెమ్మసాని మాట అక్షర సత్యంగా నిలుస్తోంది. ఒక్కోనెల ఒక్కో నూతన ఆర్ఓబి తో, రహదారులతో పెమ్మసాని గుంటూరు పార్లమెంటులో నిధుల వర్షం కురిపిస్తున్నారు. 9 నెలల కాలంలో వరుసగా ఐదో ఆర్వోబీని మంజూరు చేయించిన పెమ్మసాని గుంటూరు పాలిట అపర భగీరథునిగా కీర్తి గడిస్తున్నారు. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనలను కేంద్ర స్థాయిలో పెమ్మసాని పరుగులు పెట్టిస్తున్నారు. ఫలితంగా రైల్వే లెవెల్ క్రాసింగ్ నెంబర్ 14 ను రూ.129.18 కోట్ల నిధులతో నాలుగు వరుసల ఆర్ఓబి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రపంచ స్థాయి రాజధాని రూపుదిద్దుకోనున్న క్రమంలో ఈ ఆర్ఓబి ప్రాధాన్యత సంతరించుకోనుంది. అధికారంలోకి వచ్చింది మొదలు పార్లమెంట్, రాష్ట్ర అభివృద్ధిపై అటు మంత్రి నారా లోకేష్, ఇటు పెమ్మసాని పట్టువదలని



విక్రమార్కుల్లా పనిచేస్తున్నారు. కేంద్రం నుంచి సాధ్యమైనంత స్థాయిలో నిధుల సమీకరణ ను చేపడుతూ, అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు ప్రణాళికలు రచిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే నంబూరు మంగళగిరి ఎల్. సి (రైల్వే లెవెల్ క్రాసింగ్) నెంబర్ 14 వద్ద ఆర్ఓబి మంజూరుకు ఇరువురు నాయకులు సంయుక్తంగా కలిసి కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అధికారులను పరుగులు పెట్టించారు. అలాగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కూడా తమ సమస్యలను వివరిస్తూ ఆ ఆర్ఓబి కోసం అనేక సార్లు పెమ్మసాని వివరించారు. దీంతో పెమ్మసాని చేసిన ప్రయత్నానికి గాను స్పందించిన కేంద్ర రైల్వే శాఖ మంగళగిరి నిడమర్రు గ్రామాల మధ్య సుమారు ఒక కిలోమీటర్ పొడవు నిర్మాణ అంచనాతో, రూ 129.18 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు వరుసల ఆర్ఓబిని మంజూరు చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాల మేర గత ఏడాది ఆగస్టులో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవికి పెమ్మసాని లేఖ రాశారు. అనంతరం అశ్విని వైష్ణవ్ తో పాటు సహాయ మంత్రి సోమన్నతో పలుమార్లు చర్చలు, సంప్రదింపులు జరిపిన పెమ్మసాని ఎట్టకేలకు ఆ ఆర్ఓబిని మంజూరు చేయించుకోవడంలో సఫలీకృతులయ్యారు. గుంటూరు విజయవాడ జాతీయ రహదారి నుంచి అమరావతి సచివాలయానికి చేరుకునేందుకు ప్రస్తుతం తుళ్లూరు మంగళగిరి రహదారి, కృష్ణానది కరకట్ట రోడ్డు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. తాజాగా మంజూరైన ఈఆర్ఓబి ఆయా ప్రాంతాలకు ప్రధాన రహదారి, రవాణా మార్గంగా అందుబాటులోకి రానుంది. ఈ మార్గం గుండా పెదపరిమి, నీరుకొండ, నిడమర్రు, తాడికొండ గ్రామాలతో పాటు ఎస్.ఆర్.ఎం, విట్ యూనివర్సిటీలకు ప్రయాణించే వేలాదిమంది ప్రజలు, విద్యార్థుల రాకపోకలకు కూడా సులభతరం కానుంది. ఈ సందర్భంగా ఆర్ఓబి మంజూరుకు సహకరించిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవి, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు పెమ్మసాని తన మనస్ఫూర్తి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఒయులో ఆంక్షలపై బిఆర్ఎస్ వాయిదా తీర్మానం

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బిఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇవ్వగా.. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించేలా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల ప్రాథమిక ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు నిరసనలపై ఆంక్షలు విధించడంపై శాసన సభలో చర్చించాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారకరామారావు ప్రతిపాదించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, కాలేరు వెంకటేశ్వర్లు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, విజయుడు సంతకం చేసిన వాయిదా తీర్మాణం అభ్యర్థనను తెలంగాణ శాసనసభ కార్యదర్శికి ఇచ్చారు. శాసన సభలో సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలపై వాయిదా తీర్మానం ఏజెన్సీల ద్వారా కాకుండా కార్పొరేషన్ల ద్వారా వేతనాలు చెల్లించాలని వాయిదా తీర్మానం ఇచ్చారు. యేటా ఇంక్రిమెంట్లు, ఉద్యోగ నోటిఫికేషన్‌లో వెయిటేజ్ ఇవ్వాలని పదవీ విరమణ పొందిన సిబ్బందికి రూ.10 లక్షల పరిహారం ఇచ్చి పదవీ విరమణ తర్వాత కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని వాయిదా తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు, మాజీ సర్పంచల బిల్లుల, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై శాసనసభ బిజెపి పక్షనేత వాయిదా తీర్మానం ఇచ్చారు.

## దొంగే, దొంగ..! దొంగ..! అని అరిస్తే

# తగు రీతిలో సమాధానమిస్తా

**ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త :** 'దొంగే దొంగ..! దొంగ..! అని అరిస్తే ఐ విల్ గివ్ ఫిట్టింగ్ రిప్లే(సరైన సమాధానం నేను ఇస్తా) అంటూ ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశాంతరెడ్డిని హెచ్చరించారు. శాసనసభలో ఎక్సైజ్ ఆదాయం విషయంలో చర్చ సందర్భంగా మాట్లాడుతూ 2014లో తెలం గాణలో తొమ్మిదివేల కోట్ల రూపాయలు అబ్కారీ ఆదాయం ఉండేదని దానిని 43వేలవరకు పెంచింది తొమ్మిదన్నరేళ్ల బిఆర్ఎస్ పాలన కాదా అని జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తొమ్మిదేళ్లలో 25వేల కోట్లకు ఎక్సైజ్ ఆదాయం 400 శాతం పెరిగిందని ఆయన




తెలిపారు. యేటా 40శాతం ఆదాయం పెంచారని దుయ్యబట్టారు. టాక్స్ రేట్లు పెంచి ఆదాయం పెంచారని జూపల్లి గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అక్రమ దందాను ఫామ్‌హౌజ్‌లో నాన్‌డ్యూటీ మందును నియంత్రించడం ద్వారా సిసికెమెరాలతోనిఘా పెంచడంద్వారా వాటిని అరికడుతామని తెలిపారు. లీకేజి తగ్గించి ఆదాయం పెంచుతామని శ్రీధర్‌బాబు చెప్పడంతో ప్రశాంతరెడ్డి వెంటనే లేచి" మా శ్రీధర్‌బాబు చిలుకపలుకులు పలుకుతుండు కానీ ముందుగా బెల్ట్‌షాపులు బంద్‌చేసి మీ టార్గెట్ 50వేలకు పెట్టుకోండని అన్నారు. టూరిజం కేవలం మహబూబ్‌నగర్, ములుగు జిల్లాలకు మాత్రమే పరిమితం చేయవద్దని ప్రశాంత్‌రెడ్డి కోరారు. బ్రాహ్మణ పరిషత్‌ను బలోపేతం చేయాలని సూచించారు. బ్రాహ్మణులు విదేశి విద్యకోసం ఫీజులు రాక అల్లలాడుతున్నారని వారిని ఆదుకోవాలని సూచించారు.

# మాధవి హత్య కేసు దర్యాప్తులో పురోగతి

**పోలీసులకందిన డిఎన్ఏ రిపోర్ట్**

**హతురాలి డిఎన్ఎ తల్లి, పిల్లల డిఎన్ఎతో సరిపోలినట్లు నిర్ధారణ**



**హైదరాబాద్ (సరూర్ నగర్), మార్చి 25, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య మాధవి దారుణ హత్య కేసులో కీలకమైన పురోగతి లభించింది. నేర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా మృతదేహమే నామరూపాల్లేకుండా అయిన మాధవి హత్యోదంతంలో ముఖ్యమైన డిఎన్ఎ రిపోర్ట్ పోలీసుల చెంతకు చేరింది. హత్య జరిగిందనడానికి బలమైన సాక్ష్యంగా ఉపకరించే ఈ డిఎన్ఏ రిపోర్ట్ నేర రుజువులో కీలకంగా మారనుంది. హత్య జరిగిన ఇంట్లో పోలీసులకు లభ్యమైన టిష్యూస్‌ను దర్యాప్తు చేస్తున్న పోలీసులు డిఎన్ఎ పరీక్షలకు పంపగా హత్యకు గురైన మాధవి డిఎన్ఎ ఆమె తల్లి, పిల్లల డిఎన్ఎతో సరిపోయినట్లు రిపోర్ట్‌లో వెల్లడైంది. దీంతో హంతకుడైన ఆమె భర్త గురుమూర్తి చేసిన దారుణానికి ఈ రిపోర్ట్ ఉపకరించనుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి గత జనవరి నెలలో తన భార్య మాధవిని హత్య చేసి ఆ తర్వాత శరీరాన్ని ముక్కలు ముక్కలు చేసి ఎలక్ట్రిక్ హీటర్‌తో బకెట్‌లో ఉడికించి మాంసం ముద్దలతో పాటు ఎముకలను పొడి చేసి స్థానిక చెరువులో పారేసిన సంగతి కలకలం సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. నేరాన్ని నిందితుడు అంగీకరించినా తగినన్ని సాక్ష్యాలను, ఆధారాలను సేకరించడం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. హత్యకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు దొరకకుండా గురుమూర్తి చేసిన పని అందరినీ విస్తుబోయేలా చేసింది. అయితే ఇంట్లో సేకరించిన టిష్యూస్‌ను డిఎన్ఎ పరీక్షలకు ల్యాబ్‌కు పంపిన పోలీసులకు నేరం రుజువుకు సంబంధించి కీలకమైన ఆధారం లభ్యమైంది. రిపోర్టులో డిఎన్ఎ మాధవి తల్లి, పిల్లల డిఎన్ఎతో మ్యాచ్ కావడం పోలీసులకు ఊరటనిచ్చింది. ఈ బలమైన సాక్ష్యంగా కేసు పురోగతిలో కీలకం కానుంది. మొత్తం మీద హంతకుడైన గురుమూర్తికి కఠిన శిక్ష పడేటట్లు పోలీసు అధికారులు సీరియస్‌గా ఈ కేసును దర్యాప్తు చేయిస్తున్నట్లు తెలిసింది.

# పద్దుపై చర్చలో ఏం కావాలి.. ఏం చేయాలో అడగాలి..

**ప్రశాంత్‌రెడ్డి తీరుపై డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క అభ్యంతరం**

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** అసెంబ్లీలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ డిమాండ్ పద్దు చర్చలో ఏం కావాలి, ఏం చేయాలి అడగాలేకానీ పదేళ్ల ఆర్ అండ్ బిలో ఏంచేశారనే అంశం వాడుకొంటే ఎట్లా? ప్రశాంత్‌రెడ్డి శాసనసభ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు కూడా అని అభ్యం తరం తెలిపారు. డిమాండ్ మీద మాట్లాడండి, పాతది జనరల్ డిస్కషన్‌లో మాట్లాడుకోవచ్చని కోరారు. ప్రశాంతరెడ్డి తిరిగి మాట్లాడుతూ డిప్యూటీ సిఎం ప్రశ్నోత్తరాల సమయంలో లేరు స్పీకర్ పద్దుల సమయంలో మాట్లాడలని అన్నారు. బడ్జెట్



సమయంలో దేవరకొండ సభ్యులు బాలునాయక్ ఓ మాట అన్నారని ప్రశాంతరెడ్డి గుర్తుచేసుకొని ఆయన నియోజకవర్గంలో అభివృద్ధిచేసిన కొత్తరోడ్లు డబుల్ రోడ్లను వాటి నిడివి సహా తెలిపారు.

శ్రీదర్‌బాబు లేచి రోడ్లు ఎప్పుడైనవో అన్ని వివరించాలని మేం ఉన్నప్పుడు కూడా రోడ్లు విస్తరణ జరిగిందని తెలిపారు. ట్రిబుల్‌ఆర్ నేషనల్ హైవేకు నెంబరే రాలేదని భూసేకరణకు అడ్డుగా మారిందని ప్రశాంతరెడ్డి తెలపారు. ట్రిబుల్ ఆర్ సృష్టికర్త అంకురార్పణచేసిందే కెసిఆర్ ప్రతిపాదన చేసిందే కెసిఆర్ అని ఆయన సభకు వివరణ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా కెసిఆర్ వెంట ఢిల్లీకి వెళ్ళారని గతం గుర్తుచేశారు. భూసేకరణ కోసం 80శాతం త్రిడి నోటిఫికేషన్ వేశామని అన్నారు. నేషనల్ హైవే నెంబర్ రాకపోవడంతో భూసేకరణ చేయడానికి ప్రతిబంధకమైంది అందువల్ల టెండర్ ప్రక్రియకూడా పూర్తికాలేదని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. భూసేకరణ కాదు, పర్యావరణ అనుమతులు లేవు ఎలా పనులు మొదలవుతాయి. దక్షిణ ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చుతున్నారు. దీనితో ప్రజల మీద 15వేల కోట్ల భారం పడబోతున్నదని ప్రశాంత్‌రెడ్డి హెచ్చరిచారు. హామ్ రోడ్లపై కూడా స్పష్టతలేదని ఆయన వివరించారు.

# గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజియం



**బ్రోచర్‌ను ఆవిష్కరించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**


**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో గిరిజనుల గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియ జేయడానికి మరింత అవకాశం ఏర్పడిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం శాసనసభ ఆవరణలో ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లా డుతూ ఈ మ్యూ జియం గిరిజన సంప్ర దాయాలను, వేష భాష లను, జీవన విధానాన్ని, హస్తకళలను, ప్రజా గీతాలను, ఆచార వ్యవహారాలను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మ్యూజియంను ప్రారంభిస్తామని వెల్లడించారు. భద్రాచలం రామాలయం ఒక పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. దేశం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుం టున్నారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి తెలిపారు. గిరిజన సం స్కృతి పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, 'గిరిజనుల జీవన విధానం, వారి సంప్రదాయాలు క్రమంగా మాయమ వుతున్నాయని, మన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ఇలాంటి మ్యూజియం ఎంతో అవసరం' అని మంత్రి అన్నారు. గిరిజన కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటేందుకు, వారి చేతిపనులకు విస్తృత మార్కెట్‌ను అందించేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుందన్నారు. భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇది ఒక కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.

# ప్రాథమిక స్థాయి నుంచి వర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయండి

**కల్లు రంగాన్ని గీత పరిశ్రమగా గుర్తించండి**

**టూరిజంతో ఉపాధి అవకాశాలు మెరుగు**

**సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** 'శ్రీధర్‌బాబు చదువుకున్నోడు స్మార్టుగా ఉంటారు విద్యారంగం విషయం ఆయనకు చెబితే ఏదైనా సంస్కరణలకు ఉప యోగ పడుతుంది' అంటూ సిపిఐ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అనడంతో సభలో నవ్వులు విరిసాయి. మంగళ వారం ప్యానల్ స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి తనను ఉద్దేశించి మాట్లాడాలని కూనంనేని సాంబశివరావును కోరారు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయడానికి టిచర్స్‌నుంచి మొదలు కొని ప్రొఫేసర్‌లవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని సిపిఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. మెడికల్ కాలేజీలు ఓపెన్ చేశారు కానీ ఎక్కడ బోదనా సిబ్బందిని నియామకం చేయలేదని ఆవేదన చెందారు. ఇంజనీరింగ్ విద్యకూడా సరిగాలేదని ఆవేదనచెందారు. ఫిన్‌లాండ్ డెన్మార్క్ దేశాలలో విద్యను బలోపేతం చేసినట్లు మనం చేయాలని సూచించారు. విద్యారంగం నుంచి వచ్చినవారిని విసిలుగా నియమించాలని ఐఎఎస్‌లను విసిలుగా నియామకం చేయడం తగదని అన్నారు. బెల్ట్‌షాపులు పూర్తిగా ఎత్తివేయాలని కల్లురంగంను పరిశ్రమగా గుర్తించాలని సూచించారు. పన్నుల ఎగవేత జరగకుండా చూడాలని సూచించారు. తెలంగాణలో కళాకారులకు పింఛను చెల్లించాలని సూచించారు. భద్రాచలం నుంచి కొత్తగూడెం వరకు పర్యాటక రంగంగా అభివృద్ధిచేయడానికి అవకాశం ఉందని ఆయన సూచించారు. కాంట్రాక్టు కార్మికులను ఔట్‌సోరింగ్ ఉద్యోగులను విద్యాశాఖ, ఎండోమెంట్ టూరిజంశాఖలోఉన్నవారి సర్వీసు క్రబద్ధీకరణ చేయాలని కోరారు. విద్యాశాఖలో లెక్చరర్లను ప్రొఫేసర్లను టీచర్లను వివిధ పేర్లతో నియామకాలు చేసి శ్రమదోపిడిచేస్తూ ఉద్యోగభద్రత లేకుండా అనిశ్చితికి గురిచేస్తున్నారని ఆయన ఆవేదనచెందారు. రిటైర్డు అయ్యి కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఒక ఉద్యోగం ఇవ్వడంతో పాటు వారికి పదిలక్షల పదవివిరణ ఆర్థిక ప్రయోజనం కల్పించాలని ఆయన సూచించారు. కొమటిరెడ్డిహయంలో డబుల్‌రోడ్ల వచ్చాయని గత పదేళ్ళలో రోడ్లు గుంతల మయం ఉండేవని ఆవేదనచెందారు. టూరిజం ఖర్చులేని శాఖ అని ఉపాధిపెంచుతుందని ఆయన తెలిపారు.

# వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే కేసులు, అసెంబ్లీలో నిలదీస్తే సస్పెన్షన్లు

**రెండు లక్షల రుణమాఫీపై చేతులెత్తేసిన సర్కారు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్‌లు చేస్తున్నారని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం మెదక్‌లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా పార్కు దగ్గర ధర్నాలకు అనుమతించడం లేదని, ఆశా వర్కర్లను సొమ్మసిల్లేలా పోలీసులతో కొట్టిస్తున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మీద ప్రభుత్వం చేతులెత్తేసిందని, రుణమాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లు ఎక్కువ అని ఎద్దేవా చేశారు. ఆరు నెలలైనా ఇప్పటికీ అందరికీ మాఫీ కావడం లేదని,



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

అక్కా చెల్లెళ్లకు దగా, నిరుద్యోగులకు దగా, రైతులకు దగా, ఆసరా పెన్షన్ దారులకు దగా చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో మేం అడుగుతుంటే ప్రతి దాడులు చేస్తున్నారు, సమాధానం ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తివేశారని, రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీ యాలని, రుణమాఫీ మీద వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారని, యాసంగి రైతుబంధును ఊరించి, ఊరించి వేస్తున్నారని అన్నారు. రిటైరైన ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవన్నారు. ఈరోజు 25వ తారీఖు, అంగన్ వాడీలకు జీతాలు పడలేదన్నారు. 1వ తారీఖునే జీతాలిస్తామని చెబుతున్నారని, మాటలే తప్ప చేతలు లేవు అని అన్నారు. డబ్బుల్లేవని అంటున్నారని, 20 వేల కోట్లతో హెచ్ఎండీఏలో టెండర్లు ఎట్లా పిలుస్తున్నారన్నారు. ఫ్యూచర్ సిటీపేరు మీద మా నిరుద్యోగులకు భృతి ఇవ్వమంటే డబ్బుల్లేవని అంటున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రైతాంగం ఎక్కడికక్కడ రైతుబంధు, రుణమాఫీపై సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ వెంట పడుతూనే ఉంటామన్నారు.

# సుదీక్షణ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**-గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్**

**గుంటూరుతూర్పు, మార్చి25, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదం అంటే ఒక కుటుంబానికి నిండు నూరేళ్ల వేదనని, రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. సుదీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన విద్యార్థికి సుదీక్షణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు విలువ చేసే కృత్రిమ కాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులు చిన్నతనం నుంచే అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదం కారణంగా తమ కుటుంబంలో జరిగిన అన్యాయం మరెవరికి కలగకూడదనే సంకల్పంతో సుదీక్షణ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలకు నిస్వార్థ సేవలు అందిస్తున్న సుదీక్షణ్ ఫౌండేషన్ కు ప్రభుత్వ పరంగానూ, స్వయంగానూ ఎల్లవేళలా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుదీక్షణ్ ఫౌండేషన్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, వార్డ్ అధ్యక్షులు బ్రహ్మసాని శ్రీనివాసరావు, రవి మాస్టర్, మల్లెంపుడి శ్రీనివాస్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును విమర్శించే స్థాయి రజనీకి లేదు: యాగంటి

**మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్త:** నిత్యం ప్రజల సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలును విమర్శించే స్థాయి మాజీ మంత్రి విడదల రజనీకి లేదని మాచర్ల పట్టణ తెదేపా సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్య ద్వారా ఉన్నతమైన విద్య అందించడమే కాకుండా దేశవిదేశాల్లో వారికి ఉద్యోగ కల్పనలో ముందు వరుసలో ఎంపీ ఉన్నారన్నారు. ఎన్నో అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు, రౌడీయిజాలు, అక్రమ మైనింగ్‌లు ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో రకాల అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా విడదల రజనీ నిలిచారన్నారు. గుంటూరులో 50 వేలకుపైగా ఓట్లతో చిత్తుగా ఓడిపోయిన స్థాయి రాజకీయ అనుభవం లేదని గల్లా మాధవి చేతిలోనే ఘోర ఓటమి రజనీ చవిచూశారన్నారు. అక్రమ రేషన్‌కు కేరాఫ్ విడుదల రజనీ పత్రికల్లో వచ్చిందన్నారు. ఇకనైనా బుద్ధి తెచ్చుకుని స్థాయిని మించి విమర్శించడం సరికాదని ఆత్మ పరిశీలన చేసుకోమని యాగంటి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తిక్కా కొండలు, బ్రహ్మం, ఆంజనేయులు, బొట్టు కోటేశ్వరరావు, గోలి వెంకటేశ్వర్లు, సదా బూత్ కన్వీనరు వీరు, కృష్ణ, మస్తాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# నాటక రూపకల్పనపై జాతీయ సదస్సు ప్రారంభం

**గుంటూరు, మార్చి25, ప్రభాతవార్త:** ,మార్చి 25,ప్రభాతవార్త : యూజిసి సౌజన్యంతో నాటక రూపకల్పన వివిధ సిద్ధాంతాలు అనే రెండురోజుల జాతీయ సదస్సు మంగళవారం ప్రారంభమైంది. వర్సిటీ ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరరావు, రెక్టార్ ఆచార్య రత్నషీలామణి, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య కె.హనుమంతరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష కుమార్‌లు జ్యోతి వెలిగించి సదస్సు ప్రారంభించారు. ఇన్‌చార్జ్ విసి గంగాధరరావు మాట్లాడుతూ ముఖ్యంగా నాటక విభాగం ఏర్పడి అతి కొద్దికాలం అయినప్పటికీ చాలా చక్కటి కార్యక్రమాలు చేపడుతున్నారని, నాటకప్రదర్శన కపిరాజు సందేశాత్మకంగా సాగిందని, అదేవిధంగా ఈ సెమినార్ ఫెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరగటం ఎంతో సంతోషమన్నారు.

26-03pg10exHMNWJQEBLT.qxd:26-03pg10exHMNWJQEBLT.qxd 01/01/01 9:30 AM Page 1



# ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన స్టార్స్


ఎంఎస్ ధోని


సరేష్ రైనా


అంబటి రాయుడు


హార్దిక్ పాండ్యా


రోహిత్ శర్మ


రవీంద్ర జడేజా


బ్రావో


పోలార్డ్

## ఫస్ట్ ప్లేస్‌లో ఎంఎస్ ధోనీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2008లో ప్రారంభమైనప్పటి నుంచి అనేక మంది ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శనను చూపించారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ జరిగిన ఐపిఎల్ టోర్నీలో అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లు ఉన్నారు. ఆ ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ (ఎమ్ఎస్ ధోనీ) అగ్రస్థానంలో ఉన్నాడు. 2024 సీజన్ వరకు ధోనీ 11 ఐపీఎల్ ఫైనల్స్‌లో పాలొ్గన్నాడు. అతని తర్వాత ఇతర ప్రముఖ ఆటగాళ్లు కూడా అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన లిస్ట్‌లో స్థానాన్ని సంపాదించారు. అటువంటి వారిలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు దిగ్గజ కెప్టెన్‌గా నిలిచిన ధోనీ మొత్తం 11 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో చెన్నైతో పాటు, 2017 సీజన్‌లో రైజింగ్ పుణే సూపర్ జెయింట్ తరఫున కూడా ఫైనల్ ఆడాడు. దీనితో ధోనీ ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తర్వాత స్థానంలో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు.

2008లో రాజస్థాన్ తరఫున ఆడిన జడేజా తరువాత చెన్నైలో ప్రధాన ఆటగాడిగా మారాడు. ఇక ఐపిఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో ఒకరైన సురేశ్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఫైనల్స్‌లో ఆడాడు. రైనా బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసి చెన్నై విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. అంబటి రాయుడు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. రాయుడు ఐపిఎల్లో ఒక స్థిరమైన బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే కాకుండా, బెస్ట్ ఫినిషర్‌గా కూడా గుర్తింపు పొందాడు.

టీమిండియా మాజీ దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్ల తరఫున 7 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. మరో ప్లేయర్ డ్వైన్ బ్రావో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 7 ఫైనల్స్ లో ఆడాడు. ఒక మంచి ఆల్ రౌండర్‌గా బ్రావో తన బౌలింగ్, హార్డ్ హిట్టింగ్ బ్యాటింగ్‌తో చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

ఇక హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తరఫున 6 ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్సీ చేసి జట్టును విజేతగా కూడా నిలిపాడు. ముంబై ఇండియన్స్ జట్టు తరఫున 6 ఐపీఎల్ ఫైనల్స్‌లో ఆడిన కీరన్ పొలార్డ్ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

హార్డ్ హిట్టింగ్, ఫినిషింగ్‌లో అతని బ్యాటింగ్ ఆటతీరు అద్భుతంగా ఉండేవి. డెక్కన్ చార్జర్స్, ముంబైఇండియన్స్ తరఫున 6ఫైనల్స్‌లో పాల్గొన్న రోహిత్ శర్మ ఐపిఎల్లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా నిలిచాడు. వీరి తర్వాత సుబ్రమణ్యం బద్రీనాథ్ (చెన్నై సూపర్ కింగ్స్), లసిత్ మలింగ (ముంబైఇండియన్స్), అల్బీమోర్కెల్ (చెన్నై సూపర్ కింగ్స్)లు 5 సార్లు ఫైనల్స్ ఆడారు.



# సెంట్రల్ కాంట్రాక్ట్‌లో.. దీప్తి, హర్మన్, మంధానలకు లక్కీ

## 3 గ్రేడ్‌లుగా 19 మంది మహిళా క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** కొత్త వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లో పలువురు భారత మహిళా క్రికెటర్లకు చోటు దక్కింది. జాబితాను విడుదల చేసింది. ప్రస్తుత సీజన్ కోసం ఈసారి మొత్తం 16 మంది మహిళా ప్లేయర్స్‌కు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ మహిళా క్రికెటర్లను మూడు గ్రేడ్లుగా విభజించారు. ఈ జాబితాలో ముగ్గురు క్రికెటర్లను గ్రేడ్ ఎ లోకి, నలుగురుని గ్రేడ్ బి లోకి, మిగిలిన 9 మందిని గ్రేడ్ సి లోకి చేర్చారు. ఈ కాంట్రాక్ట్ 2024 అక్టోబర్ 1 నుండి 2025 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. బిసిసిఐ విడుదల చేసిన జాబితాలో గ్రేడ్ ఎ లో భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ ఉన్నారు. వీరు భారత జట్టుకు ప్రధాన ఆటగాళ్లుగా కొనసాగుతున్నారు. ఈ గ్రేడ్‌లో ఉన్న క్రికెటర్లకు రూ.50 లక్షలు వార్షికంగా అందజేయనున్నారు. ఇక గ్రేడ్ బి లో రేణుకా ఠాకూర్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, షెఫాలీ వర్మ చోటు దక్కించుకున్నారు. వీరికి సంవత్సరానికి రూ.30 లక్షలు కాంట్రాక్ట్ కింద లభించనుంది. అలాగే గ్రేడ్ సి లో యస్తికా భాటియా, రాధా యాదవ్, శ్రేయంకా పాటిల్, తితాస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్ జోత్ కౌర్, ఉమా చేత్రి, స్నేహ్ రాణా, పూజా వస్త్రకర్ ఉన్నారు. వీరికి సంవత్సరానికి 10 లక్షల రూపాయలు అందించనున్నారు. కాగా బిసిసిఐ మహిళా, పురుష క్రికెటర్లకు ఒకే రకమైన మ్యాచ్ ఫీజును ఇస్తున్నప్పటికీ, వార్షిక కాంట్రాక్ట్‌లో చాలా తేడా ఉంది. పురుష క్రికెటర్లకు ఎ+ గ్రేడ్ కూడా ఉంది. ఇందులో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి రూ.7 కోట్లు అందజేస్తారు. పురుషుల ఎ గ్రేడ్‌లో రూ.5 కోట్లు, బి గ్రేడ్‌లో రూ.3 కోట్లు, సి గ్రేడ్‌లో రూ.1 కోటి అందిస్తారు. దీనితో ఈ కాంట్రాక్ట్ లిస్టుపై మహిళా క్రికెట్ అభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పురుషులకంటే మహిళా క్రికెటర్లకు తక్కువ మొత్తాన్ని కాంట్రాక్ట్ కింద చెల్లించడం న్యాయమా? అనే ప్రశ్నలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

# ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌లో.. ప్రధాన టోర్నీకి న్యూజిలాండ్



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ప్రధాన టోర్నమెంట్‌కు న్యూజిలాండ్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు అర్హత సాధించింది. పది దేశాలు పోటీపడ్డ ఓసియానియా జోన్ నుంచి 2026 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత పొందిన తొలి జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. ఆక్లాండ్‌లో జరిగిన ఓసియానియా జోన్ ఫైనల్లో న్యూజిలాండ్ 3-0 గోల్స్ తేడాతో న్యూ కాలడోనియా జట్టుపై గెలిచింది. న్యూజిలాండ్ తరఫున మైకేల్ జోసెఫ్ బాక్సల్ (61వ నిమిషంలో), బార్సరూసెన్ (66వ నిమిషంలో), హెన్రీ జస్ట్ (80వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. అయితే ఫైనల్లో ఓడిన కాలడోనియాకు ప్రపంచ కప్ బెర్త్ దక్కించుకునేందుకు మరో అవకాశం మిగిలి ఉంది. ఆసియా, ఆఫ్రికా, ఉత్తర, మధ్య, దక్షి ణా అమెరికా జోన్లకు చెందిన ఆరు జట్లు పోటీపడే ఇంటర్ కాంటినెంటల్ ప్లే ఆఫ్ టోర్నీలో విజేతగా నిలిస్తే న్యూ కాలడోనియా జట్టు కూడా ప్రపంచ కప్‌కు అర్హత పొందుతుంది. కాగా 2026లో ప్రపంచ కప్ టోర్నీకి అమెరికా, మెక్సికో, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వను న్నాయి. ఆతిథ్య దేశాల హోదాలో అమెరికా, కెనడా, మెక్సికో ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత పొందగా, జపాన్, న్యూజిలాండ్ ఈ మూడు జట్లతో చేరాయి. వందేళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ కప్ టోర్నీలో న్యూజిలాండ్ పోటీ పడనుండటం ఇది మూడోసారి.

# సాకర్ ఆసియా కప్ నుంచి భారత్ నిష్క్రమణ



## లెబనాన్ చేతిలో 1-6తో మూడో ఓటమి

**న్యూఢిల్లీ:** ఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాపియన్‌షిప్‌లో భారత్ నిరాశాజనకమైన ముగింపునిచ్చింది. థాయిలాండ్‌లోని పట్టాయాలో జరిగిన ఎఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 1-6 తేడాతో లెబనాన్ చేతిలో ఓడిపోయింది. నాలుగు జట్ల గ్రూప్‌లో భారత్‌కు ఇది మూడో ఓటమి. అంతకుముందు ఆతిథ్య థాయిలాండ్ మరియు కువైట్ చేతిలో ఓడిపోయింది. మరోవైపు, లెబనాన్ తన రెండవ విజయాన్ని నమోదు చేసి ఆరు పాయింట్లతో ముగిసింది. లెబనాన్ తరఫున మహ్మద్ అల్ సలేహ్ (9 పెనాల్టీ), మహ్మద్ హైదర్ (10 ), అహ్మద్ ఎల్ ఖతీబ్ (22 ), మహ్మద్ ఒస్మాన్ (23), మహ్మద్ చోకర్ (32 ), మహ్మద్ మెర్హి (34 ) గోల్స్ చేయగా, భారత్‌కు చెందిన అమిత్ గోదారా (18) స్కోరుతో ప్రత్యర్థి రక్షణను ఛేదించడానికి పదే పదే చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో లెబనాన్ ఆధిక్యంలోకి రావడానికి తొమ్మిది నిమిషాలు పట్టింది. మొహమ్మద్ అల్ సలేహ్ సున్నితమైన ముగింపుతో పెనాల్టీని మలచడం ద్వారా లెబనాన్‌ను ఆధిక్యంలోకి నెట్టివేసిన ఒక నిమిషం తర్వాత, భారత కెప్టెన్ రోహిత్ యేసుదాస్ తన షాట్ క్రాస్‌పీస్‌ను ముద్దాడి అవుట్ అయ్యాడు. అయితే, లెబనాన్ జట్టు మొహమ్మద్ హైదర్ ఎడమవైపు నుండి ఒక చక్కని టచ్‌తో క్రాస్‌ను గైడ్ చేయడంతో దాదాపు వెంటనే స్కోరును 20కి చేర్చింది. రెండవ పీరియడ్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. 18వ నిమిషంలో, అమిత్ గొడారా సతీష్ సుభాష్ ఇచ్చిన కార్నర్ కిక్‌ను గోల్‌గా మలిచి లెబనాన్ డిఫెన్స్‌ను ఆశ్చర్యపరిచాడు. కానీ అత్యధిక స్కోరింగ్ జట్టు లెబనాన్‌ను ఆపడం అంత సులభం కాలేదు. వారు తమ గత రెండు మ్యాచ్‌లలో తొమ్మిది గోల్స్ సాధించారు. అంతేకాకుండా వారి గోల్ తేడాను మెరుగుపరచుకోవడానికి నిరంతరం మరిన్నింటి కోసం ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 23వ నిమిషంలో అహ్మద్ ఎల్ ఖతీబ్ సైకిల్ కిక్‌తో అద్భుతంగా మూడవ గోల్ కొట్టాడు. మరుసటి నిమిషంలోనే మొహమ్మద్ ఓస్మాన్ ఆధిక్యాన్ని పెంచాడు. మూడవ మరియు చివరి పీరియడ్‌లో మొహమ్మద్ చోకర్ మరియు మొహమ్మద్ మెర్హి ద్వారా విజేతలు రెండుసార్లు ఎక్కువ గోల్స్ చేసి జట్టును ఓడించారు. భారత్‌కు మార్జిన్‌ను తగ్గించే అవకాశం ఉన్నా కానీ ఈసారి అమిత్ గొడారా ముందు ఓపెన్ నెట్ ఉన్నప్పటికీ బంతిని ఫ్రేమ్‌లో ఉంచడంలో విఫలమయ్యాడు.

# భారత్ డబుల్స్ స్పెషలిస్ట్ సుమిత్ గుడ్ బై



**న్యూఢిల్లీ:** భారత డబుల్స్ స్పెషలిస్ట్, 2022 కామన్వెల్త్ గేమ్స్ బ్యాడ్మింటన్ మిక్స్డ్ టీమ్ రజత పతకం గెలుచుకున్న జట్టులో సభ్యుడు బి సుమీత్‌రెడ్డి రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రపంచ అత్యున్నత 17వ ర్యాంకింగ్ సాధించిన సుమీత్, హైదరాబాద్‌కు చెందిన 33 ఏళ్ల మను అత్రితో కలిసి 2016 దక్షిణాసియా క్రీడల్లో డబుల్స్ విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు, రియోఒలింపిక్స్‌కుసైతం అర్హత సాధించారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో జరిగిన ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ పురుషుల జట్టులో కూడా భాగమయ్యాడు. అతను 2014 మరియు 2018 ఆసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. మరియు 2015 మెక్సికో సిటీ గ్రాండ్ ప్రిక్స్, 2016 కెనడా ఓపెన్లను గెలుచుకున్నాడు, 2015లో యుఎస్ ఓపెన్ మరియు డచ్ ఓపెన్లలో రన్నరప్‌గా నిలిచాడు. 2017 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్‌లో అశ్విని పొన్నప్పతో పాటు, సుమిత్ కూడా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా సుమీత్‌కు వెన్నుముక ఎముక క్షీణత సమస్యతో సహా కొన్ని ఎదురుదెబ్బలు తగిలాయి, దీని వలన శరీర దిగువ భాగం పక్షవాతం వస్తుందనే భయాలు ఉన్నందున వైద్యులు అతన్ని బ్యాడ్మింటన్ మానేయమని సలహా ఇచ్చారు. 2021లో హైదరాబాద్‌లో తన సొంత బ్యాడ్మింటన్ అకాడమీని ఏర్పాటు చేశాడు. సిక్కి సుమీత్ బ్యాడ్మింటన్ అకాడమీపేరుతో ప్రారంభించిన సుమిత్ భారతదేశ కోచింగ్‌ప్యానెల్లోకూడా భాగం అయ్యాడు.

# అమెరికాలో ఆర్థిక మాంద్యం!

**వాణిజ్యం**

**వాషింగ్టన్, మార్చి 25:** ఆర్థిక కార్యకలాపాలు మందగించడాన్ని ఎత్తి చూపుతూ 2025 మొదటి త్రైమాసికంలో అమెరికా జిడిపి వృద్ధి అంచనాలను ఆర్థికవేత్తలు సవరించారు. వాణిజ్యలోటు పెరగడం, వినియోగదారుల వ్యయం మందగించడం, శీతాకాల కార్యకలా పాలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలంగా మారడం ఇందుకు కారణమని చెబుతున్నారు. దిగుమతులు పెరగడం, ఎగుమతులు స్తంభించడం తో వాణిజ్యలోటు రికార్డు స్థాయికి చేరుకుంది. ఒక్క జనవరి 2025లోనే వస్తు, సేవల లోటు 131.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ అసమతుల్యలత విదేశీ వస్తువులకు పెరిగిన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. పాక్షికంగా సంభావ్య సుంకాల వల్ల వస్తువుల ఎగుమతులు సవాలుగా మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగ వ్యయం కూడా బలహీనత సంకేతాలను సూచి స్తుంది. విచక్షణతో ఆలోచించి చేసే ఖర్చుపైనే దృష్టిపెడు తున్నారు. చాలా కుటుం బాలు అత్యవసరం కాని కొనుగోళ్ల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తున్నా యి. ద్రవ్యోల్బణ ఆందోళ నలు, నిర్దిష్ట జనాభాలో ఆర్థిక ఒత్తిడి వంటి అంశాలు ఈ వైఖరికి దోహదం చేస్తున్నాయి. బ్లూమ్‌బర్గ్ వెయిటెడ్ యావరేజ్ ఆఫ్ ఫోర్‌కాస్ట్ అంచనాల ప్రకా రం ఈ త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ 1.4శాతం వార్షిక వృద్ధి కనబరిచినప్పటికీ 2024 చివరి మూడు నెలల్లో 2.3శాతం తో పోలిస్తే చాలా మందగించింది. ఆర్థిక అనిశ్చితి, తీవ్రమైన శీతాకాల వాతావరణం, అసాధారణంగా ఉండే ఫ్లూ సీజన్ వల్ల అనేక ప్రాంతాల్లో రిటైల్ కార్యకలాపాలకు అంతరాయం కలుగు తుంది. అమెరికా సుంకా లు సహా వాణిజ్య విధా నాలు ఆర్థిక పరిస్థితు లపై కీలక పాత్ర పోషి స్తాయని నిపుణులు భావిస్తున్నారు. ద్రవ్యో ల్బణం, వృద్ధి అనే ద్వంద్వ సవాళ్లను యుఎస్ సెంట్రల్ బ్యాంకు నిశితంగా పరిశీలిస్తూ ద్రవ్య విధాన నిర్ణయాలపై దృష్టిసారిస్తోంది. ఇటీవల ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను ప్రస్తుత స్థాయిలోనే కొనసాగించినప్పటికీ, ఈ యేడాది చివర్లో వడ్డీరేట్ల కోత ఉండొచ్చని అంచనాలున్నాయి. వాణిజ్య ఉద్రిక్తతలు, ద్రవ్య సర్దుబాట్ల పర్యవసానాలతో ఇన్వెస్టర్లు, విధాన నిర్ణేతలు సతమతమవుతున్న నేపథ్యంలో మార్కెట్లో రానున్న రోజుల్లో ఒడుదుడుకులు ఎదురవుతాయని అంచనా వేస్తున్నారు. ఈ సంవత్సరం ద్వితీయార్థంలో ఆర్థిక మాంద్యం ప్రమాదాలు పెరగవచ్చని చెబుతున్నారు. అందుకోసం ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచిస్తున్నారు.

## అమ్మకాల్లో టెస్లాను దాటేసిన బివైడి!

**చైనా, మార్చి 25:** చైనా కార్ల తయారీ సంస్థ బీవైడీ నుంచి అమెరికాకు చెందిన టెస్లాకు తీవ్రమైన పోటీ వస్తోంది. తాజాగా వార్షిక ఆదాయాల్లో మస్క్ నేతృత్వంలోని సంస్థను మించింది. షెంజెన్ కేంద్రంగా పని చేసే బీవైడీ గతేడాది 107 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించినట్లు పేర్కొంది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 29శాతం అధికం. ఇక ఇదేకాలంలో టెస్లాకు వచ్చిన ఆదాయం 97.7 బిలియన్ డాలర్లే కావడం గమనార్హం. బీవైడీ విక్రయాల్లో హైబ్రీడ్ వాహనాల జోరు కొనసాగుతోంది. బీవైడీ గతేడాది టెస్లా విక్రయించిన విద్యుత్తు వాహనాల సంఖ్యకు (17.9 లక్షల) దాదాపు సమానంగా 17.6 లక్షల వాహనాలను అమ్మింది. కానీ, దీనిలో హైబ్రీడ్ వాహనాల విభాగంలో మాత్రం భారీ పెరుగుదలను నమోదు చేసింది. ఈసారి ఆ కంపెనీ ఏకంగా 43 లక్షల వాహనాలను ప్రపంచ వ్యాప్తంగా విక్రయించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. క్విన్ ఎల్‌గా పిలిచే ఈ కారు ధర టెస్లా మోడల్ 3లో దాదాపు సగమే ఉంది. ఇటీవలే ఈ చైనా సంస్థ టెస్లా మోడల్ 3కి పోటీగా ఓ చౌక మోడల్ కారును తీసుకొచ్చింది. చైనా 'ఇవి' మార్కెట్లో దూసుకెళ్లేందుకు వీలుగా దీనిని తీసుకువచ్చినట్లు సమాచారం. దీంతోపాటు బీవైడీ ఈ ఏడాది సరికొత్తగా ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీలను ముందుకు తీసు కొచ్చింది. కేవలం ఐదు నిమిషాలు ఛార్జింగ్ చేస్తే.. 400 కిలోమీటర్లు దూసుకుపోవచ్చు. అదే సమయంలో టెస్లాలో 15 నిమిషాలు ఛార్జింగ్ పెట్టాల్సి రావచ్చు. ఇక బీవైడీ బేసిక్ మోడల్స్‌లో కూడా ఉచితంగా సరికొత్త డ్రైవర్ అసిస్టెన్స్‌ను సిద్ధం చేసింది. దీనికి 'గాడ్స్ ఐ' అని పేరు పెట్టింది. గత కొంతకాలంగా టెస్లా సారథి మస్క్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు నెరపడంతో కూడా ఈ కంపెనీ కార్ల విక్రయాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు చైనా తయారీ కార్లపై పశ్చిమ దేశాల్లో భారీగా పన్నులు విధిస్తున్నారు.



## అమ్మకానికి కాగ్నిజెంట్ హెడ్ ఆఫీస్

**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికాకుచెందిన ప్రముఖ ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నా లజీ సొల్యూషన్స్ చెన్నైలోని ఓల్డ్ మహాబలిపురం రోడ్ ఒక్కియం తొరైపాక్కంలో ఉన్న 13.68 ఎకరాల ప్రైమ్ ప్రాపర్టీని రూ.612 కోట్లకు విక్రయించింది. నీలాంకరై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ వారం ప్రారంభంలో ఈ అమ్మకం లావాదేవీలు నమోదయ్యాయి. తొరైపాక్కం కాంప్లెక్స్‌లో సుమారు రెండు దశాబ్దాలకుపైగా ఉన్న కాగ్నిజెంట్ ఇండియా ప్రధాన కార్యాలయం లెగసీ ఇక ముగిసినట్లు తెలుస్తుంది. చెన్నైలో కాగ్నిజెంట్ మొదటి పూర్తి యాజమాన్యంలోని క్యాంపస్‌గా ఉన్న ఈ ప్రాపర్టీకి గణమైన చరిత్రఉంది. ఒకప్పుడు కాగ్నిజెంట్ రిమోట్ కార్యకలాపాలకు ఇది ఎంతో తోడ్పడింది. అయితే ప్రస్తుతం అమ్మిన దాదాపు 15 ఎకరాల్లోని నాలుగు లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలంతో కూడిన ఈ కార్యాలయానికి సుమారు రూ.750 కోట్ల నుంచి రూ.800 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని గత యేడాది సెప్టెం బరులో ఒకనివేదిక తెలిపింది. ఎంఇపిజెడ్, షోలింగనల్లూరు, సిరుసేరిలోని మూడు సొంత భవనాల్లో కాగ్నిజెంట్ తన కార్యకలాపాలను పటిష్టం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఈ విక్రయం జరి గింది. ఈ లావాదేవీని సులభతరం చేయడానికి అంతర్జాతీయ ప్రాపర్టీ అడ్వైజరీ సంస్థ జెఎల్‌ఎల్‌ను నియమించి గత యేడాది ఆగస్టులో కంపెనీ ఈ ప్రాపర్టీని మార్కెట్లోకి తెచ్చింది. స్థానిక దేవలపర్ల బాశ్యామ్ గ్రూప్, కాసాగ్రాండ్ సహా పలువురు కొనుగోలుదారులతో చర్చించిన తర్వాత బెంగళూరుకు చెందిన రియల్ ఎస్టేట్ బగామానే గ్రూప్ విజయవంతమైన బిడ్డర్‌గా లిస్ట్అయింది. ఈ ప్రాపర్టీ విక్రయంద్వారా స్టాంప్ డ్యూటీతోపాటు రిజిస్ట్రేషన్ ఫీజులకోసం తమిళనాడు ప్రభుత్వానికి రూ.55.08 కోట్లు సమకూరాయి.




మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps